


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

మంగళవారం, 27 జనవరి 2026

పేజీలు 24




# ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు

జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయం, పరేడ్ మైదానం, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఇంచార్జి జిల్లా కలెక్టర్ విష్ణుచరణ్, జిల్లా ఎస్పీ జగదీష్



అనంతపురం

జిల్లాలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబ డ్డాయి. జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయం, జిల్లా పోలీస్ పరేడ్ మైదానం, జిల్లా పోలీస్ కార్యాలయంలో వేర్వేరు కార్యక్రమాలుగా వేడుకలు ఉత్సాహంగా సాగాయి.



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.**

ముందుగా జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ జగదీష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా జాతీయ గీతాన్ని ఆలపించి, పోలీసు సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ సి.ఐ లు ధరణీ కిశోర్, క్రాంతికుమార్, ఎస్పీ సి.సి ఆంజనేయ ప్రసాద్, ఎస్సై వెంకటకృష్ణతో పాటు స్పెషల్ బ్రాంచి, క్యాంప్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు. అదే విధంగా జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన

మిగతా 4లో





19 టీఎంసీలతో 68 చెరువులలో నీటి నిల్వ..

జాబ్ మేళా ద్వారా వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు..



# ప్రతి రంగంలో 15% ప్రగతికి చర్యలు..

శ్రీ సత్యసాయి జిల్లాలోని ప్రతి రంగంలో కనీసం 15 శాతం ప్రగతికి చర్యలు చేపట్టడం జరిగిందని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ సత్యసాయి జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ జిల్లా ప్రగతి గురించి వివరించారు.



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:**

సోమవారం ఉదయం 9 గంటలకు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ లతో కలిసి కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా కు రాష్ట్రంలో ప్రత్యేక స్థానం ఉందని, జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రులతో పాటు ఎమ్మెల్యేలకు ఇతర ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు 366 కోట్లు ఖాతాలలో జమ చేయడం జరిగిందని, 24 రైతు గ్రూపులకు 235.2 లక్షలతో డ్రోన్లు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా టిడిపిలో ఉద్యాన శాఖకు 18 శాతం వాటా ఉందని, మడకశిర నియోజకవర్గంలో వక్క మార్కెటింగ్, ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణం కొరకు 10 ఎకరాల భూమిని కేటాయించడం జరిగింద న్నారు. జిల్లాలో దాదాపు 30 వేల మంది రైతులు 58,000 ఎకరాలలో మల్బరీ సాగు చేస్తున్నారని, వ్యవసాయం తర్వాత చేనేత పరిశ్రమ జిల్లాలో రెండవ స్థానంలో ఉందన్నారు. సోమందేపల్లి లో 116. 62 లక్షలతో 164 మంది చేనేత కార్మికులకు చేనేత క్లస్టర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

మిగతా 4లో

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందికుంట



**కదిరి, మేజర్ న్యూస్:** భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం కదిరి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరిం చారు. పుర్కా నియా మదరసా, కదిరి ఏరియా ఆసుపత్రి నందు గణతంత్ర దినోత్సవం వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. సందర్భంగా గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యతను ఎమ్మెల్యే వివరిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాదున్నిసా, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు టిడిపి నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## అధికారుల బినామీలు..

### విద్యుత్ శాఖలో వింత పోకడ...



### సొంత కార్లకు అద్దె వసూలు చేస్తున్న ఘనులు..

**అనంతపురం టౌన్ మేజర్ న్యూస్**

అనంతపురం విద్యుత్ శాఖలో అవినీతి వింత పోకడలకు అడ్డు అదుపే లేకుండా పోతోంది. ఏ మాత్రం అవకాశం ఉన్న.. గుటకాయ స్వాహా అనిపించేందుకు ఏమాత్రం వెనకాడడం లేదు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం అధికారులకు ఫోర్ వీలర్ సౌకర్యం కల్పించాల్సి వస్తే.. బయట వ్యక్తులకు అవకాశం కల్పించి.. వారికి ఉపాధి కల్పించడం ప్రధాన ఉద్దేశం. అయితే.. అనంతపురం విద్యుత్ శాఖలో దురాశ దుర్బుద్ధి మితిమీరిపోయిన పలువురు అధికారులు తమ సొంత వాహనాలనే అద్దె వాహనాలుగా చిత్రీకరించి, బినామీల పేరిట లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. అధికారి హోదాలో వేలకు వేలు వేతనాలు తీసుకుంటున్నా.. వారి కడుపు నిండడం లేదు. పేద డ్రైవర్ల పొట్ట కొట్టేందుకు కూడా సిద్ధపడ్డ ఈ అధికారులు కారులు, డీజిల్ పేరిట లక్షలు కొల్లగొడుతున్నారు. విద్యుత్ శాఖ సిఎండి, అనంతపురం విద్యుత్ శాఖ ఎస్ ఈ దృష్టి సారిస్తే పలువురు అధికారుల బండారం బట్టబయలవుతుందని సొంత శాఖ అధికారులే బాహాటంగా అంటున్నారు. మరి ఆ దిశగా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా..?



## నీటి సంరక్షణలో రాయదుర్గం ఆదర్శం

**ప్రధాని ప్రశంసలందుకున్న రాయదుర్గం నగరవనం.**

**కష్టానికి తగిన గుర్తింపని ఎమ్మెల్యే కాలవ హర్షం.**

**ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు.**

రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్ : హర్షం వ్యక్తం చేశారు మన్ కీ బాత్" లో ప్రధాని నరేంద్ర మోడీ రాయదుర్గం నగరవనాన్ని ప్రశంసించటం పట్ల తమ శ్రమకు తగిన పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీకి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు

మిగతా 3లో

## ఉత్తమ జిల్లా ఉన్నతాధికారి అవార్డు అందుకున్న విద్యుత్ శాఖ ఎస్ ఈ శేషాద్రి శేఖర్



అనంతపురం టౌన్ మేజర్ : అనంతపురం జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ శేషాద్రి శేఖర్ జిల్లా ఉత్తమ అధికారి అవార్డును సోమవారం జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ విష్ణు చరణ్, జిల్లా ఎస్పీ జగదీష్ చేతుల మీదుగా అందుకున్నారు. జిల్లాలో విశిష్ట సేవలు అందిస్తున్న జిల్లా ఉన్నతాధికారుల లో ఆయనకు చోటు లభించింది. ఈ సందర్భంగా వారి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం చాలా గర్వకారణమని ఆయన తెలిపారు.

## జూదరులపై పోలీసుల దాడి

### ముగ్గురు అరెస్ట్, నగదు స్వాధీనం.



కుందుర్పి (మేజర్ న్యూస్) : మండలపరిధిలోని వెంకటం పల్లి గ్రామశివారులో పేకాట ఆడుతున్న సమాచారాన్ని అందుకున్న ఎస్సై మహేష్ తనసిబ్బందితో దాడి చేసి పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తుల అరెస్టుచేసి వారి నుండి 2362 రూపాయలు నగదు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు మండ లంలో ఎక్కడైనా మటక,పేకాట జూదంలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే 9346010562 నెంబర్‌కు ప్రజలు సమాచారం అందించాలన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లులోనే కోర్టులో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గుంతకల్ పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు సోమవారం రిపబ్లిక్ డే సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు సమక్షంలో జూనియర్ సివిల్ జడ్జి మంజుల కోర్ట్ ఆవరణంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు జయరాం, మున్సిపాలిటీ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్ కృష్ణారెడ్డి, సీనియర్ న్యాయవాదులు గాదలింగప్ప, రవిశంకర్, లక్ష్మీపతి, యూనుస్ అహ్మద్, రమేష్, తిమ్మప్ప, ఆర్ బడే సాబ్, గోపాలకృష్ణ, భాస్కర్ గౌడ్, లక్ష్మీనారాయణ, కసాపురం ఎస్సై, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి రాజ్యాంగమే అండ..

### పంచాయతీ కార్మికులకు దుస్తుల పంపిణీ.



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని లక్ష్మంపల్లి గ్రామంలో సోమవారం సర్పంచ్ అనంతమ్మ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సచివాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాజ్యాంగం వల్లనే గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరికి హక్కుగా అందుతు న్నాయని ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా కొనసాగాలన్నారు. అనంతరం పంచాయతీ పారిశుధ్య కార్మికులకు దుస్తులను మరియు పీపీ కిట్లను అందించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికులు గ్రామాన్ని పరిశు భ్రంగా ఉంచడానికి నిబద్ధతతో పని చేయాలని సూచించారు ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ రామాంజనేయులు, కార్మికులు ప్రజలు పాల్గొన్నారు

## ఇన్‌చార్జ్ కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాని అందుకున్న కూడేరు పిహెచ్సి డాక్టర్ ఉషారాణి





కూడేరు మేజర్ న్యూస్ :- కూడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఉషారాణి సోమవారం అనంతపురం ప్రేరేడ్ గ్రౌండ్ లో జరిగిన77 వ గణతంత్ర వేడుకల్లో ఇంచార్జ్ కలెక్టర్ విష్ణు చరణ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అదేవిధంగా కూడేరు పిహెచ్ సి ఏఎన్ఎం కుమారి డిఎం హెచ్ ఓ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

## 77వ గణతంత్ర వేడుకలు

నార్పల మేజర్ న్యూస్: మండల కేంద్రమైన నార్పలలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల పరిధిలోని గ్రామాలల్లో, ప్రభుత్వ కార్యాలయాలలో డిప్యూటీ తహసిల్దార్ ప్రకాష్ రావు, పోలీస్ స్టేషన్లో ఎస్సై సాగర్, మేజర్ ఎంపీడీవో కార్యాలయంలో ఏ ఓ మోపూరి శేషారెడ్డి, మండల విద్యాధికారులు కృష్ణయ్య, నారపరెడ్డి, పంచాయతీ డిప్యూటీ ఎంపీడీవో శ్యామల వ్యవసాయ అధికారి చెన్న వీరాస్వామి,సిడిపిఒ ఎం. భారతి, సింగల్ విండో అధ్యక్షులు ఉమామహేశ్వర్ నాయుడు, ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ బాలప్ప, ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు రవికుమార్, నాగేష్, నిర్మల, మిత్ర పాఠశాలలో కరస్పాండెంట్ శశికళ మీనాక్షి నాయుడు, నేతాజీ పాఠశాలలో కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ తేజోవర్ధన్ రెడ్డి, ఎల్ఎస్ఆర్ డబ్ల్యు పాఠశాలలో కరస్పాండెంట్లు లక్ష్మీ, మల్లికార్జున, పూజిత పాఠశాలలో కరస్పాండెంట్ జనార్ధన్ ఉషోదయ పాఠశాలలో కరస్పాండెంట్ సుధాకర్ ఎస్వీఎం పాఠశాలలో కరస్పాండెంట్ సంజీవరెడ్డి, గూగూడు ఎస్ కె ఎస్ పాఠశాలలో కరస్పాండెంట్ షాకీర్, పంచాయితీలల్లో, సచివాలయాల్లో కార్యదర్శులు, సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ నాయ కుల చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజ్యాం గం అమలు తీరు, జాతి నేతల ప్రాణత్యాగాలను వివరించారు ఈ కార్యక్రమం లో ఎంపీపీ నాగేశ్వరరావు, మేజర్ పంచాయతీ సర్పంచ్ సుప్రియ ఉప సర్పంచ్ శ్రీరాములు ఏపీవో రమేష్ రామారావు, ఎంపీటీసీ శంకర్ యాదవ్, వార్డు మెంబర్ నాగభూషణ, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు సచివాల య ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు

బొమ్మనహాల్, మేజర్ న్యూస్: బొమ్మనహాల్ అన్ని కార్యాలయాల్లో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంపై ఎంపీపీ ముల్లంగి నాగవేణి, ఎంపీడీవో విజయభాస్కర్, తహసిల్దార్ కార్యాలయం పై తహసిల్దార్ మునివేలు, పోలీస్ స్టేషన్పై ఎస్ఐ నబి రసూల్, ప్రభుత్వ ఆసుపత్రి పై వైద్యాధికారి శ్రీలక్ష్మి, ట్రాన్స్కో కార్యాలయంపై ఏఈ లక్ష్మిరెడ్డి, ఐకెపి కార్యాలయం పై ఏపీవోగంగన్న, గ్రంథాలయం పై గ్రంథాల అధికారి బాబా ప్రసాద్, బీసీ హాస్టల్ పై వార్డెన్ కులాయప్ప, విద్యాశాఖ కార్యాలయం పై ఎంఈఓ మల్లికార్జున, పశువైద్యాలయంపై డాక్టర్ వెంకటరెడ్డి, కస్తూరిబాయి విద్యాలయంపై ప్రిన్సిపాల్ కమలమ్మ, త్రివర్ణ పథకాన్ని ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ ముల్లంకి నాగవేణి, తహసిల్దార్ మునువేలు, ఎంపీడీవో విజయభాస్కర్ మాట్లాడుతూ గణతంత్రం అంటే కేవలం హక్కులు మాత్రమే కాదని బాధ్యతలు కూడా అని ప్రతి భారతీయుడు తెలుసుకోవాలని దేశాభివృద్ధిలో మన వంతు పాత్ర పోషించినప్పుడే రాజ్యాంగ ఆశయాలు నెరవేరుతాయిని తెలియజేస్తూ, అవినీతి రహిత సమాజం కోసం ప్రతి భారతీయుడు కృషి చేయాలని, ముఖ్యంగా దేశ సరిహద్దుల్లో కాపలా కాసే సైనికులు, దేశానికి వెన్నెముకైన రైతులు, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న శాస్త్రవేత్తల కృషి, సేవలు భారతదేశ ప్రజలందరికీ ఆదర్శనీకమని కొనియాడుతూ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖ అధికారులు పతకావిష్కరణలో పాల్గొన్నారు.

## ఉత్తమ డాక్టర్‌గా నాజినీన్‌కు డి ఎం హెచ్ వో నుంచి ప్రశంస పత్రం అందజేత



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : ఉత్తమ డాక్టర్ గా హీరేహాళ్ పిహెచ్సి డాక్టర్ నజీ నీన్ ఎంపికైన ట్లు డి ఎం హెచ్ ఓ ఈబీ దేవి నుంచి ఉత్తమ డాక్టర్ గా ప్రశంస పత్రం అందుకున్నారు.. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా నజీ నీన్ కు ఆమె చేస్తున్న సేవలకు గాను ఉత్తమ డాక్టర్ గా డిఎంహెచ్వో ఈబీ దేవి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు..హీరేహాళ్ పీహెచ్సీలో పని చేస్తున్న స్టాఫ్ నర్స్ అలివేలమ్మ, ఎం పి హెచ్ ఎ శివకుమార్, మాదెనహళ్లి ఆశ వర్కర్ భాగ్యమ్మ ఉత్తమ అవార్డు అందుకున్నట్లు డాక్టర్ శ్రావణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ తోటి డాక్టర్లు, సిబ్బందిని అభినందించారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య విస్తరణ అధికారిగా పనిచేస్తున్న గురు ప్రసాద్ ఇన్చార్జి కలెక్టర్ సి విష్ణు చరణ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఈ బి దేవి, డిఆర్ఓ మలోల చేతుల మీదుగా సోమవారం ఉత్తమ అవార్డు అందుకున్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ అవార్డుకు ఎంపికైన ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్ ను జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సి. విష్ణు చరణ్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఈ బి దేవి, డిఆర్ఓ మలోల ఉత్తమ ప్రశంసా పత్రం అందజేసి సత్కరించారు. అనంతరం జిల్లా వైద్యాధికారిని డాక్టర్ ఈ భ్రమరాంబ దేవి చేతులమీదుగా హెల్త్ సూపర్వైజర్ నాగ శంకర్, స్టాఫ్ నర్స్ ఎం సుజాత, హెల్త్ అసిస్టెంట్ నాగరాజు గురు ప్రసాద్ కు ఉత్తమ అవార్డు అందజేసి సత్కరించారు. అవార్డు గ్రహీత మాట్లాడుతూ వజ్రకరూర్ మండల వైద్యాధికారులు డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి, వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రోత్సాహంతోనే ఈ అవార్డు అందుకుంటున్నట్లు తెలిపారు. ఇలాంటి సత్కారాలు, అవార్డులు మరింత బాధ్యతను పెంచుతాయన్నారు. స్థానిక రిటైర్డ్ ఎం పి హెచ్ ఈ ఓ హాజీ పట్టా కాజాపీరా, భారత సేవారత్న జాతీయ అవార్డు గ్రహీత ఎంపీ మల్లికార్జున, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత బెంజిమెన్, వైద్య సిబ్బంది తదితరులు అవార్డు గ్రహీత గురు ప్రసాద్ కు అభినందనలు తెలిపారు.

## ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవం



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని మురడిలో ప్రాథమిక పాఠశా లలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఎంపీటీసీ సభ్యుడు తలారి గంగాధర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఒక అభాగ్యుని చేత భరతమాత పూజ చేయించి గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.. కార్యక్రమంలో టిడిపి నాయకులు చన్న వీర, నాగయ్య, పరంధామయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బొమ్మనహాళ్ తహశీల్దార్‌కు అవార్డు



బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ : 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా అనంతపురం పోలీస్ గ్రౌండ్లో జరిగిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ విష్ణు చరణ్ చేతుల మీదుగా బొమ్మనహాల్ మండల తహసిల్దార్ సి మునివేలు అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ శాఖ అధికారులు, సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## గవి మఠం సంస్థానంలో రిపబ్లిక్ డే వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన పీఠాధిపతి చన్న బసవ రాజేంద్ర స్వామి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠ సంస్థానం పీఠాధిపతులు చన్న బసవ రాజేంద్ర స్వాములు ఆధ్వర్యం లో సోమవారం 77వ రిపబ్లిక్ డే దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత గణతంత్ర దినోత్స వాన్ని పురస్కరించుకొని గవి మఠం పీఠాధి పతులు చన్న బసవ రాజేం ద్ర స్వాములు, ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్రస్వామి, సిబ్బందితో కలిసి గవి మఠం ప్రాంగణంలో జాతీయ పతాకా న్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాకు వందనం సమర్పించి, స్వాతంత్ర సమరయో ధులు జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తొలిసారి మఠం పీఠాధిపతు లు చన్న బసవ రాజేంద్ర స్వాములు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం ఎంతో గొప్ప విషయమని ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్ర స్వాములు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గవి మఠం సిబ్బంది గోపాలకృష్ణ, మధు, నారాయణ స్వామి, వెంకటేశులు, కరిబసీ, రఘు, గణేష్, అర్చకులు విరుపాక్షి, నీలకంఠ తదితరులు పాల్గొన్నారు.

# నీటి సంరక్షణలో రాయదుర్గం ఆదర్శం

▸▸ మొదటి పేజీ తరువాయి

తెలియజేశారు. రాయదు ర్గం నియోజకవర్గ కూటమి నాయకులు మీడియా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులతో కలిసి సోమవారం ఆయన రాయదుర్గం నగరవనాన్ని సందర్శించారు. గత తెలుగుదేశం పార్టీ పాలనలో అక్కడ చేపట్టిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ... 2026 సంవత్సరంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం నిర్వహించిన తొలి "మన్ కీ బాత్" కార్యక్రమంలో అనంతపురం జిల్లాలో జల సంరక్షణకు చేపడుతున్న కార్యక్రమాలను వివరిస్తూ... రాయదుర్గం నీటి సంరక్షణలో ఆదర్శంగా నిలిచిందని, నగరవనాన్ని ఉద్దేశిస్తూ ప్రశంసించడం మనందరికీ గర్వకారణమన్నారు. అనంతపురం జిల్లా ప్రజల పక్షాన, కూటమి పార్టీల పక్షాన ప్రధానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజే శారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పాలనలో 2014-19 మధ్యన తన విజ్ఞప్తి మేరకు అప్పటి అటవీ శాఖ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి రాయదుర్గం నగరవనాన్ని మంజూరు చేశారన్నారు. 50 హెక్టార్ల విస్తీర్ణంలో దీన్ని అభివృద్ధి చేయటానికి అనుమతులు ఇచ్చారన్నారు. జల సంరక్షణ కార్యక్రమాలు, పట్టణ ప్రజలకు వినోదాన్ని పరిచే కార్యక్రమాలు, చిన్నపిల్లల ఆడుకోవడానికి తగిన వసతులు కల్పిస్తామన్నారు. భవిష్యత్తులో ఇక్కడ వసతి కూడా కల్పించాలన్నది తన సంకల్పమని త్వరలోనే దాన్ని కూడా నెరవేరుస్తామన్నారు. పర్యావరణ హితాన్ని కోరుకునే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అట్లాగే పచ్చదనాన్ని పెంచడానికి నిర్విరామంగా కృషి చేస్తున్న నాయకుడు పవన్ కళ్యాణ్ సహకారంతో ఈ నగరవనాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతామన్నారు. 2014 -19 మధ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణకు పచ్చదనాన్ని పెంచడానికి భూగర్భ జలాల సంరక్షణకు చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఎంతగానో కృషి చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల పంటకుంటలు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకోగా అందులో ఆరు లక్షల పంట కుంటలు అనంతపురం జిల్లాలోనే నిర్మించడం జరిగిందన్నారు. దాదాపు రూ.213 కోట్లు జిల్లాలో జల సంరక్షణ కోసం ఉపాధి హామీ నిధులను ఖర్చు పెట్టినట్లు వివరించారు. వాటితో 30వేలకు పైగా నీటి సంరక్షణ స్ట్రక్చర్స్ నిర్మించామని దాంతో నేడు జిల్లాలో 10.56 మీటర్ల లోతులో భూగర్భ జలం లభ్యమవుతున్నాయన్నారు. అయితే వర్షాకాలంలో ఐదు మీటర్ల లోతులో, ఎండా కాలమైతే ఎనిమిది మీటర్ల లోతులో నీరు లభ్యమయ్యేలా ఉండాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని వివరించారు. ఆయన ఆశయానికి అనుగుణంగా పనులు వేగంగా జరుగుతుండగా... 2019లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి భూగర్భ జలాల గురించి పట్టించుకోక పోవడంతో పచ్చదనము కనుమరుగైపోయిందని ఆందోళన వ్యక్తపరిచారు. చంద్రబాబు నాయకత్వంలో ఏడాదిన్నర కిందట ఏర్పాటైన కూటమి ప్రభుత్వం మళ్లీ పర్యావరణ పరిరక్షణ, జల సంరక్షణ పనులను వేగవంతం చేసిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశీస్సులతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శనంలో, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో కూటమి పార్టీల నాయకులందరూ కలసికట్టుగా పని చేస్తామని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మండల కన్వీనర్ కురుబ హనుమంతు, మోహన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ, అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, పద్మశాలి డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం, బిజెపి నాయకులు వసుంధర దేవి, ఆంబోజీ రావ్, హీరోజీ రావ్, బుదురు తిప్పేస్వామి, రావుత్ రాజశేఖర్, ఎల్లప్ప, భలే శంకర్, ఇనాయత్,తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న కానిస్టేబుల్



నార్పల మేజర్ న్యూస్ : మండల పరిధిలోని స్థానిక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ అమర్ ఉత్తమ అవార్డు సోమవారం గణతంత్ర దినోత్సవం వేడుకల సం దర్భంగా అనంతపురం జిల్లా జా యింట్ కలెక్టర్, ఎస్పీ చేతుల మీ దుగా అవార్డు అందుకున్నారు. మండలంలో కానిస్టేబుల్ అమర్ కి తోటి సిబ్బంది, ప్రజలు అభినందనలు తెలిపారు.

## లత్తవరం ప్రభుత్వ పాఠశాలలో 77వ గణతంత్ర వేడుకలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండలంలోని లత్తవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ప్రణయ్, ఉపాధ్యాయులు రామాంజనేయులు, గాయత్రి, మాజీ గ్రామ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప, ఉప సర్పంచ్ వంకలపాటి మోహన్ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. బడి పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్య దర్శి రామచంద్ర సచివాలయ సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరిం చారు. దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పి, రాజ్యాంగం అమలుపరిచిన రోజున గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక తెదేపా నాయకులు, పారిశుధ్య కార్మికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యతోనే ప్రగతి సాధ్యం.. సీఐ వెంకటరమణ.

### గణతంత్ర దినోత్సవం లో విద్యార్థులు తో ముచ్చటించిన సీఐ..



గుమ్మఘట్ట మేజర్ న్యూస్ : నేటి బాలురే రేపటి పౌరులు రాజ్యాంగబద్ధంగా అన్ని వర్గాల విద్యార్థులు ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలతో ఎదగాలని రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ అభిప్రాయపడ్డారు అభిప్రాయపడ్డారు. గుమ్మఘట్ట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆయన విద్యార్థులతో దేశ ఐక్యత, విద్యాభివృద్ధి, గురు, తల్లిదండ్రుల బాధ్యత గురించి వివరించారు. విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు బాధ్యతతో ఉన్నత చదువులు చదివించేందుకు బాధ్యత వహించాలన్నారు. దేశ సమైక్యత సమగ్ర అభివృద్ధి కోసం నేటి పౌరులే భవిష్యత్తులో ప్రగతికి సాధ్యమన్నారు. విద్య అభివృద్ధితోపాటు సంప్రదాయ సంస్కృతులు అవలంబించుకోవాలని సూచించారు. దేశ ప్రజాస్వామ్యం పరిరక్షణలో భాగంగా స్వతంత్ర సమరయోధుల నుఆదర్శంగా తీసుకొని, గ్రామీణ స్థాయి నుండి ఎదిగిన యువత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా తోటి పోలీస్ సిబ్బందితో స్వీట్లు పంపిణీ చేశారు.

## శ్రీ శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన బెలుగుప్ప లోని శ్రీ శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గణతంత్య్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ శ్రీనివాసులు, ఉపాధ్యాయ బృందంతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ 1947 ఆగస్టు 15 బ్రిటీష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందినప్పటికీ మనకంటూ ఒక రాజ్యాంగం ఏర్పడింది మాత్రం 1950 జనవరి 26న ఆరోజునే మన దేశం పూర్తిస్థాయి గణతంత్ర రాజ్యాంగా అవతరించింది. అందుకే ప్రతి ఏటా జనవరి 26ను మనం ఎంతో గర్వంగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుం టాం విద్యార్థులు తెలియజేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి జాతీయ నాయకుల వేషధారణతో, 55 అడుగుల జాతీయ జెండాతో, నినాదాలతో ఊరేగింపుగా వెళ్లి దేశభక్తి గేయాలకు విద్యార్థుల అద్భుత నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు వీక్షించి విద్యార్థులను ప్రశంసించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా రాలు సుమ, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప మండలంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకావిష్కరణ చేసిన ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండలంలో ప్రభుత్వ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ బి అనిల్ కుమార్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ శివ, ఎంపీడీవో ఆఫీసులో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య పాల్గొని అనంతరం అధికారులు రాజకీయ నాయకులు జాతీయ పతాకావిష్కరణ చేసి, జాతీయ గీతాలాపన చేశారు, కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అధికారులు, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ఎందరో మహనీయుల వీరోచిత పోరాటాలు, అపురూప త్యాగాల ఫలంగా సిద్ధించిన స్వతంత్ర భారతావని లౌకిక, ప్రజాస్వామ్య, సార్వభౌమ గణతంత్ర దేశంగా 1950 జనవరి 26వ తేదీన అవతరించిందన్నారు, దేశ పౌరులుగా మన విధులు, బాధ్యతలు అంకితభావంతో నిర్వర్తించడం మనందరి కర్తవ్యమని, మన సంస్కృతి, విజ్ఞానం, ఆధ్యాత్మికతలు విశ్వవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు మన సహనశీలత, సోదరభావం, మానవతా విలువలు అన్ని దేశాలకు ఆచరణీయమైనాయని, అదే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రూపొందించిన మన రాజ్యాంగ గొప్పతనమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ మధుసూదన్, రీ సర్వేడిటి గురు బ్రహ్మ, ఆర్ఐ నగేష్, వీఆర్వో రమేష్, ఈశ్వర్ రెడ్డి, మధుసూదన్, తిమ్మప్ప, పెద్ద ఎర్రిస్వామి, ఎర్రి స్వామి, నగేష్, ప్రదీప్, రాజశేఖర్, శ్రావణి, యాస్మిన్, పోలీసుల హెడ్ కానిస్టేబుల్ శివశంకర్ నాయక్, పోలీసుల నాగరాజు, శివ, పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య ఈ టెక్నో ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు



కంబదూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నూతిమడుగు గ్రామంలో శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా గౌరవ కరస్పాండెంట్ గోవర్ధన్ విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు మన మన భారత రాజ్యాంగ ఔన్నత్యాన్ని గురించి రాజ్యాంగ రచనా విధానం గురించి విద్యార్థులకు తెలియజేశారు. ప్రతి విద్యార్థులలో దేశభక్తి స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం పెంపొందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు ఎస్ఏ1 మరియు ఎఫ్ ఏ3లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ ప్రోత్సాహక ప్రదానం వల్ల విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంపొందించి ప్రతి ఒక్కరు చదువులో రాణించాలని కుతూహలం కలిగి పాఠశాలకు రావాలి అనే ప్రేరణతో పాఠశాల పట్ల ఇంకా మక్కువ ప్రయాణం కలుగుతుందని తెలియజేశారు. ఈ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రిన్సిపల్ అనూష సీనియర్ ఉపాధ్యాయులు కుమార్ మరియు ఇతర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన కార్యాలయంలో రిపబ్లిక్ డే వేడుకలు..

### జెండా ఎగురవేసిన జిల్లా అధ్యక్షులు అహుడా చైర్మన్ టి సి వరుణ్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. నగర అధ్యక్షులు పొదిలి బాబురావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్ హాజరై జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీపీ స్కూల్లో 77వ గణతంత్ర వేడుకలు



కంబదూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఎంపీపీ స్కూల్లో 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించి ఉపాధ్యాయులు మాట్లాడుతూ నెహ్రూ రాజేంద్రప్రసాద్ అంబేద్కర్ ఎంతో మంది మహనీయులు త్యాగ మూర్తుల వలన వచ్చిన జనవరి 26న గణతంత్ర దినోత్సవం పూర్తి వచ్చిన రోజు కాబట్టి భారతదేశ ప్రతి పౌరుడు గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా ఉపాధ్యాయులు, పిల్లలు, గ్రామ పెద్దలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్కూల్ చైర్మన్ ఎరుకుల గజేంద్ర, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు డీలర్ రుద్రయ్య, సుబే నాయక్, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన నందిని



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నవంబరు నెలలో కర్నూలు జిల్లా రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 2 తారీఖు వరకు జరిగే జాతీయస్థాయి రగ్బీ పోటీ లకు జడ్పీ హైస్కూల్ సిద్ధిరాంపురం విద్యార్థిని నందిని ఎంపికైంది ఈ సందర్భంగా.. క్రీడా కారిణిని పాఠశాల హెచ్ఎం నీరజ, పిడి గట్టు నాగరాజు, నాగేంద్రప్రసాద్, కోటప్ప, బాలకృష్ణఅది, గొప్పమ్మ, కమల, ఉమ, వెంకటలక్ష్మి లీల, సువర్ణ షబీర్, ఉపాధ్యాయ బృందం అందరూ అభినందించారు.



## కలెక్టరేట్‌లో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు.

**జాతీయ పతాకావిష్కరణ చేసిన ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్..**

అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : అనంతపురం కలెక్టరేట్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్ జాతీయ పతాకావిష్కరణ చేసి, జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం పోలీసులు నుంచి గౌరవ వందనం స్వీకరించారు. తదనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, డిఆర్ఓ ఎ.మాలోల, కెఆర్ఆర్సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, వివిధ విభాగాల సూపరింటెండెంట్ లు వసంతలత, రియాజుద్దీన్, యుగేశ్వరి దేవి, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొనరు.







## ప్రతి రంగంలో 15% ప్రగతికి చర్యలు..

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం ద్వారా 780 ఇన్స్టాలేషన్ లు జరిగా యని, 6 కోట్ల సబ్సిడీ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఏడు అన్న క్యాంటీన్లు పనిచేస్తున్నా యని, పెనుకొండలో 61 లక్షలతో అన్న క్యాంటీన్ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలోని 467 గ్రామపంచాయతీలలో 435 చెత్త సంపద కేంద్రాల నిర్మాణం జరిగిందని, హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా మారాలా, గొల్లపల్లి, చెర్లోపల్లి జలాశయాలతో పాటు దాదాపు 65 చెరువులకు నీటితో నింపడం జరిగిందన్నారు. వైద్యశాఖ పరంగా జిల్లాలోని హిందూపురంలో 22 పడకలు, కదిరి ఏరియా ఆసుపత్రిలో 16, ధర్మవరం ఏరియా ఆసుపత్రిలో 10 పడకల డయాలసిస్ సౌకర్యం అందుబాటులో ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు మెగా జాబ్ మేళాలు నిర్వహించి 2516 మందికి వివిధ బహుళ జాతీయ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా 7717 మందికి శిక్షణ ఇచ్చి ప్రమాణ పత్రాలు మంజూరు చేయడంతో పాటు వారికి పనిముట్లు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. కలెక్టర్ ప్రసంగం అనంతరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన డాగ్ స్క్వాడ్ ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. అనంతరం వజ్ర వాహనం, వ్యవసాయ, పండ్ల తోటల పెంపకం, డిఆర్డిఏ, జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ, డ్వామా, గృహ నిర్మాణ తదితర శాఖలు ఏర్పాటు చేసిన శకటాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం బుక్కపట్నం జిల్లా ఉపాధ్యాయ శిక్షణ విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక ప్రదర్శన అందరిని అలరించింది. అనంతరం వివిధ శాఖలలో ప్రతిభ పరిచిన అధికారులకు కలెక్టర్ శ్యాంప్రసాద్ ప్రశంసా పత్రాలను అందజేశారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను కలెక్టర్ తో పాటు ఎస్పీ, ఇతర శాఖల అధికారులు వాటిని పరిశీలించారు. జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వెయ్యి అడుగుల మువ్వన్నెల జెండా ప్రదర్శన అందరిని అలరించింది. పంటలకు చీడపీడలు ఆశించకుండా డ్రోన్ ద్వారా మందులు పిచికారి చేసే ప్రదర్శనను వ్యవసాయ అధికారులు ఏర్పాటు చేశారు. దేశభక్తిని కాంక్షిస్తూ విద్యార్థులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు అందరిని అబ్బురపరిచాయి.

## ఉప్పరపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పంచాయతీ సర్పంచ్ అధ్యక్షతన సోమవారం ఘనంగా నిర్వహించారు. అభివృద్ధి అధికారి వర్ల శంకర్ తొలుత జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధులు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ సిబ్బంది, వర్కర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్‌లో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక పిఎసిఎస్ కార్యాలయం నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీటీసీ కంచి రాముడు, రిటైర్డ్ టీచర్ నాగరాజు, పద్మా రామాంజనేయులు, బి వెంకటేశ్వర్లు, తుకారం, నాగరాజు, శ్రీనివాసులు, ముఖ్య అతిథులుగా పాల్గొనగా సిఈఓ పాండురంగ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జాతీయ జెండాను ఎగరేసి విద్యార్థులు గీతాలపన చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్‌కు ఉత్తమ అవార్డు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానికపోలీస్ స్టేషన్ లో గత మూడు సంవత్సరాల నుండి హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్నా మల్లికార్జున తన విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ మరియు ఇంచార్జ్ కలెక్టర్, (జాయింట్ కలెక్టర్) సి విష్ణు చరణ్ చేతుల మీదుగా పోలీస్ పేరెడ్ గ్రౌండ్లో జరిగిన గణతంత్ర స్వతంత్ర వేడుకల్లో ఉత్తమ అవార్డు అందుకోవడం జరిగింది. ఉత్తమ అవార్డు అందుకున్నందుకు హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున కు ఎస్ఐ శివ, ఏఎస్ఐ రాందాస్ మరియు పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

▸▸ మొదటి పేజీ తరువాయి



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఇంచార్జి జిల్లా కలెక్టర్ విష్ణు చరణ్ జిల్లా ఎస్పీ జగదీష్ కలిసి జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పరిశీలన వాహనం ద్వారా సాయుధ బలగాలను పరిశీలించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఇక జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా జాతీయ జెండాను ఎగురవేసి పోలీసు అధికారులకు, ఉద్యోగులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో ఆర్ఐలు పవన్ కుమార్, మధు, ఆర్ఎస్ఐలు జాఫర్, బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశభక్తి, ఉత్సాహంతో సాగాయి.

## రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ వెంకటేష్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా ప్రతి ఏడాది జనవరి 26వ తేదీన గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు గుర్తు చేశారు. దేశంలోని ప్రతి యువత, ప్రజలు, ఉద్యోగులు రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి చట్టాల ప్రకారం నడుచుకోవాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పావని మాట్లాడుతూ హెల్త్ అసిస్టెంట్ నిమ్మల వెంకటేష్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా అవార్డు అందుకోవడం అభినందనీయమని కొనియాడారు. వైద్య ఆరోగ్య సిబ్బంది అవార్డు గ్రహీత నిమ్మల వెంకటేష్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్. ఎండి షఫీ, సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఫార్మసీ ఆఫీసర్ మంగమ్మ, ఏఎన్ఎం ఆశాజ్యోతి, హెల్త్ అసిస్టెంట్ రమేష్, ల్యాబ్ టెక్నీషియన్ విజయప్రసాద్, స్టాఫ్ నర్స్, ఆశాలు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవ ప్రశంస పత్రం అందుకున్న జిలా బీసీ సంకేమ శాఖ డిడి





**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు, సేవలు అందించినందుకు గాను జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ విష్ణు చరణ్ నుంచి ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్నారు.

**ఆకట్టుకున్న బీసీ వసతి గృహాల విద్యార్థినిల కళా నైపుణ్యాల ప్రదర్శన**

జిల్లా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా బీసీ సంక్షేమ వసతి గృహ విద్యార్థినీలు సొంతంగా తయారు చేసిన వివిధ కళా నైపుణ్యాలను స్టాల్ లో ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ స్టాల్ ను జిల్లా కలెక్టర్ విష్ణు చరణ్, ఎస్పీ జగదీష్ సందర్శించి.. విద్యార్థినిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏబిసి డబ్ల్యూ ఓలు , వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయం పై ఎగరని జాతీయ జెండా

మడకశిర, మేజర్ న్యూస్: మడకశిర కేంద్రంగా నూతనంగా ఏర్పాటైన



రెవెన్యూ డివిజన్ కార్యాలయం పై గణ తంత్ర దినోత్సవ సందర్భంగా అధికారులు జాతీయ జెండాను ఎగుర వేయకపోవడం శోచనీయం. ఇదే ఆవరణలో తాసిల్దార్, ఉప ఖజానా, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎవరికి వారుగా ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. అయితే నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్డిఓ కార్యాలయంలో మాత్రం జాతీయ పతాకం ఆవిష్కరించకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. డివిజన్ పరిధిలోనే అన్ని కార్యాలయాలకు ఆదర్శంగా నిలవాలని ఆర్డీవో కార్యాలయంలో జెండా ఎగురవేయలేని దుస్థితి ఏమిటో నంటూ అధికారుల తీరును తప్పుపట్టారు. మరో వైపు పోలీస్ కార్యాలయంలో రెండు సీఐ కార్యాలయం లోనూ జెండా ఆవిష్కరించారు. ఒకే ఆవరణలో ఉన్నము కదా అని ఒక జెండా ఎగురవేయలేదు. ఏ కార్యాలయానికి ఆ కార్యాలయ అధికారులు విడిగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో ఆవరణం లో నిర్వహించిన జండా ఆవిష్కరణలు ఆర్డిఓ కార్యాలయం సిబ్బంది పాల్గొని మామ అనిపించారు.




ప్రశంసా పత్రాలు అందుకుంటున్న విఆర్ఓ సురేంద్ర, ఏఈ మధుసూదన రావు

## ఆయా శాఖల అధికారులకు ఉత్తమ అవార్డులు

గుత్తి.. మండలంలోని ఆయా శాఖలో విధులు నిర్వహిస్తున్నా ఎస్ఐ సురేష్ . తహశీల్దార్ కార్యాలయం లోని సీనియర్ అసిస్టెంట్ ఆనంద్ ఆవారి .వీఆర్వో సురేంద్ర.పవన్ కుమార్ . ఎక్సైజ్ కానిస్టేబుల్ వేంకట నారాయణ తో పాటు ఆయా శాఖల అధికారుల కు ఉత్తమ అవార్డు లు దక్కాయి.. సోమవారం అనంతపురం పోలీస్ పెరేడ్ మైదానంలో జరిగిన గణతంత్ర దినోత్సవం వేడుకలు బాగంగా అవార్డు గ్రహీతలు లకు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ విష్ణు చరణ్ చేతుల మీదుగా ప్రశాంశ పత్రాలు అందుకుబుు.అదేవిదంగా విద్యుత్ శాఖ లో పామిడి ఏఈ .గుత్తి ఇంచార్జ్ ఏఈగా విధులు నిర్వహిస్తున్న మధుసూదన రావు కు ఉత్తమ అవార్డు లభించడం తో తిరుపతిలో ఐఏఎస్ సిఎండి శ్రీనివాసరావు చేతులు మీదుగా అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా అవార్డు అందుకున్న అధికారులకు తోటి అధికారులు అభినందనలు తెలిపారు.

## విజయంతో జిల్లా కీర్తిని చాటండి

**ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి 41 మంది స్టేట్ లో పాల్గొంటున్నారు**



**అనంతపురం, మేజర్ న్యూస్, జనవరి 26:** 2026 జనవరి 27 వ తేదీ , నెల్లూరు లో జరగబోయే లి" రాష్ట్ర పారా అథ్లెటిక్ చాంపియన్ షిప్ 2026. "లి ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి 41మంది క్రీడాకారులు, క్రీడాకారిణి లు వివిధ కేటగిరిలో పాల్గొంటారు. ఇండోర్ స్టేడియంలో స్టేట్ లెవెల్ 45 మందికి ఆనంద్ ఎంటర్ప్రైజెస్ వారు మరియు లేట్ గోవిందప్ప రిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్,వాణిజ్య పన్నులు క్రీడాకారులకు క్రీడా దుస్తులు డొనేట్ చేయడం జరిగింది. క్రీడాకారులను ఉద్దేశిస్తూ ఆనంద్ ఎంటర్ప్రైజెస్ వారు ప్రతి ఒక్కరు బాగా ఆడి విజయంతో తిరిగి రావాలని మరియు ఉమ్మడి అనంతపురం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కొనియాడారు. డి ఎస్ డి ఓ మంజుల పారా క్రీడాకారుల ను ఉద్దేశిస్తూ ప్రతి ఒకరు బాగా ఆడి విజయంతో తిరిగి రావాలని. అనంతపు జిల్లాను క్రీడా స్ఫూర్తితో నింపాలని కొనియాడారు. పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శి నాగరాజు, శ్రీనివాసులు మరియు కోచ్ లు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజలకు సేవలు అందించాలి : జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ**

**మాజీ సైనికులకు శాలువాలతో ఘన సన్మానం**



**అనంతపురం న్యూటౌన్ :** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ పతాక వందన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ, 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి రావడంతో దేశ ప్రజలకు సంపూర్ణ స్వేచ్ఛ లభించిందన్నారు. ఈ స్వేచ్ఛ కోసం ప్రాణాలను త్యాగం చేసిన అమర వీరులను స్మరించుకుంటూ, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి పౌరుడు నడుచుకోవాలని, అలాగే ఉద్యోగ నిర్వహణలో ప్రతి ఉద్యోగి రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజలకు సేవలు అందించాలని పిలుపునిచ్చారు. అనంతరం దేశ రక్షణలో భారత సైన్యంలో ఉత్తమ సేవలు అందించిన మాజీ సైనికులను జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ జి. శివ శంకర్ జిల్లా ప్రజా పరిషత్ పరిపాలనాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**మువ్వన్నెల జెండా ఎగురవేసిన మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ**





**అనంతపురం, మేజర్ న్యూస్ జనవరి 26:** ప్రభుత్వ మెడికల్ కళాశాల అనంతపురంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎం విజయ జెండాను ఎగురవేసి వైద్యులను వైద్య విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఎందరో స్వాతంత్ర సమరయోధుల కృషి ఫలితంగా వచ్చిన స్వతంత్రాన్ని, పటిష్టమైన రాజ్యాంగాన్ని అమలుపరుస్తూ నేడు దేశమంతా గణతంత్ర వేడుకలను నిర్వహించుకోవడం మనందరికీ గర్వకారణమని తెలిపారు. ఈ దేశం నాకేం ఇచ్చిందని కాదు ఈ దేశానికి నేను ఏమి చేశాను అని ఆలోచించి దేశ అభివృద్ధిలో, సమాజ అభివృద్ధిలో, వైద్యరంగం అభివృద్ధిలో, నిరుపేద రోగులకు మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించే విధంగా అద్భుతమైన పరిశోధన ఆవిష్కరణలు జరిపి ఆరోగ్య భారతావని, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మించడంలో అందరూ తమ వంతు బాధ్యతను నిర్వహిస్తారని కోరుకుంటున్నాను అని తెలిపారు.రాబోవు కాలం లో మన అనంత వైద్య కళాశాలకు దేశస్థాయిలో కీర్తి ప్రతిష్టలు సంపాదించేలా వైద్యులు వైద్య విద్యార్థులు పనిచేయాలని తెలిపారు. తరువాత ఉత్తమ ప్రతిభ కనబరిచిన వైద్యులకు వైద్య విద్యార్థులకు ఆఫీసు సిబ్బందికి ఉపాధ్యాయేతర సిబ్బందికి ప్రశంస పత్రములను అందించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ లు కలెక్టర్ నుంచి ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకోబోతున్న మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్, ఆఫీసు సూపరిండెంట్ అతాఉల్లా లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లు ఆచార్య డాక్టర్ సావోలు షారూన్ సోనియా, ఆచార్య డాక్టర్ శంషాద్ బేగం, ఆచార్య డాక్టర్ శంకర్, ఆచార్య డాక్టర్ తెలుగు మధు, ప్రొఫెసర్లు డాక్టర్ వేముల శ్రీనివాసులు, డాక్టర్ మేడా ఆత్మరామ్, డాక్టర్ శివ శంకర్ నాయక్, డాక్టర్ ఎస్ ఉమామహేశ్వరరావు, డాక్టర్ బ్రహ్మానందం, డాక్టర్ నవీన్, ఇతర డాక్టర్లు డాక్టర్ మనోరంజన్ రెడ్డి, డాక్టర్ బి ఆర్ శ్యాం ప్రసాద్, డాక్టర్ గాలేటి చంద్రశేఖర్, డాక్టర్ లలిత భవాని, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ లలిత భవాని, కార్యక్రమ వ్యాఖ్యాత డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు ఫిజికల్ డైరెక్టర్ నరసింహ నాయక్, తదితరులు పాల్గొన్నారు.





## జేఎన్టీయూఏ ఆచార్యులకు అవార్డు ఆఫ్ మెరిట్ సర్టిఫికెట్లు ప్రదానం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఆచార్యులు రిజిస్ట్రార్ కృష్ణయ్య చేసిన విశిష్ట సేవలకు గాను, ఆచార్య వైశాలి గోర్పడే యూవర్శిటీకి, డైరెక్టర్ గా చేసిన విశిష్ట సేవలకు గాను, ఆచార్య శారద ఎన్ఎస్ఎస్ విభాగానికి, యూనివర్సిటీ కి చేసిన సేవలకు గాను మెరిట్ ఆఫ్ సర్టిఫికెట్లును సోమవారం రిపబ్లిక్ డే సందర్భంగా.పోలీస్ పేరేడ్ గ్రౌండ్ లో అనంతపురం ఇన్చార్జ్ కలెక్టర్ విష్ణు చరణ్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మన యూనివర్సిటీ కి ఈ అవార్డులు రావడం గర్వకారణం అని, అవార్డులు వచ్చిన ఆచార్యులను ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన్ రావు అభినందించారు.

## ఉత్తమ సేవలకు గుర్తింపు



**అనంతపురం, మేజర్ న్యూస్, జనవరి 26:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న పోలీస్ అవుట్ పోస్ట్ ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తున్న సాకే త్రిలోక్ నాథ్ కు ఉత్తమ పురస్కారాన్ని అనంతపురం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ విష్ణు చరణ్, జిల్లా ఎస్పీ జగదీష్ చేతులమీదుగా అందుకున్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ క్రీడా మైదానంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన వారికి అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారి సేవలు ఎనలేనివని కొనియాడారు. ఇలాంటి అవార్డులు తమ ఉద్యోగ బాధ్యతను మరింతగా పెంచుతాయని వారు స్పష్టం చేశారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు



**హిందూపురం మేజర్ న్యూస్:-** హిందూపురం నియోజకవర్గం లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పట్టణంలోని పాంచజన్య పాఠశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాఠశాల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గణతంత్ర దినోత్సవ విశిష్టత గురించి వివరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పిరమిడ్స్, ఇతర కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నంద కుమార్, ఏ ఓ భాస్కర్ హెచ్ఎం గాయత్రి, సూపరిటెండెంట్ విజయేంద్ర, ఏహెచ్ఎంలు షేక్ అబ్దుల్ రజాక్, సతీష్ కుమార్, శశికళ, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రం అందుకున్న కదిరి ఆర్డీవో



**కదిరి, మేజర్ న్యూస్:** భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా పుట్టపర్తి నందు నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ చేతుల మీదుగా కదిరి డివిజన్ అధికారి వీవీఎస్ శర్మ ప్రశంసాపత్రం అందుకోవడం జరిగింది. కదిరి రెవెన్యూ డివిజన్ పరిధిలో ప్రజలకు ఆర్డీఓ ఉత్తమ సేవలు అందించడంపై.. ఆర్డీవో సేవలను ప్రశంసిస్తూ జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సైతం ఆర్డీవోకు అభినందనలు తెలియజేశారు. ప్రశంసాపత్రం అందుకున్న ఆర్డీవో వీవీఎస్ శర్మకు కదిరి రెవెన్యూ డివిజన్ పరిధిలోని తాసిల్దార్లు రెవెన్యూ అధికారులు వీఆర్వోలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉత్తమ సేవలకు పురస్కారం అందుకున్న మున్సిపల్ కమిషనర్



**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి మున్సిపాలిటీలో ఉత్తమ సేవలు అందించిన మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ సేవలను గుర్తిస్తూ సోమవారం పుట్టపర్తి నందు నిర్వహించిన భారత 77వ గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్నిఅందుకోవడం జరిగింది. మున్సిపల్ లో చేపడుతున్నఅభివృద్ధి ,సంక్షేమం, ప్రజల సమస్యల పరిష్కారంలో మున్సిపల్ కమిషనర్ చూపుతున్న శ్రద్ధ చొరవ అభినందనీయం. కమిషనర్ చేసిన సేవలను గుర్తిస్తూ జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఇతర అధికారులు ఉన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవం

**ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటుకోవాలి.. ఆర్డీవో మహేష్.**



**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్** దేశభక్తిని ప్రతి ఒక్కరూ చాటు కోవాలని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను కార్యాలయ అధికారులు, సిబ్బంది నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏవో కతిజున్ కుప్రా, స్థానిక ఎమ్మార్వో సురేష్ బాబు, కార్యాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**తాసిల్దార్ కార్యాలయంలో..**

పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో 70 ఏడవ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా జెండాను తాసిల్దార్ ఆవిష్కరించగా, సిబ్బంది అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్డిటి ఈశ్వరయ్యతో పాటు కార్యాలయ సిబ్బంది ,అధికారులు పాల్గొన్నారు.

**మండల పరిషత్ కార్యాలయంలో..**

బాధ్యతలను గౌరవిస్తూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోవేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. జీవన్ జ్యోతి పాఠశాల విద్యార్థులు దేశభక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశభక్తిని చాటేలా రిపబ్లిక్ డే వేడుకలు

**ప్రభుత్వ కార్యాలయాల వద్ద రెపరెపలాడిన జాతీయ జెండా**
**వేడుకల్లో పాల్గొన్న టిడిపి నాయకులు**





**గోరంట్ల, మేజర్ న్యూస్ :** 77వ భారత గణతంత్రం దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయం వద్ద ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ పార్టీ కార్యాలయలలో జాతీయ జండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మారుతి ప్రసాద్ మహాత్మా గాంధీ చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.

**గోరంట్ల మేజర్ పంచాయతీ కార్యాలయంలో :** మేజర్ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ సరోజ నాగే నాయక్, కార్యదర్శి సంజయ్ ఆధ్వర్యంలో వారి చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

**టిడిపి కార్యాలయం వద్ద :** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం ముందు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి దివానా పిచ్చి అనంతరం జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, జిల్లా కార్యదర్శి నరేష్, సీనియర్ నాయకులు నిమ్మల చంద్ర, మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి, నిమ్మల శ్రీధర్, పాలసముద్రం సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర, గిరిధర్ గౌడ్, అజ్మతుల్లా, పసుపులేటి శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ గంగాధర్, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ రవీంద్ర నాయక్, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జనసేన జిల్లా కార్యదర్శి సురేష్, ఉత్తమ రెడ్డి,సుబ్బారెడ్డి, చింతా భాస్కర్ రెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, మల్లాపల్లి మహమ్మద్, హాసేన్ ఖాన్, ఖలీమ్, కురుబ మల్లికార్జున, గట్టు చంద్రశేఖర్ రెడ్డి, కురుబ మహేంద్ర, మామిడికాయల హరి, రాజారెడ్డి పంచాయతీ పాలకవర్గ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను మరువరాదు..

**- న్యాయవాదులు ప్రజలందరికీ న్యాయాన్ని అందించాలి.**
**- సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వర్లు.**



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:**స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను మరువరాదని సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరం కోర్టు ఆవరణములో 77వ గణతంత్ర వేడుకలను న్యాయవాదులు, కోర్టు సిబ్బంది నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం వారు జండా ఆవిష్కరణ గావించారు. అనంతరం జడ్జి మాట్లాడుతూ.... న్యాయవాదులు ప్రజలందరికీ నాణ్యమైన న్యాయాన్ని అందించాలని, అప్పుడే కోర్టుకు మంచి గౌరవము, గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఉద్యోగమును దైవ వృత్తిగా భావించి, మంచి గుర్తింపు తెచ్చుకునేలా కోర్టు సిబ్బంది కూడా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. స్వాతంత్ర సమరయోధుల ప్రాణ త్యాగాన్ని గుర్తించి, ప్రజలు కూడా దేశభక్తిని పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులతో పాటు కోర్టు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మార్కెట్ యార్డు కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు మార్కెట్ యార్డు ఛైర్మేన్ దండు శ్రీనివాసులు తెలియజేశారు.ఈ సందర్భంగా దండు శ్రీనివాసులు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని విశిష్టతలను వివరించారు. భవిష్యత్ పౌరులైన విద్యార్థులు రాజ్యాంగం అందించే హక్కులు, బాధ్యతలను సద్వినియోగం చేసుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని కోరారు. గణతంత్ర దినోత్సవం దేశ ఐక్యత, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని ప్రతిబింబించే మహత్తర పండుగ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శింగనమల మార్కెట్ యార్డు అధికారులు,డైరెక్టర్లు,కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఏఎన్ఎం శాంతకు ఉత్తమ అవార్డు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని మూడవ సచివాలయంలో ఎంపీ హెచ్ఏఎఫ్ ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న బి శాంత ఉత్తమ అవార్డు అందుకున్నారు. జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా పేరెంట్ గ్రౌండ్ జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా క్రమశిక్షణతో కూడిన సేవలను గుర్తించి ఉత్తమ అవార్డు రావడం పట్ల గోరంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉద్యోగులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## దేశభక్తి చాటిన విద్యార్థులు

**రాఘవేంద్ర స్కూల్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**



**చెన్నేకొత్తపల్లి : మేజర్ న్యూస్** భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన శుభసందర్భాన్ని పురస్కరించుకుని, స్థానిక శ్రీ రాఘవేంద్ర ఇంగ్లీష్ మీడియం స్కూల్?లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, విద్యార్థులు చిన్నతనం నుండే రాజ్యాంగ విలువలపై అవగాహన కలిగి ఉండాలని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు భారతీయ వీరుల వేషధారణలో అలరించగా, దేశభక్తి గీతాలకు చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయ బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ధర్మవరం ఎక్సైజ్ సీఐకు ఉత్తమ అవార్డు



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రమణికి 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ఉత్తమ పురస్కారాన్ని అందజేసింది. సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సత్య సాయి జిల్లా, రాష్ట్ర ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. చంద్రమణికి అవార్డ్ లభించడం పట్ల ధర్మవరం ప్రొబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ఎస్ఐలు నాగరాజు, చాంద్ బాషా మరియు సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ఉత్తమ ఉద్యోగిగా ఫక్రుద్దీన్



**అనంతపురం, మేజర్ న్యూస్,**నగరంలోని ఐ అండ్ పి ఆర్ శాఖలో విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ ఐ ఎన్ పి ఆర్ ఓ పక్రుద్దీన్ కు ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రాన్ని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ విష్ణు చరణ్, జిల్లా ఎస్పీ జగదీష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందించారు. జిల్లా ఐఎన్పిఆర్ విభాగంలో ఆయన చేస్తున్న సేవలు ఎనలేనివని కొనియాడారు. ఆయనకు ప్రత్యేకంగా వారు శుభాభినందనలు తెలిపారు.

## విద్యార్థులు రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలి..

**ఎమ్మెల్యే పరిటాల సునీత**
**విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ..**



**రామగిరి మేజర్ న్యూస్:** విద్యార్థులు రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలి అని ఎమ్మె ల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. సోమవారం స్వగ్రామం వెంకటాపురంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులతో కలసి నిర్వహించుకొన్నారు . ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మనవరాలు అమైరా రవీంద్ర తో కలిసి విద్యార్థిని విద్యార్థులకు బుక్స్, పెన్నులు, చాక్లెట్స్ పంపిణీ చేశారు.

## 77 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు

డి. హీరేహళ్ మేజర్ న్యూస్: 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలోని ఉన్నా పంచాయతీ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీఓ టీ. యోగానంద ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా సర్పంచు లక్ష్మి, డి ఎల్ డి ఓ నాగేశ్వరరావు ఎంపీడీఓ, దాసనాయక్, జడ్పీటీసీ, హసీనా భాను, మరియు వార్డు మెంబర్లు పాల్గొని, అనంతరం డి యల్ డి వో మాట్లాడుతూ చెత్త సేకరణలో భాగంగా ప్రతి ఒక్క పారిశుద్ధ కార్మికుడు సక్రమంగా విధులు నిర్వహించారని డియల్ డివో వారి సేవలు ను కొనియాడారు.. అనంతరం సర్పంచులకు వార్డు మెంబర్లకు పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం నిర్వహించారు.. కార్యక్రమంలో వైసీపీ నాయకులు సింగాడి మంజునాథ్, వన్నూరు స్వామి, మహిళా పోలీస్ శ్వేత, ఇంజనీర్ అసిస్టెంట్ చంద్ర పాల్గొన్నారు.



## సోమలాపురంలో గణతంత్ర వేడుకలు

డి. హీరేహళ్ మేజర్ న్యూస్ : మండలంలోని సోమలాపురం గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.. ప్రాథమిక పాఠశాలలోనే ఎంపీటీసీ నుండి మల్లికార్జున, జెండాను ఎగరవేసి వందనం చేశారు.. అనంతరం ఉన్నత పాఠశాల, సచివాలయం లో జెండా ఎగరేశారు.. కార్యక్రమంలో టిడిపి నాయకులు, సొసైటీ చైర్మన్ శంకర్, అంగడి రాజశేఖర్, బీమాలింగ, బసవరాజ్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు..



## ఉత్తమ ఎం.ఎన్.ఓ గా ఆదెప్ప

అనంతపురం, మేజర్ న్యూస్: నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఆదెప్ప కు ఉత్తమ ఎం.ఎన్.ఓ పురస్కారం అందుకున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో సోమవారం ఉదయం నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఆసుపత్రి పరిధిలో విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులకు ప్రత్యేకంగా ప్రశంసా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి చేతుల మదుగా ఆయనకు ఉత్తమ సేవా పురస్కారాన్ని అందించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో సేవలో అందించిన ఘనతకు పురస్కారంగా అవార్డును అందించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వేల సంఖ్యలో రోగులు వస్తున్న నేపథ్యంలో వారికి సేవలు అందించడంలో ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న ఇలాంటి ఉద్యోగులు ఎందరి కో స్ఫూర్తిదాయకమని పిలుపునిచ్చారు.



## బెస్ట్ కరాటే మాస్టర్‌గా అక్బర్ అలీకి నంది అవార్డు

కదిరిటౌన్, మేజర్ న్యూస్: హైదరాబాద్ కృష్ణా నగర్‌లోని సత్యసాయి నిగమాగమమ్. ఇండోర్ స్టేడియంలో రుద్ర బెస్ట్ హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో మాస్టర్ అక్బర్ అలీకి ప్రతిష్ఠాత్మక నంది అవార్డు అందుకొన్నారు.గత 27 సంవత్సరాలుగా కరాటే శిక్షకుడిగా సేవలందిస్తూ వేలాది మంది విద్యార్థి, విద్యార్థినులను శారీరకంగా, మానసికంగా దృఢంగా తీర్చిదిద్దిన మాస్టర్ అక్బర్ అలీ సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేశారు. ముఖ్యంగా గత 18 సంవత్సరాలుగా బాలికలు, మహిళలకు ఉచితంగా సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ అందిస్తూ సమాజానికి ఆయన చేసిన సేవలు విశేషమైనవిగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో సినీనటుడు సమీర్ చేతుల మీదుగా మాస్టర్ అక్బర్ అలీకి "ది బెస్ట్ కరాటే మాస్టర్" నంది అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, క్రీడాభిమానులు, శిష్యులు ఆయనను అభినందించారు.



## " వినియోగదారుల సేవలో గుంతకల్లు రైల్వే డివిజన్.."

**– గణతంత్ర దినోత్సవ వేడుకల్లో డి ఆర్ ఎం సిఎస్ గుప్తా...**

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ వినియోగదారుల సేవలో పయనిస్తోందని డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా పేర్కొన్నారు. భారత 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక రైల్వే గ్రౌండులో జరిగిన కార్యక్రమంలో ఆయన త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..డివిజన్ సాధించిన ప్రగతి,ఆర్థిక అభివృద్ధి,మౌలిక సదుపాయాల కల్పన, భద్రతా పరంగా తీసుకుంటున్న చర్యలు, ప్రయాణికుల సౌకర్యాల గురించి వివరించారు. సంవత్సరం అది రూ.1,757 కోట్లకు పెరిగిందనినారు. 33 మిలియన్ల మంది ప్రయాణికులను వారివారి గమ్యస్థానాలకు చెరవేర్చడం ద్వారా డివిజన్?కు రూ.815 కోట్ల ఆదాయం లభించిందన్నారు. అలాగే 11.2 మిలియన్ టన్నుల సరుకురవాణా చేశామని చెబుతూ...గత సంవత్సరం పోలిస్తే 19 శాతం వృద్ధి సాధించామని తెలిపారు. గత ఏడాది ఆఖరు నాటికి రూ.4.98 కోట్ల పార్కింగ్ ఆదాయాన్ని అర్జించడం ద్వారా గుంతకల్లు డివిజన్ దక్షిణ మధ్య రైల్వే జోన్?లో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. గుంతకల్లు డివిజనల్ కేంద్రంలోని డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో కార్మికుల, కార్మిక కుటుంబాల ఆరోగ్య పరిరక్షణకై తాజాగా 10 పడకల ఐ సి యూ ప్రత్యేక వార్డును ఏర్పాటు చేశామని, 30 పడకల మెడికల్ వార్డులను అభివృద్ధి చేశారు. 1,593 మంది ఉద్యోగులను ఎంఏసిపి ద్వారా అప్ గ్రేడ్ పదోన్నతి లబ్ది పొందగా, 59 మందికి కారుణ్య నియామకాలను పూర్తిచేశామని, సిప్రిగ్రామ్స్ ద్వారా వచ్చిన 414 ఫిర్యాదులు అందగా దాదాపుగా పరిష్కరించామని తెలిపారు. రైల్వే భూముల రక్షణ,అక్రమ ఆక్రమణల తొలగింపుపై ప్రత్యేక దృష్టి సారించామని, సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో భాగంగా 36 స్టేషన్లలో 2.2 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయగా, డివిజన్?లో 2,759 మెట్రిక్ టన్నుల కార్బన్ ఉద్గారాల తగ్గించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు గణనీయంగా తోడ్పడినట్లు పేర్కొన్నారు. గుంతకల్లు డివిజన్ అధికారులు,సిబ్బంది సమిష్టి కృషితో భవిష్యత్తులో డివిజన్ మరింత అభివృద్ధికి దోహద పడుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏడిఆర్ ఎం సుధాకర్, సెక్యూరిటీ కమాండెంట్ ఆకాశ్ కుమార్ జైస్వాల్, అధికారులు, అనధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగమా నువ్వు ఎక్కడ?

**రాజ్యాంగాన్ని అమలు చేయాల్సిన అధికారుల నిర్లక్ష్యం సచివాలయంలో జరగని జాతీయ పతాకం ఆవిష్కరణ**

పెద్దవడుగూరు మేజర్ న్యూస్: మండల పరిధిలోని క్రిష్టిపాడు గ్రామ సచివాలయం 2 లో గణతంత్ర దినోత్సవశీ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించలేదు సచివాలయంలో హాజరు కాలేదు పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా వేడుకలను సిబ్బంది అందరూ సచివాలయం ఒకటి వద్ద హాజరై అక్కడ నిర్వహించుకున్నామని అందుకే అక్కడ నిర్వహించలేదని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయం అయినప్పటికీ ఇక్కడ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించలేదంటే ఇక్కడి అధికారులకు వీరిని పర్యవేక్షించే ఉన్నతాధికారులు ఎటువంటి నిబద్ధతతో ఉన్నారో జిల్లాస్థాయి అధికారులు గమనించాలని ఇటువంటి అధికారులు గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించకపోతే వీరు ఏ విధంగా రాజ్యాంగాన్ని పరిరక్షిస్తారని ప్రజలు అనుకుంటున్నారు. ఈ విషయంలో ఎంపీడీవో బారెన్ సాహెబ్ వివరణ కోరగా ఆయన మీతో సచివాలయ పంచాయతీ సెక్రెటరీ మాట్లాడతాడని సున్నితంగా తప్పించుకున్నారు పర్యవేక్షించాల్సిన అధికారి ఉద్యోగులను దండించాల్సింది పోయి వారితో మాట్లాడమని ఉద్యోగులకు సూచించడం ఏమిటో ఈయన అభిమతం ఏమిటో ఈయనపై అధికారులు గమనించాలి.



## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసపత్రం అందుకున్న డాక్టర్ మధుసూదన్

కదిరి, మేజర్ న్యూస్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి నందు నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో పుట్టపర్తి డిసిహెచ్ఎస్ డాక్టర్ మధు సూదన్ ఉత్తమ సేవలు అందించడంపై జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. డాక్టర్ మధుసూదన్ ప్రశంసా పత్రం అందు కోవడం పై వైద్యులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలియజేశారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయం సంస్థల్లోనూ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఆయాశాఖల అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద సీఐ శ్రీనివాసులు, ఎస్సై సతీష్, తహ సీల్దార్ కార్యాలయంలో మనోజ్ కుమార్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో గజ్జల శ్రీనివాసులు, ఎర్రవంకపల్లిలో మండల డిప్యూటీ ఎంపీడీవో హాజీవలి, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓవేమ నారాయణ, సురేష్ బాబులు, కుటాలపల్లిలో ప్రధానోపాధ్యాయుడు చాంప్లా నాయక్, కస్తూ రిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఎస్ఓ లక్ష్మి, గృహ నిర్మాణశాఖ కార్యాలయం వద్ద ప్రవీణ్, వ్యవ సాయశాఖ కార్యా లయం వద్ద భాస్కర్ రాధాబాయి, కొత్త బాలాజీ పాఠశాలలో డైరెక్టర్ చంద్రకళ, పాత బాలాజీ పాఠశాలల్లో వెంకట రెడ్డి స్వర్ణలత, బొగ్గలపల్లి నాగేంద్ర కుమార్, తదితర ప్రాం తాలలో జాతీయ జెండాను ఆవిష్క రించారు. అనంతరం ఆటల పోటీల్లో గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.



## జిల్లా కలెక్టర్‌చే ప్రశంసాపత్రం అందుకున్న డిప్యూటీ డిఎంహెచ్ఓ

కదిరి , మేజర్ న్యూస్ : భారత గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఉత్తమసేవలు అందించిన డిప్యూటీ డిఎంఎల్ డాక్టర్ నాగేంద్ర నాయక్ కు శ్రీ సత్య సాయిజిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్, డిఎంఅండ్ హెచ్ ఓ పైరోజాబేగం చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందు కోవడం జరిగింది. ఈ ఏడాదిలో డిప్యూటీ డిఎంహెచ్వో నాగేంద్ర నాయక్ అందించిన సేవలకు గాను ప్రశంసా పత్రం అందు కోవడం జరిగింది. ప్రశంసా పత్రం అందుకున్న డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ నాగేంద్ర నాయక్ కు సిబ్బంది, వైద్యాధి కారులు అభినందన లు తెలియజేశారు.



## జిల్లా కలెక్టర్‌చే ప్రశంస పత్రం అందుకున్న హెల్త్ అసిస్టెంట్ ముస్తఫా

కదిరి, మేజర్ న్యూస్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం పుట్టపర్తి నందు నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ చేతుల మీదుగా నల్లచెరువు ప్రాథమిక ఆసుపత్రి హెల్త్ అసిస్టెంట్ ముస్తఫావలి ప్రశంసాపత్రం అందుకోవడం జరిగింది. ప్రాథమిక ఆసుపత్రి పరిధిలో ఉత్తమసేవలు అందించినందుకు గాను కలెక్టర్ ఆయన సేవలను ప్రశంసిస్తూ ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగానే డిఎంహెచ్వో పైరోజాబేగం సైతం అభినందనలు తెలియజేశారు. ప్రశంసా పత్రం అందుకున్న ముస్తఫాలెని నల్లచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, వైద్యులు అభినందనలు తెలియజేశారు.



# వినీలాకాశంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**- ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం పట్టణంలో 77 వ గణతంత్ర దినోత్సవ సంబరాలు అంబరాన్నంటగా, మువ్వన్నెల జెండా వినీలా కాంశంలో రెపరెపలాడింది. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ప్రైవేటు కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు సోమవారం ఉదయం 7.45 గంటల నుండి 9.30 గంటల లోపు త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం గావించారు.



జెండాను ఆవిష్కరించి గౌరవవందనం చేస్తున్న ఇంచార్జి జడ్జి భాను



త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న అర్బన్ సీఐ జయానాయక్



జెండాకు గౌరవవందనం చేస్తున్న డీటీ శ్యాంరాయ్

**మున్సిఫ్ మెజిస్ట్రేటు కోర్టులో :** గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో న్యాయవాదులు, పోలీసులతో కలిసి కళ్యాణదుర్గం జడ్జి భాను జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సాధించడం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలర్పించారని గుర్తు చేశారు. 1950 జనవరి 26వ తేదీన రాజ్యాంగం అమలు చేశారన్నారు. ఈ వేడుకల్లో న్యాయవాదులు, పోలీసులు పాల్గొన్నారు.

**పలు కార్యాలయాల్లో:** స్థానిక పోలీస్ స్టేషన్లో అర్బన్ సీఐ జయానాయక్ త్రివర్ణపతాకాన్ని ఎగురవేసి పోలీసుల, పాఠశాలల విద్యార్థులతో కలిసి గౌరవ వందనం గావించారు. తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటి తహసీల్దార్ రతన్ శ్యాంరాయ్ మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి పోలీసులతో కలిసి గౌరవవందనం గావించారు. వ్యవసాయ మార్కెట్ లో కమిటీ చేర్మెన్ ఉండాల హనుమంత రెడ్డితో కలిసి కార్యదర్శి శ్రీనివాసులు జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవవందనం గావించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సివల్ చేర్ పర్సన్ పోరాళు శిల్ప, వైస్ చేర్మెన్ శ్రీనివాస్ యాదవ్, మాజీ మున్సిపల్ చేర్మెన్ గౌని ఉపేంద్ర రెడ్డి సిబ్బందితో కలిసి మున్సిపల్‌కమీషనర్ దివాకర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే ఐసీడీఎస్ కార్యాలయం, వ్యవసాయ కార్యాలయం, పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బీ, ఆర్ డబ్ల్యుఎస్, సబ్రిజ్ట్రార్ కార్యాలయం, ఉద్యాన వనకార్యాలయం, వెటర్నరీ ఆసుపత్రి, విద్యుత్ కార్యాలయం, జలవనరుల శాఖ, ఎక్సైజ్ కార్యాలయం, ప్రభుత్వాసుపత్రి, ఆర్టీసి డిపో, వెలుగు కార్యాలయం, గ్రామ, వార్డు సచివాలయాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల అధికారులు మరియు సూర్యసేవాసమితి, పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు దేశనాయకులైన గాంధి, నెహ్రూ చిత్రపటాలతో పాటు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



మువ్వన్నెల జెండాకు వందనం చేస్తున్న మున్సివల్ చేర్పర్సన్, కమీషనర్

# శోభాయమానంగా సేవాలాల్‌మహరాజ్ శాంతి సద్భావన రథయాత్ర

**సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు నిధులు ఇవ్వాలి..**
**ఏఐబిఎస్?ఎస్? రాష్ట్ర అధ్యక్షులు బి.చక్రి నాయక్**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** బంజారాల ఆరాధ్యదైవం సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆల్? ఇండియా బంజారా సేవా సంఘ (ఏఐబిఎస్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన మాతాజగదాంబ, సంత్‌శ్రీసవాలాల్ మహరాజ్ శాంతిసద్భావన రథయాత్ర శోభాయమానంగా జరిగింది. ఫిబ్రవరి 13, 14,15 తేదిల్లో సేవాగడ్ నందు సంత్? శ్రీసేవాలాల్? మహారాజ్? జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని సోమవారం ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో సేవాలాల్ శాంతిసద్భావన రథయాత్ర నిర్వహించారు. తొలుత ఆర్ట్స్? కళాశాల ఎగ్జిబిషన్? మైదానంలో మాతాజగదాంబ అమ్మవారు, సంత్? శ్రీసేవాలాల్? మహారాజ్? చిత్రపటాలకు పూల మాలలు, భోగ్ భండార్ నిర్వహించారు. అనంతరం శాంతిసద్భావన రథయాత్ర నిర్వహించారు. ఏఐబిఎస్?ఎస్? రాష్ట్ర అధ్యక్షులు బి.చక్రి నాయక్? నేతృత్వంలో జిల్లా అద్యక్షులు ఎస్.బాలాజీ నాయక్? అధ్యక్షతన నిర్వహించిన రథయాత్రకు సంత్‌శ్రీసేవాలాల్ మహారాజ్, మాతాజగదాంబ దేవాలయాలు సేవాగడ్? ధర్మాధికారి మాన్యశ్రీ శ్రీమహారాజ్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి రథయాత్రను ప్రారంభించారు. ఆర్ట్స్? కళాశాల నుంచి టవర్?క్లాక్? సర్కిల్?, సప్తగిరి సర్కిల్?, విద్యుత్? నగర్? సర్కిల్?, ఆదర్శ్? నగర్? మారెమ్మ దేవాలయం చేరుకుంది. అక్కడ పూజలు నిర్వహించి నాయక్? నగర్?లోని మారెమ్మ తల్లి దేవాలయంలో పూజలు చేసి రథయాత్ర ముగిసింది. అంతకు మునుపు ఫిబ్రవరి 13, 14, 15 తేదిల్లో సేవాగడ్?లో నిర్వహిస్తున్న సంత్‌శ్రీ సేవాలాల్?మహారాజ్?జయంతి ఉత్సవాల పోస్టర్?లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐబిఎస్?ఎస్? రాష్ట్ర అధ్యక్షులు బి.చక్రినాయక్? మాట్లాడుతూ.. బంజారాల ఆరాధ్యదైవం సంత్?శ్రీసేవాలాల్? మహరాజ్? జయంతి ఉత్సవాలకు ఆహ్వానం పలుకుతూ దేశం, రాష్ట్రం నలమూలల నుంచి బంజారాలంతా రథయాత్రకు హాజరై జయప్రదం చేయడం సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలోనైనా టిటిడి బోర్డ్? సభ్యులుగా బంజారాలకు అవకాశం కల్పించారని, కూటమి ప్రభుత్వంలో బంజారాలను పూర్తిగా పక్కన పెట్టినట్లు కనిపించడం బాధిస్తోందన్నారు. ధర్మాధికారి మాన్యశ్రీ మహరాజ్? మాట్లాడుతూ.. సేవాలాల్? మహరాజ్? ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఏఐబిఎస్?ఎస్? జిల్లా అధ్యక్షులు ఎస్.బాలాజీ నాయక్ మాట్లాడుతూ శాంతి సద్భావన రథయాత్ర ప్రతి ఏడాది నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోందని, సేవాలాల్? జయంతి ఉత్సవాలను నాంది పలుకుతూ.. అందరిని ఆహ్వానించడంతో పాటు సమాజంలో శాంతి కలగాలని మాతాజగదాంబ, సేవాలాల్? మహరాజ్?ను కొలుస్తామన్నారు. ఏఐబిఎస్?ఎస్? రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జఠావత్? రాంబాబు మాట్లాడుతూ బంజారాల సమస్యలు పరిష్కరించకపోతే లక్ష మందితో చలో విజయవాడ నిర్వహిస్తామన్నారు. బంజారాల పట్ల ప్రభుత్వాలు చూసి హక్కులు అమలు చేయాలన్నారు. ఏఐబిఎస్?ఎస్? యూత్? వింగ్? రాష్ట్ర అధ్యక్షులు విష్ణుచౌహాన్? నాయక్?, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్ర నాయక్? మాట్లాడుతూ బంజారాలు ఐక్యమత్యం చాటుతూ నిర్వహించిన శాంతిసద్భావన రథయాత్ర బంజారాలకు ఆదర్శనీయంగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో సేవాగడ్? ట్రస్ట్? ప్రధాన కార్యదర్శి, మాజీ టిటిడి బోర్డ్? సభ్యులు సి.అశ్వర్ధనాయక్?, సేవాగడ్? ట్రస్ట్? ఉపాధ్యక్షులు ఎస్?కె.కేశవనాయక్?, రాష్ట్ర వర్కింగ్? ప్రెసిడెంట్? రవీంద్ర నాయక్?, కోశాధికారి బాలాజీ నాయక్?, ట్రస్టీలు రంగ్లా నాయక్?, రంగా నాయక్?, ఏఐబిఎస్?ఎస్? రాష్ట్ర కోశాధికారి కె.శ్రీరాములు నాయక్?, రాష్ట్ర జాయింట్? సెక్రటరీ గోపాల్?, జిల్లా కోశాధికారి నారాయణ నాయక్?, రాష్ట్ర మహిళా అద్యక్షురాలు సుగుణబాయి, శివమణి బాయి తదితరులు పాల్గొన్నారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో ఘనంగా రిపబ్లిక్ దినోత్సవం



**అనంతపురం, మేజర్ న్యూస్** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో 77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ద్వారా భారత రాజ్యాంగం రచింపబడిందని ఈ రాజ్యాంగం ద్వారా భారత దేశంలో ప్రతి పౌరుడు సమాన హక్కులను కలిగి స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవించేలా అవకాశం దక్కిందని తెలిపారు ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న వైద్య సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందించిన వారిని గుర్తించి శాఖ తరపున ప్రశంస ప్రశంసాపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్రావు, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ జయలక్ష్మి, డాక్టర్ గంగాధర్ రెడ్డి,మలేరియా అధికారి ఓబులు, డెమో నాగరాజు, డిప్యూటీ డెమో లక్ష్మీనారాయణ, డిప్యూటీహెచ్ఈఓ గంగాధర్, ఎస్ ఓ మహమ్మద్ రఫీ, పీఎంఓ నాగన్న, ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశంసపత్రం అందుకున్న డీఎంహెచ్ఓ డాక్టర్ ఈ బి దేవి



77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గారి చేత ఉత్తమ జిల్లా అధికారిగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బీ దేవి ప్రశంస పత్రం అందుకున్నారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖలో పని చేసే కొందరి ఉద్యోగులకు వారు అందించిన ఉత్తమ సేవలను గుర్తించి జిల్లా కలెక్టర్ ప్రశంసాపత్రాలను అందించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే సిబ్బంది జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి ని, కలెక్టర్ చేత ఉత్తమ సేవా ప్రశంసా పత్రాలను అందుకున్న సిబ్బందిని అభినందించారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :భారతదేశ 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నియోజకవర్గ కార్యాలయంలో సిపిఐ సహాయ కార్యదర్శి వాసీన గౌస్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గోవిందు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్రస్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. భారతదేశ రాజ్యాంగాన్ని కాపాడాల్సిన అవసరం ప్రతి వ్యక్తికి ఉందని, దేశంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం తూట్లు పొడిచి తమ సొంత రాజ్యాంగాన్ని ఆర్ఎస్ఎస్ పొందుపరిచే రాజ్యాంగాన్ని దేశంలో అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా గణతంత్ర దినోత్సవం వేడుకలలో భాగంగా భారతదేశ రాజ్యాంగం పీఠిక, ప్రతిజ్ఞ పార్టీ కార్యకర్తలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలి సంగం జిల్లా అధ్యక్షులు మహేష్, సీపీఐ రూరర్ సహాయ కార్యదర్శి రామాంజనేయులు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు మురళి కృష్ణ, ఏఐటీయూసీ మండల అధ్యక్ష, కార్యదర్శి లు సురేష్, ఈశ్వరయ్య, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శిరాజ కుల్లాయప్ప తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# షిరిడి సాయి విద్యానికేతన్‌లో మిన్నంటిన గణతంత్ర వేడుకలు

-దేశభక్తిని చాటిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు
- విజేతలకు బహుమతుల ప్రధానం
-ఉపాధ్యాయుల అభినందించిన ప్రిన్సిపల్ ముత్యాలప్ప



**రామగిరి, మేజర్ న్యూస్:** రామగిరి మండల కేంద్రంలోని షిరిడి సాయి విద్యానికేతన్?లో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. పాఠశాల ప్రాంగణాన్ని త్రివర్ణ పతాకాలతో, పూలతో సుందరంగా అలంకరించారు. తొలుత భారత మాతతో పాటు, దేశ నాయకుల చిత్రపటాలకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**రాజ్యాంగ గొప్పతనాన్ని వివరించిన అధినేత:** ఈ సందర్భంగా పాఠశాల అధినేత ముత్యాలప్ప మాట్లాడుతూ.. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును పురస్కరించుకుని మనం గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని విద్యార్థులకు వివరించారు. నాటి నుండి భారతదేశం సంపూర్ణ స్వపరిపాలన దిశగా అడుగులు వేసిందని, విద్యార్థులు రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు.

**ఆకట్టుకున్న ప్రదర్శనలు:**
వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గేయాలు, నృత్యాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారులు భారత స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో అలరించారు. అనంతరం, గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన క్రీడల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

**ఉపాధ్యాయులకు అభినందనలు:**
విద్యార్థులను క్రమశిక్షణతో తీర్చిదిద్దుతూ, పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని ముత్యాలప్ప ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంధ్య, సుకన్య, రమీజా, శాంతి, ప్రశాంతి, లక్ష్మీదేవి, అనురాధ, దివ్యభారతి, అనిత, ముబీనా, అనిత జైన్, మేరీ, భవానిలతో పాటు విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న పరిగి తహసీల్దార్



పరిగి మేజర్ న్యూస్ : ప్రజాసేవలో ముందుంటూ ఉత్తమ తహసిల్దార్ గా గుర్తింపు పొందిన పరిగి తాహసిల్దార్ హసీనా సుల్తానా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ చేతులు మీదుగా జనవరి26 సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అవార్డు అందుకున్నారు. మండలంలో చేసిన సేవలను, సమస్యలను చాకచక్యంగా పరిష్కరిస్తూ ముందుకు వెళ్ళింది. దీంతో గుర్తించిన అధికారులు ఉత్తమ తాసిల్దార్ గా అవార్డును కలెక్టర్ చేతులు మీదుగా అందించారు. దీంతో ఆమె తోటి ఉద్యోగస్తులతో పాటు మండల ప్రజలు కూడా అభినందనలు తెలిపారు.

## అరుణ జ్యోతి పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని శ్రీ అరుణ జ్యోతి పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం వైభవంగా జరిగాయి. జనవరి 26, 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా లయన్స్ క్లబ్ మహిళా ప్రెసిడెంట్ శ్రీమతి చెక్క పద్మజా, రీజినల్ చైర్మన్ డాక్టర్ చీఎ రేణుక, డిస్టిక్ ఫస్ట్ లేడీ శ్రీమతి ఇల్లూరి అరుణ, లయన్స్ క్లబ్ ట్రెజరర్ శ్రీమతి కల్లమడి దీపిక, ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ వేడుకలు శ్రీ అరుణ జ్యోతి పాఠశాల యందు లైన్స్ క్లబ్ సభ్యులు పైన తెలిపిన వారు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం ఈ పాఠశాల యందు సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించి విద్యార్థులను దీవించినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆర్ రామకృష్ణారెడ్డి, పాఠశాల అధ్యక్షులు మల్లేశ్వరి, పాఠశాల కోఆర్డినేటర్ దర్గా మనోహర్, హసీనా, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



## దర్గాలో మాజీ యంపిపి ప్రత్యేక పూజలు



గోరంట్ల, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వానవోలు గ్రామంలో ఉన్న హజరత్ సయ్యద్ బాబా దర్గాలో జరిగిన ప్రత్యేక పూజలలో మాజీ యంపిపి నిమ్మల విద్యాధరణి పాల్గొన్నారు. దర్గా వారి ఆహ్వానం మేరకు ఆమె ఉరుసు గంధం కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులతో కలసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గా ముజావర్ మహమ్మద్ రఫీ విద్యా ధరణిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వానవోలు మాజీ సర్పంచ్ ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు కేశవరెడ్డి, వేణు గోపాల్, టిడిపి పంచాయతీ అధ్యక్షుడు ధనుంజయ, సీనియర్ నాయకుడు రంగనాథం, రంగ్లా నాయక్, రవి, వృషభ దేవుడు, దేవాంగం నరేష్, చాంద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



గోరంట్ల, మేజర్ న్యూస్ : రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా మండల పరిధిలోని కొండాపురం రాగ మేకల పల్లి ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. రెడ్డి చెరువు కట్ట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కుమార్ నరేష్ రాగమేకలపల్లి సూర్యనారాయణ సహకారంతో గౌను వారి పల్లి సింగిల్ విండో అధ్యక్షులు వై రవిమోహన్ చేతుల మీదుగా విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షులు వేణుగోపాల్, డీలర్ శేఖర ఫీల్డ్ అసిస్టెంట్ కుమార్, చలమయ్యగారిపల్లి సురేష్ రెడ్డి, చెరువు కట్ట నరేష్ కుమార్, సూర్యనారాయణ, నరసింహులు, మల్లెల నరేష్, రాంపురం శ్రీనివాసులు మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఉషోదయ పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవం



ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్: శ్రీ ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ప్రెసిడెంట్ పోలా ప్రభాకర్ జెండా ఎగుర వేసి జెండా వందనం చేసారు. ఈ వేడుకల్లో పాఠశాల కరస్పాండెంట్ చాంద్ బాషా పాఠశాల హెడ్ మాస్టర్ పి. నాగభూషణం అకాడమిక్ ఇంచార్జ్ బినోయ్ ఫ్రాన్సిస్,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగిగింది. అంతకుమునుపు విద్యార్థిని విద్యార్థులకు వక్రుత్వపు పోటీలు, వివిధ క్రీడా పోటీలు నిర్వహించి మొదటి రెండు మూడు బహుమతులను అందజేశారు. దేశభక్తి గీతాలతో పిల్లలు అలరించారు.

## విద్యార్థులు దేశభక్తితో ముందుకు సాగాలి.

- రిషి విద్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.
- పాఠశాల డీన్ భాస్కర్ రెడ్డి, సి ఏ ఓ రవీంద్ర.



**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్:** రిషి విద్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని దేశభక్తి వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.
డీన్ భాస్కర్ రెడ్డి భారత రాజ్యాంగ ప్రాముఖ్యత, దేశ ఐక్యత, పౌరుల బాధ్యతలపై విలువైన సందేశాలను అందించారు.సి ఏ ఓ రవీంద్ర మాట్లాడుతూ."గణతంత్ర దినోత్సవం మనకు స్వేచ్ఛ విలువలను, రాజ్యాంగ శక్తిని గుర్తు చేసే పవిత్రమైన రోజు. విద్యార్థులు క్రమశిక్షణతో, దేశభక్తితో ముందుకు సాగి, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలి. ప్రిన్సిపల్ కరణ్ స్వరూప సింగ్ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలి" అని అన్నారు.వైస్ ప్రిన్సిపల్ కళ్యాణి విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించడంతో పాటు, దేశభక్తి నృత్యాలు, ప్రసంగాలతో కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించి దేశభక్తిని పెంపొందిశీచారనీ చెప్పారు. ఈ వేడుకలు అందరిలో జాతీయ గర్వాన్ని పెంపొందించాయి.
ఏ ఓ రంగా రెడ్డి అందరికీ రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థినివిద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.





## ధర్మవరంలో గణతంత్ర వేడుకలు

### జాతీయ పతాకావిష్కరణ చేసిన హరీష్ బాబు

శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ... 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా దేశం గణతంత్ర రాజ్యంగా అవతరించిందని, అదే రోజు గణతంత్ర దినోత్సవంగా మనం ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నామని తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ నాయకత్వంలో రూపుదిద్దుకున్న భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమమైనదిగా గుర్తింపు పొందిందని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన స్వేచ్ఛా సమరయోధుల ఆశయాలను నెరవేర్చుకోవాలంటే ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను కాపాడుతూ దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతోందని, రాష్ట్రంలోనూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా బీజేపీ నిరంతరం పనిచేస్తోందని హరీష్ బాబు తెలిపారు. 2019 నుంచి 2024 వరకు అనేక సమస్యలతో సతమతమవుతున్న ధర్మవరం ప్రజలకు, 2024 ఎన్నికల్లో సత్య కుమార్ యాదవ్ విజయం ఒక పెద్ద ఊరటగా మారిందని హరీష్ బాబు పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎక్కడా సిమెంట్ రోడ్లు వేయకపోయినా, సత్య కుమార్ యాదవ్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రోడ్ల నిర్మాణం, గుంతలు ఉన్న రోడ్లను గుంతలు లేని రోడ్లుగా మార్చడం జరిగిందని వివరించారు. 2019 నుంచి 2024 వరకు ధర్మవరం నియోజకవర్గంలో భూకబ్జాలు, అక్రమణలు, ?10 వడ్డీ వ్యాపారాలు, దౌర్జన్యాలు, దుర్మార్గాలు, తమన్న కాండలు చోటు చేసుకున్నాయని, కానీ సత్య కుమార్ యాదవ్ శాసనసభ్యుడిగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత గత 20 నెలలుగా అలాంటి అరాచకాలకు పూర్తిగా చెక్ పడిందని స్పష్టం చేశారు.

## ఉత్తమ కంప్యూటర్ గా ఆపరేటర్ నిర్మల

### కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం



కనేకల్లు, మేజర్ న్యూస్ : గ్రామీణ ఉపాధి హామీ జాతీయ పథకం పనిచేస్తున్న హనకనహాళ్ గ్రామానికి చెందిన బోయ నిర్మలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అనంతపురం జిల్లా, బెలుగుప్ప మండలం విబిజి రామ్ జీ పథకం లో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న కణేకల్ మండలం హనకనహాల్ గ్రామం బోయ నిర్మల సేవలను గుర్తించి విబిజి రామ్ జీ పథకం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉత్తమ కంప్యూటర్ ఆపరేటర్ అవార్డుకు విజేతగా నిలిచింది. ఈ అవార్డు ను అనంతపురం జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ కంప్యూటర్ ఆపరేటర్ విజేత అవార్డు అందుకున్నారు. అవార్డు అందుకున్న నిర్మలని అధికారులు ఆ గ్రామ ప్రజలు అభినందించారు.

## మండలంలో ఘనంగా గణతంత్ర వేడుకలు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కణేకల్లు మండల కేంద్రం తహశీల్దార్ కార్యాలయం లో తహసిల్దార్ బ్రహ్మయ్య గణతంత్ర దినోత్సవ సందర్భంగా జండా ఎగరవేసి, గణతంత్ర దినోత్సవ విశిష్టతను అందరికీ తెలియచేశారు. అలాగే మండల ప్రజాప్రతి కార్యాలయం పోలీస్ స్టేషన్ ప్రభుత్వ ఆసుపత్రి ఇండియన్ గ్యాస్ కార్యాలయం వివిధ కార్యాలయము నందు మూడు నెల జెండా రెపరెపలాడింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ విశ్వనాథ్ వీఆర్వో పవన్ కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, పోలీసు సిబ్బంది మరియు గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.

## త్యాగధనుల పోరాట ఫలితమే.. స్వతంత్ర భారతావని సాకారం

### పట్టణంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఆంగ్లేయుల కబంధహస్తాల నుంచి ఎందరో స్వతంత్ర సమరయోధులు తమ ప్రాణాలను అర్పించి స్వాతంత్ర భారతావనిని సాధించి పెట్టారని, మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పనిచేసే ముందుకు సాగాలని అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు, విశ్రాంత ఉపాధ్యాయులు తమన్న, ప్రెసిడెంట్ లేపాక్షి తెలిపారు. సోమవారం పట్టణంలోని నాలుగో వార్డు జోగప్ప వీధి అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన సంఘం గౌరవాధ్యక్షులు తమన్న జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు జాతీయ పతాకానికి వందనం సమర్పించారు. మహనీయులు మహాత్మా గాంధీ, చాచా నెహ్రూ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, భారతమాత చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు తమన్న మాట్లాడుతూ 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని గణతంత్ర వేడుకలు జరుపుకుంటున్నట్లు తెలిపారు. మహనీయుల ఆశయ సాధనే లక్ష్యంగా పనిచేయాలని, రాజ్యాంగ స్ఫూర్తికి, విలువలకు కట్టుబడి దేశ ప్రతిష్టను పెంచే బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం కార్యదర్శి రాజేష్, ఉప కార్యదర్శి తేజ, కమిటీ సభ్యులు కృష్ణ, అజిత్, మోహన్, మహేష్ బాబు, శశి, ఉపాధ్యాయులు సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐ ఎం ఎం బాషా కు ప్రశంస పత్రం



అనంతపురం, మేజర్ న్యూస్ : నగరానికి చెందిన సామాజిక కార్యకర్త ఐ ఎం ఎం భాష కు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ విష్ణు చరణ్, జిల్లా ఎస్పీ జగదీష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందించారు. నగరంలోని పోలీస్ పరేడ్ క్రీడా మైదానంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఆయన కు ప్రశంసా పత్రాన్ని అందించారు. కోవిడ్ సమయంలో ఆయన చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు.

## ఉత్తమ అవార్డు పొందిన తహశీల్దార్ బాలకిషన్



కంబదూర్, మేజర్ న్యూస్ : 77వ గణతంత్ర దినోత్సవం లో జిల్లా జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా కంబదూర్ తహసిల్దార్ బాలకిషన్ ఉత్తమ అవార్డు పొందారు. ఈ సందర్భంగా బాలకిషన్ మాట్లాడుతూ ఉన్నతాధికారులు సూచనల మేరకు అంకితభావంతో పనిచేసినందుకు జిల్లా జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు పొందడం సంతృప్తిని కలిగించిందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత సేవలు అందించి ఇలా ఎన్నో ఉత్తమ అవార్డులను ఉన్నతాధికారి చేతుల మీదుగా పొందుతానని తహసిల్దార్ బాలకిషన్ పేర్కొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న అధికారులకు అభినందనల వెల్లువ



నల్లమాడ, మేజర్ న్యూస్ : విధి నిర్వహణలో ప్రతిభ కనపరిచి ప్రజా సేవకు పునీతులైన అధికారులకు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా అధికారుల చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు అందుకోవడంతో వారికి మండలంలో నాయకులు అభినందనలు తెలియజేసి దుశ్శా లతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నే నల్లమాడ మండల తహసీల్దార్ మనోజ్ కుమార్ రెడ్డి, వీఆర్వో గంగాద్రిని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో పూల మాలలు వేసి ఇరువురిని దుశ్శాలులతో ఘనంగా సత్కరించిన వారిలో తెదేపా నాయకులు ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ బుట్టి నాగభూషణం నాయుడు, తెదేపా సత్య సాయి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కోట్ల దేశాయి మంజు నాథ్ రెడ్డి, యువ నాయకుడు సోను, నితీష్ కుమార్ నాయక్ శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో నిజాయితీ క్రమశిక్షణ ప్రజాసేవకు ఇది గుర్తింపు అని మరెన్నో ఉన్నత పదవులు ఉండి మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, ఆర్ ఐ తరుణ్ జగన్ మోహన్ రెడ్డి, లక్ష్మీ నారాయణ, గంగన్న, శారద. మల్లిక్ బాషా, విఆర్ఏ లు, లోకేష్. వీఆర్ఏలు బాబు, ఖాదర్ వలీ, సతీష్ మురళి, నారాయణమ్మ శ్రీనివాసులు, తదితర సిబ్బంది ఉన్నారు.

## ఉర్దూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు





కంబదూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రం నందు ఉన్న ఉర్దూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 77 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆ పాఠశాల హెచ్ఎం మోహన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం సమర్పించారు. వారు మాట్లాడుతూ ఎందరో మహనుభావులు ప్రాణ త్యాగ ఫలితమే నేడు భారతీయులుగా మనమందరం స్వేచ్ఛగా జీవిస్తున్నామని ఆయన అన్నారు. అనంతరం క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం అబ్దుల్ సలాం, ఆ పాఠశాల చైర్మన్ ఆజాద్, వైస్ చైర్మన్, షహుల్, ఆ పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు.

## అంగన్వాడి సెంటర్ పై ఎగరని జెండా



బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ : కనేకల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని దర్గా హోన్నూరు గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్ పై సోమవారం రిపబ్లిక్ డే జెండా ఎగర లేదు. ఉదయమే అన్ని శాఖ అధికారులు ప్రభుత్వ కార్యాలయపైన ప్రభుత్వ పాఠశాలల పైన, అంగన్వాడి కేంద్రాలపై జెండా ఎగరవేశారు. అయితే కొత్తపల్లి అంగనవాడి టీచర్ జెండా ఎందుకు ఎగరవేయలేదని పలువురు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. అంగన్వాడి కార్యకర్తపై ఏ చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

## నగరపాలక సంస్థ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..

### జాతీయ జెండా ఎగరవేసిన కమిషనర్ బాలస్వామి



అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా, కమిషనర్ బాలస్వామి నగరపాలక కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ముందుగా కమిషనర్, మేయర్,డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు మహాత్మా గాంధీ, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా భారత స్వాతంత్ర్య ఉద్యమానికి, రాజ్యాంగ రూపకల్పనకు వారు చేసిన అమూల్యమైన కృషిని కమిషనర్ బాలస్వామి గుర్తు చేశారు. గణతంత్ర దినోత్సవం పెరేడ్ లో శకటం ఏర్పాటు చేశారు. పేపర్, పేపర్-లెస్ (ఈ-ఆఫీస్) కార్యాలయాల మధ్య ప్రధాన తేడాలను తెలియజేస్తూ నగరపాలక సంస్థ శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## మహనీయుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

### లలిత కళా పరిషత్ కార్యదర్శి లాయర్ పద్మజ



అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : మహనీయుల త్యాగాలు వారి ఆశయాలు మనకు స్ఫూర్తిదాయకం అని వక్తలు పేర్కొన్నారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా లలిత కళాపరిషత్ నందు జాతీయ పతాక ఆవిష్కరణ ను పరిషత్ కార్యదర్శి పద్మజ చేశారు. ఈ సందర్భంగా ఆమె గణతంత్ర దినోత్సవ యొక్క విశిష్టతను వివరించారు. గణతంత్ర దినోత్సవం ద్వారా మన హక్కులను ఎలా కాపాడుకోవాలా అనేది మనకు రాజ్యాంగం సూచిస్తుంది అన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ యొక్క ఆశయాలను మనం స్ఫూర్తిగా తీసుకొని నడవాలని అన్నారు కార్యక్రమంలో కళాకారులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడు షేక్షావలికి న్యాయం జరిగే వరకు రిలే నిరాహార దీక్ష ఆగదు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : గార్లదిన్నె మండలం పెనకచెర్ల గ్రామానికి చెందిన దివ్యాంగుడు షేక్షావలి భూమి విషయంలో కోర్టు తీర్పును అమలు చేయకుండా, కబ్జాదారులకు కొమ్ముకాస్తున్న అధికారుల తీరును నిరసిస్తూ జైభీమ్ రావ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్ష సోమవారం కొనసాగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు రామప్ప నాయక్ ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చిన కోర్టు తీర్పు షేక్షావలికి అనుకూలంగా ఉన్నా, గార్లదిన్నె ఎం.ఆర్.ఓ కబ్జాదారులకు వత్తాసు పలుకుతూ బాధితుడికి అన్యాయం చేస్తున్నారన్నారు. గణతంత్ర వేడుకల్లో జెండా ఎగురవేసే అధికారులు, రాజ్యాంగం ఇచ్చిన తీర్పులను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ , ఎస్పీ మౌనం వహించడం వల్ల కబ్జాదారులు మరింత రెచ్చిపోతున్నారు. ఏసీ గదుల్లోంచి బయటకు వచ్చి బాధితుడి కన్నీరు తుడవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. బాధితుడికి 48 గంటల లోపు భూమి అప్పగిస్తున్నట్లు లిఖితపూర్వక హామీ ఇవ్వాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ రిలే నిరాహార దీక్షలో జైభీమ్ రావ్ భారత్ పార్టీ జిల్లా కోకన్వీనర్ నారాయణ, పార్టీ నాయకులు నాయకురాలు, వివిధ ప్రజా సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతో మైనార్టీ మహిళ మెహతాజ్‌కు న్యాయం

### ఇటీవల తన హోటల్ తొలగించారంటూ మెహతాజ్ ఆత్మహత్యాయత్నం

**డీసీఎంఎస్ అధికారులతో మాట్లాడి స్థలం కేటాయించేలా చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి**

**హోటల్ నిర్వహణకు స్థలం, లక్ష రూపాయల ఆర్థిక సాయం**



అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో ఇటీవల ఆత్మహత్యాయత్నం చేసిన మైనార్టీ మహిళ గానుగ మెహతాజ్ కి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చొరవతో న్యాయం జరిగింది. ఆమె గత కొన్నేళ్లుగా కమలానగర్ లోని డీసీఎంఎస్ కార్యాలయం వద్ద హోటల్ నిర్వహిస్తుండే వారు. అయితే ఆ హోటల్ ను తొలగించారని.. ఆస్తులన్నీ మరొకరికి ఇస్తున్నారంటూ ఆమె కొద్ది రోజుల క్రితం ఆత్మహత్యాయత్నం చేసింది. ప్రస్తుతం ఆమె ఆరోగ్యంగా ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేకంగా చొరవ తీసుకుని.. డీసీఎంఎస్ అధికారులతో మాట్లాడారు. దీంతో అధికారులు హోటల్ వద్ద స్థలాన్ని పరిశీలించి.. ఆమెకు కొంత స్థలాన్ని కేటాయించారు. ఇందుకు సంబంధించిన అనుమతుల్ని పోలీసులతో కలిసికి ఆమెకు అందజేశారు. గతంలో తన బంకు డేమేజ్ అవ్వడంతో నష్టపరిహారంగా లక్ష రూపాయలను ప్రత్యర్థుల నుంచి కట్టించారు. ఇక పై ఆమెకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని వారు స్పష్టం చేశారు. తనకు కష్ట సమయంలో ఎమ్మెల్యే అండగా నిలిచారని ఇందుకు ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మెహతాజ్ తెలిపారు.

## సాయి విజ్ఞాన్ పాఠశాలలో గణతంత్ర వేడుకలు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం 3వ రోడ్డు సాయి విజ్ఞాన్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ప్రతి ఏడాది జనవరి 26 గణతంత్ర వేడుకలు జరుపుకున్నట్లే ఈ ఏడాది కూడా మరింత కొత్తదనంతో పాఠశాలలో వ్యాసరచన,డ్రాయింగ్,ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎం.పి. శ్రీనివాసులు, సి. కరుణా కర్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యా యులు జి. లావణ్య రామ్ జెండా ఎదురవేశారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత ఘనంగా దేశభక్తి వాతావరణంలో నిర్వహించబడ్డాయి. తహశీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్, ప్రజా గ్రంథాలయం, జూనియర్ కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, మార్కెట్ యార్డు, వ్యవసాయ, వెలుగు కార్యాలయం, అన్ని అంగన్వాడి కేంద్రాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్క రించి జాతీయ గీతం ఆలపించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ భూక్య చంద్రకళ మాట్లాడుతూ స్వాతంత్ర్యం సాధనకోసం అనేక మంది సమరయోధులు చేసిన త్యాగాలను స్మరించుకునే పవిత్ర దినమే గణతంత్ర దినోత్సవం. వారి త్యాగఫలితమే మనకు లభించిన రాజ్యాంగ పరిపాలనన్నారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాఠశాల ప్రాంగణాలు త్రివర్ణ పతాకాలతో, అలంకరణలతో కళకళలాడాయి. పలు చోట్ల ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవం దేశభక్తి జ్వాలలను రగిలిస్తూ, ఐక్యతా సందేశాన్ని చాటింది.

## ఎమ్మార్పీఎస్ బలోపేతమే లక్ష్యంగా నూతన కమిటీల ఏర్పాటు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : పద్మశ్రీ, మందకృష్ణ మాదిగ నేతృత్వంలోని ఎమ్మార్పీఎస్ బలోపేతమే లక్ష్యంగా నూతన కమిటీల ఏర్పాటే లక్ష్యంగా నూతన కమిటీల ఎన్నిక జరుగుతుంది. సోమవారం నగరంలోని ఎమ్మార్పీఎస్ రాణి నగర్ నిర్మాణ కమిటీను మాదిగ యువసేన జిల్లా అధ్యక్షులు బాణాసి శీను, ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్ర ఆధ్వర్యంలో , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఏం పెద్దిరాజు, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి నాగభూషణ్ సమక్షంలో ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ రాణి నగర్ అనంతపురం టౌన్ అధ్యక్షులుగా సాకే నాగర్జున, కమిటీ సభ్యులుగా ఓం ప్రకాష్, గణేష్, విష్ణు, ఆది, రఘు లను ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ బలోపేతమే లక్ష్యంగా.. పని చేస్తామని నూతన కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష అట్టలు వితరణ



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గ్రోమోర్ ఎరువుల దుకాణం ఏజెంట్ల ఆధ్వర్యంలో సోమవారం పాఠశాల విద్యార్థులకు పరీక్ష అట్టలు జామెంట్రీ, బాక్సులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఉపాధ్యాయులు ముంతాజ్ అలీ, తాహీర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన బాబా షర్ఫోద్దీన్ ఔలియా ఉరుసు

### ఆకట్టుకున్న గంధం ఊరేగింపు



తలుపుల, మేజర్ న్యూస్: తలుపుల మండల కేంద్రంలోని కుమ్మరపేటలో వెలిసిన బాబా షర్ఫుద్దీన్ ఔలియా ఉరుసు ఆదివారం రాత్రి ప్రారంభ మయ్యాయి.ప్రతి ఏడాది మొదటి నెలలో 25, 26, 27 తేదీలలో ఉరుసు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే మొదటి రోజు మొగిలి అప్పన్నశెట్టి ఇంటి నుండి గంధం గ్రామ ప్రధాన రహదారి గుండా స్వామివారి వద్దకు చేరుకొని కడప పెద్ద దర్గా పీఠాధిపతి చేతుల మీదుగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నేడు నూతనకాలువ నుండి గంధం వస్తుందని నిర్వాహకులు తెలిపారు. భక్తులందరూ ఉరుసు ఉత్సవాలలో పాల్గొనడం తెలిపారు. కదిరి రూరల్ సీఐ నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్సై చెన్నయ్య పోలీస్ సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా గట్టి బందోబస్ నిర్వహించారు.








# ఘనంగా గణతంత్ర వేడుకలు...

### ఆకట్టుకున్న, పోలీస్ డాగ్ షో విన్యాసాలు....పోలీస్ శాఖ స్టాల్,

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ : సోమవారం స్థానిక పరేడ్ మైదానంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు హాజరైన జిల్లా కలెక్టర్ ఎం శ్యాంప్రసాద్ ఐఏఎస్ ,జిల్లా ఎస్పీ ఎస్ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ ఆకట్టుకున్న పోలీస్ డాగ్ షో విన్యాసాలు..

77, గణతంత్ర దినోత్సవ వేడుకలలో పోలీస్ డాగ్ స్క్వాడ్ విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి.. తొలత శ్రీ సత్య సాయి జిల్లా పోలీస్ శాఖ తరపున డాగ్ (తార) జిల్లా కలెక్టర్ గారికి బోకె ఇవ్వడం జరిగింది. అనంతరం ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్ఐ మహేష్ ఆధ్వర్యంలో , హ్యాండర్స్ , చిన్నప్ప నాయక్, శివశంకర, సుధీర్ ,సాయి కేశవ, హరినాథ్ లు , పోలీస్ జాగిలాలు డైన , రాఖి, విక్రమ్, తార నేర పరిశోధన ,మందు పాత్రను గుర్తించడం, నేరం చేసిన వారిని పసిగట్టడం ,రింగ్ లో జంప్ చేయడం వంటి విన్యాసాలు ఎంతో ఆకట్టుకున్నాయి. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పరేడ్ మైదానంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్టాల్ ను ఏర్పాటు చేశారు. అందులో ,సైబర్ మోసాలు, ఫింగర్ ప్రింట్, నేర పరిశోధన వంటి పరికరాలను ఏర్పాటు వాటి గురించి తెలియజేశారు . అల్లర్లు లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తినప్పుడు వాటిని అదుపు చేసే వజ్ర వాహనం, ప్రదర్శన రూపంలో చూపించారు.

పోలీస్ శాఖలో విధులలో విశిష్ట సేవలు ప్రతిభ కనపరిచిన అధికారులు ,పోలీస్ సిబ్బందికి డిజిపి కమాండేషన్ పథకాలు,ఉత్తమ సేవ మరియు ,సేవ పథకాలతో పాటు, ప్రశంస పత్రాలు అందజేశారు. పెరేడ్ కమాండర్ ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో అద్భుతంగా పెరేడ్ నిర్వహించిన సాయుధ బలగాలు హోంగార్డ్ ఎన్సిసి , విద్యార్థులు ,బ్యాండ్ మరియు సిబ్బందిని, కలెక్టర్, జిల్లా ఎస్పీ అభినందించారు.
















## టిడిపి కార్యాలయంలో గణతంత్ర వేడుకలు..

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరింత ముందుకెళు తోందని అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పూల నాగరాజు తెలిపారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. టిడిపి సీనియర్ నాయకులు సరిపూటి సూర్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అర్షదుల్లా, డి ఆర్ సి మెంబెర్ కురుబ నారాయణ స్వామి, జిల్లా టిడిపి కమిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అహుడ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయంలో భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇన్చార్జి జిల్లా కలెక్టర్ విష్ణు చరణ్, అహుడ చైర్మన్ టి సి వరుణ్ హాజరై జెండా ఎగురవేశారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



## ఘనంగా గణతంత్ర వేడుకలు

అనంతపురం మేజర్ న్యూస్ : గోరంట్ల పట్టణంలో ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ విభాగం ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర వేడుకలు సోమవారం హెచ్ పి పెట్రోల్ బంక్ మైదానంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి... గౌరవ వందనం చేశారు. స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో.. దేశ అభివృద్ధికి, సమైక్యతకు కృషి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆవోపా గౌరవ అధ్యక్షులు సుకుమార్ గుప్తా, అధ్యక్షులు శబరీష్, గౌరవ సలహాదారులు రాజేష్, సెక్రెటరీ రవితేజ కార్యవర్గ సభ్యులు అన్నం మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం...



హిందూపురం రూరల్ మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హిందూపురం మున్సిపల్ కార్యాలయంలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల హక్కుల ప్రదాత,భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించిన ఎంఈఎఫ్ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల కాల వ్యవధిలో రాజ్యాంగాన్ని రచించి భారతదేశానికి అందించిన రోజే గణతంత్ర రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటామన్నారు. అదేవిదంగా ప్రతి ఒక్క పౌరుడు భారత రాజ్యాంగాన్ని తెలుసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ కార్యకర్తగా శంకర సుదర్శన్, నెరమెట్ల వన్నారెడ్డి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : తెదేపా ఉత్తమ కార్యకర్తలుగా పట్టణానికి చెందిన శంకర సుదర్శన్, నెరమెట్ల గ్రామానికి చెందిన వన్నారెడ్డి ఉత్తమ అవార్డు అందుకున్నారు. సోమవారం మండలంలోని పెద్ద కౌకుంట్ల మంత్రి స్వగృహంలో శంకర సుదర్శన్, నెరమెట్ల వన్నారెడ్డి ఉత్తమ కార్యకర్త అవార్డును పయ్యావుల కేశవ్ తన చేతుల మీదుగా అందజేసి వారిని ప్రశంసించారు. ఉత్తమ కార్యకర్తలుగా పార్టీ అధిష్టానం గుర్తించినందుకు రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులు కు ఉత్తమ కార్యకర్తలుగా ఎంపికైన శంకర్ సుదర్శన్, నెరమెట్ల వన్నారెడ్డి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్‌గా భవాని



ఉరవకొండ, మేజర్ న్యూస్ : కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్న భవాని ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ క్రీడా మైదానంలో ఇంచార్జ్ కలెక్టర్ జెసి విష్ణు చరణ్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని డాక్టర్ భ్రమరాంబ దేవి చేతుల మీదుగా ల్యాబ్ టెక్నీషియన్ భవాని ఉత్తమ అవార్డును అందుకున్నారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్ అవార్డు అందుకోవడం గర్వంగా ఉందని భవాని తెలిపారు. ల్యాబ్ టెక్నీషియన్ భవాని ఉత్తమ అవార్డు అందుకున్నందుకు కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ప్రజలు ఆమెకు అభినందనలు తెలిపారు.

## ఘనంగా భారత గణతంత్ర దినోత్సవం



కంబదూరు, మేజర్ న్యూస్ : భారత పౌరులందరికీ సమాన హక్కులు కల్పిస్తూ ప్రతీ ఒక్కరి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ రూపొందించు కున్న రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటికి 77వ సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా గణతంత్ర దినోత్సవాన్ని జాతీయ పతాకాన్ని రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం భారతదేశ లౌకిక రాజ్యం ఔనత్యం గూర్చి రాజ్యాంగం రూపకల్పనలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కమిటీ సభ్యులు చూపిన చొరవను ప్రస్తుతిస్తూ దేశ నాయకుల పోరాట పటిమకు జోహార్లు అర్పించారు. జిల్లా వినియోగదారుల సంఘ గౌరవ అధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి, జర్నలిస్ట్ లింగ ప్రసాద్, ఓబుళరాజు, రోజ్లీ, సెలిన చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# భూధాన్ భూములపై అధికారుల నిర్లక్ష్యం..

- చాలా నిరుపేద మహిళల జీవితాలతో చెలగాటం
-వన్?బీ పాస్‌బుక్కులు ఇవ్వకపోతే కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆత్మహత్యలు .
- భూమి ఆక్రమణకు ప్రయత్నిస్తే ఊరుకోం....
- అధికారులకు బీఎస్పీ హెచ్చరిక.



శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా, కనగానపల్లి మండలం, దాదులూరు గ్రామ పరిధిలోని సర్వే నెంబర్--508లో ఉన్న భూదాన్ భూముల విషయంలో అధికారుల నిర్లక్ష్యం, అక్రమ చర్యల వల్ల చాలా నిరుపేద మహిళలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, ధర్మవరం ఇంచార్జ్ సాకే. వినయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు.ఈ సర్వే నెంబరులోని మొత్తం 10 ఎకరాల భూమిని ఆంధ్రప్రదేశ్ భూదాన్ యజ్ఞ బోర్డు వారు 2013--14 సంవత్సరాల్లో నలుగురు చాలా నిరుపేద మహిళలకు చట్టబద్ధంగా కేటాయించారు. అందులో పి. సుబ్బమ్మకు 1 ఎకరం, పి. రంగమ్మకు 4ఎకరాలు, శ్యామలమ్మకు 4 ఎకరాలు భూమి కేటాయింపు జరిగింది. మిగిలిన భూమి కూడా అదే భూదాన్ కేటాయింపులో భాగమే. ఈ కేటాయింపు పూర్తిగా భూదాన్ చట్టాలు, భూదాన్ గ్రామ నిబంధనల ప్రకారం జరిగినదే. ఈ భూములను కేటాయించిన వెంటనే భూ కేటాయింపులుగా నమోదు చేసి వన్? బీ పాస్? బుక్కులు జారీ చేయాల్సి ఉండగా, అప్పటి ఎమ్మార్వో గారి నుంచి ఇప్పటివరకు అధికారులు కావాలని ఈ ప్రక్రియను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ వచ్చారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

చట్టపరంగా అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ఇంతకాలం పాస్? బుక్కులు ఇవ్వకపోవడం వెనుక ఉద్దేశ పూర్వక నిర్లక్ష్యం ఉందని ఆరోపించారు.ఈ నలుగురు మహిళలు చాలా నిరుపేదలు. ఇందులో 3,ఒంటరి మహిళలు భూ పోరాటం లో భర్తలను కోల్పోయి వితంతువులు జీవనం సాగిస్తున్నారు. ఈ భూమి తప్ప వారికి మరో జీవనాధారం ఏమాత్రం లేదు. ఇదే భూమిపై ఆధారపడి వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. ఈ భూమిలో వారు బోరు వేయించుకొని, సుమారు 600 మామిడి చెట్లు నాటి, ప్రభుత్వం ఇచ్చిన విద్యుత్ సర్వీస్? తో సాగు చేస్తున్నారు. ఈ భూమి వారి జీవితానికి ఆధారం అని సాకే. వినయ్ కుమార్ తెలిపారు.గతంలో హైవే నిర్మాణంలో ఈ భూమిలో కొంత భాగం కోల్పోయినప్పుడు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించింది. అంటే ప్రభుత్వం అప్పుడే ఈ భూమిపై వారి హక్కును గుర్తించింది. అలాంటి పరిస్థితిలో ఇప్పటికీ వన్? బీ పాస్? బుక్కులు జారీ చేయకపోవడం పూర్తిగా అన్యాయమని, ఇది అధికారుల దుర్మార్గపు నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు.ఈ భూమిని "ధర్మవరం చెందిన వ్యక్తులకు అమ్మేశారు" అంటూ కొందరు అధికారులు చెబుతున్న మాటలు పూర్తిగా అసత్యమని, చట్ట విరుద్ధమని బాధితులు ఖండించారు. భూదాన్ బోర్డు కేటాయించిన భూమిని ఏపీఐఐసీ లేదా ఇండస్ట్రియల్ డిపార్ట్?మెంట్ పేరుతో లాక్కోవడానికి ప్రయత్నించడం బహిరంగ భూకబ్జాకు సమానమని బీఎస్పీ ఆరోపించింది.ఇలాంటి అధికారుల నిర్లక్ష్యం వల్లే 8 రోజుల క్రితం కనగానపల్లి మండలానికి చెందిన సంజీవ రాయుడు సరైన సహాయం అందక కిడ్నీ ఫెయిల్యూర్?తో మృతి చెందాడు అని సాకే వినయ్ కుమార్ గుర్తు చేశారు. ఇది వ్యవస్థ వైఫల్యానికి ప్రత్యక్ష ఉదాహరణ అని తెలిపారు.ఈ పరిస్థితుల్లో బాధిత మహిళలు మాట్లాడుతూ,"మాకు వన్? బీ పాస్? బుక్కులు ఇవ్వకపోతే మా భూములు లాక్కుంటే కలెక్టర్ కార్యాలయం ఎదుట పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటాం. మా చావుకు ప్రభుత్వ అధికారులు, రెవెన్యూ శాఖ, ఏపీఐఐసీ అధికారులే బాధ్యత"అని కన్నీటి పర్యంతమయ్యారు. సోమవారం ఈ భూదాన్ భూముల్లో అక్రమంగా జరుగుతున్న జెసిబి పనులను బీఎస్పీ నేతలు అడ్డుకుని తీవ్ర హెచ్చరిక జారీ చేశారు.

ఇది పేదల భూమి అని, ఇక్కడ ఎలాంటి అక్రమ పనులు జరగనివ్వబోమని స్పష్టం చేశారు. నిరుపేదల భూములు లాక్కోవాలని చూస్తే ఎంతటి పోరాటానికైనా సిద్ధమని హెచ్చరించారు.గతంలో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి స్వయంగా అప్పటి ఎమ్మార్వోకు వన్?బీ పాస్?బుక్కులు జారీ చేయాలని చెప్పినప్పటికీ ఇప్పటివరకు ఎందుకు జారీ చేయలేదో ఎమ్మార్వో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.వెంటనే భూదాన్ భూములపై వన్?బీ పాస్?బుక్కులు జారీ చేయాలని, లేని పక్షంలో బహుజన సమాజ్ పార్టీతో పాటు ప్రజా సంఘాలను కలుపుకొని కలెక్టర్ కార్యాలయం ముట్టడి నుంచి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని సాకే వినయ్ కుమార్ హెచ్చరించారు.ఈ విషయంలో సంబంధిత ఎమ్మార్వో, ఆర్డీవో అధికారులు కూడా తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని సాకే వినయ్ కుమార్ ఆరోపించారు. గత అనేక సంవత్సరాలుగా బాధిత మహిళలు, నాయకులు పలుమార్లు ఎమ్మార్వో, ఆర్డీవో కార్యాలయాలకు వెళ్లి వన్?బీ పాస్?బుక్కులు జారీ చేయాలని వినతి పత్రాలు సమర్పించినప్పటికీ, వాటిని పూర్తిగా పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు.

భూదాన్ బోర్డు నుంచి చట్టబద్ధమైన కేటాయింపులు ఉన్నా, అన్ని రికార్డులు స్పష్టంగా ఉన్నా పాస్?బుక్కులు ఇవ్వకపోవడం వెనుక ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ ధర్మవరం నియోజకవర్గ కార్యదర్శి సాకే హరికుమార్, బత్తలపల్లి మండల అధ్యక్షుడు నవీన్ కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు చిన్నాయప్ప, హ్యూమన్ రైట్స్ నాయకులు రామకృష్ణ, ముత్యాలప్ప పాల్గొని బాధితులకు సంఘీభావం తెలిపారు.

# భారత రాజ్యాంగ ఆశయ సాధనకు కట్టుబడి పనిచేద్దాం





### ఉరవకొండలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఎందరో త్యాగదనుల ప్రాణ త్యాగంతో స్వాతంత్ర భారతావని సిద్ధించిందని, రాజ్యాంగ రచయితలు ప్రసాదించిన భారత రాజ్యాంగ ఆశయ సాధనకు, రాజ్యాంగ విలువలకు కట్టుబడి, పౌర సమాజానికి సేవలు అందించాలని ఉరవకొండ ఉప తహసిల్దార్ భోగన్న గౌడ్, ఆర్ఐ రామకృష్ణ, ఎంపీడీవో రవి ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో సతీష్ కుమార్, ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ రఫీ పిలుపునిచ్చారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను స్థానిక తహసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, మేజర్ పంచాయతీ కార్యాలయం వేదికగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప తహసిల్దార్ భోగన్న గౌడ్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించగా, ఆర్ఐ రామకృష్ణ వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది వందన సమర్పణ చేశారు. స్వాతంత్ర సమరయోధులు జాతిపిత మహాత్మా గాంధీ, చాచా నెహ్రూ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్ జాతీయ జెండా ఆవిష్కరించగా ఎంపీపీ వెలిగొండ నరసింహులు, డిప్యూటీ ఎంపీడీవో సతీష్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి హెచ్. ఈశ్వరప్ప, పరిపాలన అధికారి శంకర్, జూనియర్ సహాయకులు జావేద్, కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. స్థానిక మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫీ జాతీయ జెండాను ఆవిష్కరించగా సర్పంచ్ మీనుగ లలిత, వార్డు సభ్యులు నిరంజన్ గౌడ్, వేల్పుల వాసుదేవుడు, కార్యాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు త్రివర్ణ పతాకానికి వందనం సమర్పించారు. అనంతరం పంచాయతీ ప్రాంగణంలో ఉన్న అతిపెద్ద జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. తదుపరి పంచాయతీ కార్యదర్శి, పాలకవర్గం, సిబ్బందితో కలిసి జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటంతో పాత బజార్ గాంధీ చౌక్ కూడలి వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అక్కడ జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. గృహ నిర్మాణ శాఖ, ఏడిఏ కార్యాలయం, ఐసిడిఎస్ కార్యాలయం, కోర్టు, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలల్లో సంబంధిత అధికారులు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవం

తలుపుల, మేజర్ న్యూస్: తలుపుల మండల వ్యాప్తంగా సోమవారం భారత 77వ గణ తంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. తహసీల్దార్ కార్యాలయం పై తహశీల్దార్ రెడ్డి శేఖర్ జాతీయ జెండా ఆవిష్కరించి, గౌరవ వందనం చేశారు. అలాగే ఎంపీడీవో కార్యాలయం, వ్యవసాయ శాఖ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల పై జాతీయ జెండాను ఎగురవేయడం జరిగింది. అనంతరం తహసీల్దార్ రెడ్డి శేఖర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతీ ఒక్కరు రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా, ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా నడుచుకోవాలని ఆకాంక్షిస్తూ.. మండల, నియోజకవర్గం ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో , రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, వీఆ ర్వోలు, వీఆర్ఏలు, సర్వేర్లు,ఏ ఎస్సై గుర్రప్ప, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు.



ఓడి చెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో అలాగే విద్యాలయాలలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి తన సిబ్బంది, అలాగే మండల వ్యాప్తంగా అన్ని కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని, జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ గురించి సంభాషించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. విధుల్లో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డికి, తాసిల్దార్ కార్యాలయంలో భరత్ కుమార్ రెడ్డికి జిల్లా అధికారులు ప్రశంస పత్రాలు అందజేశారు.

## ఉత్తమ అవార్డులు పొందిన ఉద్యోగులకు శుభాకాంక్షలు...

**ఏ డబ్ల్యు ఏ ఎస్ అధ్యక్షులు ఫణి రాజ్**

అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అనంతపురము నగరపాలక సంస్థ ప్రకటించిన అవార్డుల జాబితా లో కార్యదీక్ష, ప్రతిభాపాటవాలతో స్థానం సంపాదించిన సహచర స్వర్ణ వార్డు ఉద్యోగస్తులు అందరికీ పేరుపేరున శుభాకాంక్షలను అసోసియేషన్ ఆఫ్ వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రెటరీస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ తరపున అధ్యక్షులు ఫణి రాజ్ శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత అవార్డులు రివార్డులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని ప్రెసిడెంట్ ఫణిరాజ్ తెలిపారు.

## అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో గణతంత్ర వేడుకలు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కుటాల శ్రీనివాసులు తెలియజేసారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ చైర్మన్ ఎం. రమేష్ నాయుడు జాతీయ పతాకాన్ని ఎగురవేసారు. అనంతరం సిబ్బంది, విద్యార్థులు జెండా వందనం చేసి జాతీయ గీతాన్ని పాడారు. కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి సంచాలకులు డాక్టర్ ఎం సురేంద్ర నాయుడు, పీడీ మల్లికార్జున, ధనలక్ష్మి, విభాగాధిపతులు, ఆధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.









# గణతంత్రం రోజున మద్యం నియంత్రణ ఏది?

-- అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారా?

-- అమ్మకాలపై ఆగ్రహం వ్యక్తం చేసిన బీఎస్పీ నాగరాజు

రాయదుర్గం, మేజర్ న్యూస్: ఏవైన సాధారణ, లేక స్థానిక ఎన్నికలప్పుడు ఓటింగ్ రోజుకు ఒక రోజు, లేదా రెండు రోజుల ముందు మద్యం అమ్మకాలు నిలిపివేయడం సర్వ సాధారణం. అయితే జాతీయ నాయకులపైన, జాతీయ జెండాపైన గౌరవం కనబరచడానికి ఏడాదిలో మూడు రోజులు (జనవరి 26 రిపబ్లిక్ డే , ఆగస్టు15 స్వాతంత్ర్య దినోత్సవం, అక్టోబర్2 గాంధీ జయంతి ) మద్యం అమ్మకాలు నిలిపివేసి డ్రై డే పాటించడం ఆనవాయితీ. అయితే రాయదుర్గం ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం ఆ నిబంధనలు మాకు వర్తించవు అనే రీతిగా వ్యవహరిస్తున్నారు. కాదు కాదు తెలిసీ మామూళ్ల మత్తులో జోగుతూ... నటిస్తున్నారు. అందుకు ఉదాహరణ రాయదుర్గం ఎక్సైజ్ పరిధిలోని డి.హీరేహాళ్ మండల కేంద్రంలో లైసెన్స్ షాపు ముందే, షాపు నిర్వాహకులకు సంబంధించిన వాహనంలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరపడంపై బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైడే రోజున విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరిపిన తీరుపై ఆయన సోమవారం మీడియాతో అమ్మకాలు జరిపిన ఫోటోలను మీడియా ముందు ప్రదర్శించి, వివరాలు వెల్లడించారు. డ్రై డే పాటించాల్సిన గణతంత్ర దినోత్సవ రోజున మద్యం నియంత్రణ ఏది? అంటూ ఆయన ఘాటైన ఆరోపణలు చేశారు. మండల కేంద్రంలోని ఎన్.ఎ.ఎస్. వైన్ షాపు లో పనిచేసే వ్యక్తులే వారి షాపు ముందే ఆర్.ఎ.ఎస్ అనే పేరుగల వాహనంలో మద్యం బాక్సులు పెట్టుకుని బహిరంగంగా అమ్ముతుంటే ఎక్సైజ్ అధికారులకు కనబడలేదా? అని ప్రశ్నించారు. ఇంత జరుగుతున్నా చూసీ చూడనట్టు వ్యవహరించడంలో ఆంతర్యమేమిటన్నారు. ఉదారంగా వ్యవహరిస్తున్న స్థానిక ఎక్సైజ్ అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఈ ఫోటోలు, వీడియోలను ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, సంబంధిత శాఖ మంత్రి మరియు రాష్ట్ర ఉన్నతాధికారులకు పంపుతామని ఆయన హెచ్చరించారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల వ్యాప్తంగా సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా మండల తహశీల్దార్ కార్యాలయంలో నందు తహశీల్దార్ బాబురావు,ఎంపీడీఓ కార్యాలయం నందు ఎంపీపీ సోముశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ గొడ్డువెలగల ప్రసాద్, ఎంపీడీఓ రామకృష్ణ, పోలీస్ స్టేషన్ నందు ఎస్.ఐ సుమతి, వ్యవసాయశాఖ కార్యా లయం నందు వ్యవ సాయ శాఖ అధికారి షాదబ్, పశు వైద్యశాల నందు వైద్యాధికారి చెన్నకేశవులు నాయక్, మండల సమాఖ్య నందు ఎపియం సూర్య నారాయణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ మహేశ్వర మారుతి, మండల కేంద్రంలోని సచి వాలయం నందు సర్పంచ్ రహమతుల్లా ఆధ్వర్యంలో గణ తంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించారు. సోమయాజుల పల్లి సచివాలయం నందు సర్పంచులు సిద్ధార్ధ రెడ్డి, చంద్ర శేఖర్, బిజెపి కేశవ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు రామాంజనేయులు రెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు .ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాల్లో, సంస్థల నందు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు అందించి న్యాయం స్వేచ్ఛ అందించిందని, సోదర భావంతో ఐక్యతగా ఉండాలని ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడే విధంగా నడుచుకోవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రహమతుల్లా, ఉప సర్పంచ్ లక్ష్మీనరసారెడ్డి ,మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు వెంకట రమణారెడ్డి, ఐటిడిపి మండల కన్వీనర్ సూర్య శేఖర్ రెడ్డి, కో కన్వీనర్ నాగరాజు, అక్రమ్ బాషా, దోనకొండ ఆనంద్, బోర్ వెల్స్ రవి, డిప్యూటీ ఎంపీడీఓ లు సునితమ్మ, పద్మనాభ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ అమీర్ భాష,జూనియర్ అసిస్టెంట్ అబూబకర్ సిద్దిక్, ఫీల్డ్ అసిస్టెంట్ బాబ్జిన్, అధికారులు, నాయకులు పెద్ద ఎత్తున గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.



## అనంతలక్ష్మి ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతలక్ష్మి ఇంటర్నేషనల్ స్కూల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ అనంత రాముడు, వైస్ చైర్మన్ రమేష్ నాయుడు ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థులు అలరించారు. కార్యక్రమంలో పాఠశాల సి ఏ ఓ నరసింహారావు, ప్రిన్సిపాల్ శాలిని కేవీ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.







## ఉత్తమ సేవలకు అవార్డులు

తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి మండల పరిధిలోని చుక్కలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందికి,వైద్య రంగంలో ఉత్తమ సేవలు అందించినందుకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం ఉన్నతాధికారుల చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు అందుకున్నారు. సి.హెచ్.ఓ హేమలత జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు అందుకున్నారు. అలాగే సూపర్వైజర్ ఎం.పీ నారాయణ, శశికళ, లాల్ మహమ్మద్ లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. అనంతరం అభినందించారు.

## ఉత్తమ ఉద్యోగ అవార్డు అందుకున్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు



తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు ఉత్తమ ఉద్యోగ అవార్డు అందుకున్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ, ప్రజల ఆదరాభిమానాలు పొందినందున గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సోమవారం ఆయన అవార్డు అందుకున్నారు. ఈ మేరకు డిటిసి వీర్రాజు శుభాకాంక్షలు తెలిపారు.

## పేద మహిళకు నిత్యవసరాలు పంపిణీ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్ ఎస్ నిర్మలమురళి పేద కుటుంబానికి చెందిన మాదమ్మా అనే మహిళకు నెలకు సరిపడా నిత్యవసర సరుకులను అందించారు. సోమవారం ఆదర్శనగర్ లోని పుట్టినిల్లు ఆశ్రమంలో నిర్మలమురళి మాదమ్మకు రెండు నెలలకు సరిపడా ఒక బియ్యం ప్యాకెట్, 33 రకాల సరుకులను అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి కీర్తిశేషులు సిద్ధంశెట్టి పాం దురంగయ్య శెట్టి, కీర్తిశేషులు ఉమామహేశ్వరి వారి జ్ఞాపకార్థం అనిలా, రాజ్ కుమార్, రిత్విక్ సాయి, అమర్ కుమార్ వారు సహకారం అందించినట్లు తెలిపారు. శ్రీ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు శివ స్వామి జగదీశ్ పాల్గొన్నారు.

## హిరేతూర్పి గ్రామం లో నాలుగావ రోజు శ్రీ ఆంజనేయస్వామి ఉట్లుమాను ఉత్సవం

### ఉట్లుమాను పై టెంకాయ పీకిన విజయం పొందాన గొల్ల హట్టి రాజు



గుడిబండ మేజర్ న్యూస్: గుడిబండ మండలం హిరేతూర్పి గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామివారికి ఉట్లుమాను ఉత్సవం జాతర మహోత్సవం లో హిరేతూర్పి గొల్లహట్టి సింగేపల్లి కరరికెర దాసరపల్లి చిగతూర్పి కుంబర నాగేపల్లి చుట్టు పక్కల ఉన్న గ్రామాలు మరియు ఉట్లు మాను గొల్ల హట్టి రాజు మెరుగైన ఉత్సాహం కనబరిచి జాతరలో ఉట్లుమాను టెంకాయి సొంతం చేసుకున్నాడు గొల్లటి రాజును శ్రీ ఆంజనేయ కృపతో దేవాలయ అర్చకులు మరియు హిరేతూర్పి అభివృద్ధి ట్రస్ట్ కమిటీ సభ్యులు పెద్దలు సత్కరించారు ఉత్సవం శ్రీ ఆంజనేయ స్వామి జాతర మహోత్సవం పాల్గొన్నారు హిరేతూర్పి గ్రామపెద్దలు, ఆలయ అభివృద్ధి ట్రస్ట్ సభ్యులు , రాజకీయ ప్రముఖులు .ముఖ్య నాయకులు ప్రజలు అందరూ ఉట్లుమాను ఉత్సవం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు.

## మండల పరిషత్ నందు ఘనంగా గణతంత్ర దినోత్సవం



అమరాపురం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఈరన్న మరియు మండల పరిషత్ అధికారి రామారావు నేతృత్వంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జై బోలో భారత్ మాతాకీ అంటూ నినాదాలు చేశారు. అనంతరం త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి గౌరవ వందనం సమర్పించారు. పరాయి పాలన నుంచి ఎంతోమంది త్యాగదనుల పోరాటాల ఫలితంగా భారతదేశ స్వాతంత్రం సాధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, ఎంపిటిసి నారాయణ గౌడ్, హేమ మంటల సమైక్య అధ్యక్షులు సుజాతమ్మ, అడ్మినిస్ట్రేట్ ఆఫీసర్ ఆరాధ్య, ఏపీవో శివన్న, ఏటీఎం ముత్యాలప్ప, టెక్నికల్ అసిస్టెంట్ హనుమం తరాయప్ప, సీసీలు వీరేష్, భాస్కర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





## గుమ్మేపల్లిలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్య నిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి, పంచాయతీ సర్పంచ్ దేగల లలితమ్మ ఆధ్వర్యంలో 77 గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేగల కృష్ణమూర్తి, లలితమ్మ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల మరియు పంచాయతీ కార్యాలయం లో జెండా ఆవిష్కరణ చేసి గౌరవ వందనం చేయడం జరిగింది. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు మెమెంటోలతో పాటు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. పంచాయతీ కార్యాలయంలో గుమ్మేపల్లి గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు మునియప్ప చిరంజీవిలకు మెమెంటోలు అందించి శాలువాలతో గ్రామ ప్రజలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రవినాయక్ ,పంచాయితీ కార్యదర్శి కేశవ,ఫీల్డ్ అసిస్టెంట్ మల్లికార్జున, నాయకులు దేగల శ్రీనివాసులు,దేగల హరి,శివారెడ్డి, ఓబులేసు, మల్లికార్జున, ఎర్రిస్వామి, కొయ్యగూర పెద్దన్న, బాలిరెడ్డి, కురుబ శేఖర్, ఓబుళపతి, బోయ నరసింహులు, శ్రీనివాసులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు

### రెపరెపలాడిన మువ్వన్నెల జెండాలు



కుందుర్పి(మేజర్ న్యూస్) : దేశవ్యాప్తంగా అంగరంగ వైభవంగాజరిగిన 77వ గణతంత్రదినోత్సవ వేడుకలు కుందుర్పి మండలవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. సోమవారం జరిగిన వేడుకల్లో మండలకేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఓబులేసు,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మాధవి,పోలీస్ స్టేషన్లో ఎస్సై మహేష్, వెలుగుకార్యాల యంలో ఏపిఎం సర్దానప్ప, హైస్కూల్లో హెడ్మాస్టర్ గోపీచంద్, గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి భాస్కర్, కేజీబీవీలో ఎస్ఓ నిర్మల ఎశీ జేపీ స్కూల్లో ప్రిన్సిపల్ ఇశ్రాత్ వలి,శ్రీరాధాస్వామి స్కూల్లో కరస్పాండెంట్ రాజు,వెటర్నరీ కార్యాలయంలో మల్లికార్జున్ , సింగల్ విండో కార్యాలయంలో సీఈఓ జాలప్ప ఇతర శాఖల లో సంబంధింత శాఖ అధికా రులు జాతీయజెండా ను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవం జరుపుకున్నారు. పలుకార్యక్రమాల్లో సర్పంచ్ మారుతీశ్వరి, రామమూర్తి, మాజీ సర్పంచ్ పెద్ద నరసిం హప్ప మాజీ ఎంపీటీసీ మల్లికార్జున,వార్డ్ మెంబర్ మంజు నాథ్,మాజీకోఆప్షన్ తాహిర్ బాషా,చేరువుకట్ట కమిటీ చైర్మన్ రామ్మూర్తి నాయుడు, కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వైబి ఓబయ్య, సింగిల్ విండో అధ్యక్షులు చిత్రలింగ టిడిపి మండల కన్వీనర్ ధనంజయ, తెలుగుదేశంపార్టీ నాయకులు రాంబాబు,బాబు రంగనాథ్,బేల్దారి వెంకటేశులు,శేఖర్, మూర్తి, అమరావతి ప్రసాద్ ఆయా పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





## ఎన్టీఆర్ భవన్, ప్రజావేదికలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : భారత పౌరులందరికీ సమాన హక్కులు కల్పిస్తూ ప్రతీ ఒక్కరి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ రూపొందించుకున్న రాజ్యాంగం అమలులోకి వచ్చి 77 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా గణతంత్ర దినోత్సవాన్ని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచనలతో నే తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ వద్ద టీడీపీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ అనుబంధ కమిటీల నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కార్యాలయం ప్రజావేదిక వద్ద మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మోరెపల్లి చౌలం మల్లికార్జున, కర్లకుంట రామాంజనేయులు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్, పట్టణ టీడీపీ అధ్యక్షులు శర్మాస్, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్, మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్, తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యదర్శి షామీర్, కౌన్సిలర్లు మహాలక్ష్మి వెంకటేష్, అచ్చువల్లి అనిత తిప్పేస్వామి, బాల రాజేశ్వరి, బీకేహెచ్ రాధికరాణి, అబ్రహం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు గౌని శ్రీనివాసులు రెడ్డి, అబ్దుల్ రహిమాన్, మాజీ జడ్పీటీసీ కొల్లాపురప్ప, మార్కెట్ యార్డు డైరెక్టర్ పాలబండ్ల హనుమంత రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కోనంకి అమరబిందు, వడ్డే తిమ్మరాజు, డిష్ మురళి, సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు




పెద్దవడుగూరు మేజర్ న్యూస్ మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ పాఠశాలలు మరియు ప్రైవేట్ పాఠశాలలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఉషారాణి మాట్లాడుతూ మన భారతదేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి నేడు 76 సంవత్సరంలో పూర్తి అయిందని 77వ గణతంత్ర దినోత్సవం జరుపుకుంటూ ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని అనుసరించి భారత పౌరులుగా మెలగాలని రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పేర్కొన్నారు అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు పోలీస్ స్టేషన్లో ఎస్సై ఆంజనేయులు జెండా ఆవిష్కరణ కావించి పారిశుద్ధ్య కార్మికులకు విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ శ్రీదేవి. గ్రంథాలయం వద్ద గ్రంథాలయ అధికారి వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల కేంద్రంలో గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గ్రామస్తులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు అనంతరం స్వాతంత్ర పోరాటంలో ఎందరో వీరుల పోరాట ఫలితమే నేడు మనం స్వేచ్ఛ అనుభవిస్తున్నామని మనం రాజ్యాంగబద్ధంగా నడుచుకోవడమే మనం వారికి ఇచ్చే ఘన నివాళి అని తెలిపారు.



## బిజెపి జిల్లా కార్యాలయంలో
# గణతంత్ర దినోత్సవ వేడుకలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం నగరంలోని బిజెపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ , రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు , రాష్ట్ర సెల్స్ కన్వీనర్ కణంపల్లి చిరంజీవి రెడ్డి హాజరయ్యారు. తెలుగు జాతీయ జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యున్నతమైన, అత్యుత్తమమైన రాజ్యాంగం భారతదేశముకు ఉందని, ప్రతి పౌరునికీ రాజ్యాంగం ప్రసాదించిన హక్కులే ప్రజాస్వామ్య సౌధ్యాన్ని రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడిచే శక్తుల నుంచి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందని ప్రతి బిజెపి కార్యకర్తలు దేశం పట్ల భక్తి భావంతో పనిచేయాలని సూచించారు.ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, సీనియర్ నాయకులు రత్నమయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవి రెడ్డి లక్ష్మీదేవి, కిరణ్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు పామిశెట్టి నాగరాజు, ఈశ్వర్ ప్రసాద్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మల్లెబులు, యువమోర్చా జిల్లా అధ్యక్షులు తేజేస్వరరెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు శాంత కుమార్, కార్యదర్శి పి. నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ జిల్లా కార్యాలయంలో
# గణతంత్ర దినోత్సవ వేడుకలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు అధ్యక్షతన సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి జాఫర్ హాజరయ్యారు. తొలుత జాతీయ జెండాను నారాయణస్వామి ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం తూట్లు పొడిచి తమ సొంత రాజ్యాంగాన్ని ఆర్ఎస్ఎస్ పొందుపరిచే రాజ్యాంగాన్ని దేశంలో అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా గణతంత్ర దినోత్సవం వేడుకలలో భాగంగా భారతదేశ రాజ్యాంగం పీఠికను పార్టీ కార్యకర్తలు ,సానుభూతిపరులు చదివి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పద్మావతి, కార్యవర్గ సభ్యులు లింగమయ్య, రమణయ్య, రాజేష్, ,సంతోష్ ,కుళ్లాయి స్వామి, వైఎల్ రామాంజనేయులు, పార్వతీ ప్రసాద్, సిపిఐ నగర సహాయ కార్యదర్శి కృష్ణుడు, జిల్లా సమితి సభ్యులు సుందర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** భారత గణతంత్ర దినోత్సవ వేడుకలలో సత్యసాయి జిల్లా కలెక్టర్, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూరా రెడ్డి, మడకశిర ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజుతో కలిసి జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ముందుగా జిల్లాలోని వివిధ శాఖలకు సంబంధించిన శకటాలను వారు పరిశీలించారు. అనంతరం విధులలో అత్యుత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు, సామాజిక కార్యకర్తలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పత్తి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.

# సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా 77వ భారత గణతంత్ర దినోత్సవ సంబరాలు




**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** సోమవారం గుమ్మగట్ట మండలం కలుగోడు గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో 77వ భారత గణతంత్ర దినోత్సవ సంబరాలు సచివాలయం ఆవరణంలో ఘనంగా నిర్వహించిన. సర్పంచ్ కవిత,జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. జాతీయ గీతాన్ని ఆలపించి, కేక్ కట్ చేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా గ్రామ సర్పంచ్ కవిత మాట్లాడుతూ స్వాతంత్ర భారతదేశం 1950వ సంవత్సరం జనవరి 26న గణతంత్ర భారతదేశంగా అవతరించిందన్నారు. ఆరోజు నుండి భారతదేశానికి సర్వసత్తాక గణతంత్ర దేశముగా భారత రాజ్యాంగం అమలైనటువంటి రోజు అని తెలియజేశారు. అందులో ప్రతి ఒక్కభారతీయుడికి హక్కులు ఉన్నాయని కులము మతము ప్రాంతము భాషా బేధం లేకుండా భారతదేశ పౌరులందరికీ భారత రాజ్యాంగం సమాన హక్కులు కల్పించిందని అలాంటి మన భారతదేశ రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగంఅని తెలియజేసారు. .ఈ కార్యక్రమములో సర్పంచ్ కవిత మాజీ జెడ్పిటిసి వన్నప్ప, పంచాయతి కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి, అంగన్వాడి కార్యకర్తలు సచివాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

## మహనీయుల స్ఫూర్తితో
# విద్యార్థులు బాగా చదువుకోవాలి

### -ఎస్టీ కమిషన్ సభ్యులు పి వెంకటప్ప



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** స్వాతంత్ర సమరయోధులు, దేశానికి విశేష సేవలు అందించిన మహనీయుల స్ఫూర్తితో విద్యార్థినిలు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి వెంకటప్ప సూచించారు. సోమవారం నగరంలోని నవోదయ కాలనీ గిరిజన గురుకుల పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను డిటిడబ్ల్యుఓ శ్రీ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఎంతోమంది మహనీయుల ప్రాణ త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్రం వచ్చిందని, అలాంటి స్వతంత్ర సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని, దేశభక్తిని పెంపొందించుకోవాలని , అలాంటి వారి స్ఫూర్తితో బాగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు రవీంద్రనాయక్, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వి డిగ్రీ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని ఎస్వి డిగ్రీ,పిజి కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాజ్యాంగ విలువలు, పౌరుల హక్కులు-బాధ్యతలు, దేశ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.భారత రాజ్యాంగం పౌరులకు ప్రాథమిక హక్కులు కల్పించడమే కాకుండా, సమాజంలో సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం నెలకొల్పడమే లక్ష్యంగా రూపొందించబడిందని వివరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా నిలవాలంటే ప్రతి పౌరుడు తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డా.టి.శ్రీనివాసులు,ఏవో శ్రీనాథ్,పిడి యం.రామ్మోహన్, ఎన్ ఎస్ ఎస్ పిఓలు జి.ఆనంద్ బాబు టి.సుదర్శన్ రెడ్డి, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ఆవరణంలో గణతంత్ర వేడుక

**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం కేంద్రంలోని పోలీస్ పోలీస్ స్టేషన్ లో 77 గణతంత్ర దినోత్సవం సందర్భంగా గణతంత్ర దినోత్సవం రాజ్యాంగం ఆమోదం పొందిన రోజు సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ర్ అంబేద్కర్ స్వతంత్ర సమరయోధుడు మహాత్మా గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఏ ఎస్ఐ చంద్రశేఖర్ వెంకటేష్ నాయక్ పోలీస్ సిబ్బంది జాతీయ జెండాను ఎగరవేశారు గణతంత్ర దినోత్సవం నిర్వహించిచారు .



## 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా
# ప్రశంస పత్రం అందుకున్న కానిస్టేబుల్



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :-** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విధి నిర్వహణలో నిజాయితీ, కర్తవ్య నిష్ఠతో సేవలందించిన క్రైమ్ బ్రాంచ్ మంజునాథ్ కానిస్టేబుల్ కు జిల్లా ఎస్పీ జగదీష్ చేతులమీదుగా ప్రశంస పత్రం అందజేశారు. ప్రజల భద్రతే లక్ష్యంగా విధులు నిర్వహిస్తూ, శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించినందుకు అధికారుల నుంచి ఈ గౌరవం దక్కింది. ప్రత్యేకించి విధి నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన ప్రజలతో మానవీయంగా వ్యవహరించడం వంటి అంశాల్లో కానిస్టేబుల్ ప్రతిభను ప్రదర్శించారని ఉన్నత అధికారులు ప్రశంసించారు క్లిష్ట పరిస్థితుల్లోనూ ధైర్యంగా వ్యవహరించి పోలీస్ శాఖ ప్రతిష్టను పెంపొందించినందుకు ఈ ప్రశంస పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రశంస పత్రం అందుకున్న కానిస్టేబుల్ మాట్లాడుతూ తనకు వచ్చిన గౌరవం మరింత బాధ్యతను పెంచిందని భవిష్యత్తులోనూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తానని, తెలిపారు. ఈ ఘనత పోలీస్ శాఖలో ఇతర సిబ్బందికి ప్రేరణగా నిలుస్తుందని ప్రముఖులు అభిప్రాయపడ్డారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ధర్మవరం టౌన్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని శాంతినగర్ లో గల హై స్కూల్ నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పరిటాల ఆదేశాల మేరకు ఈరోజు పట్టణంలోని హైస్కూల్ నందు జాతీయ జెండాను ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా 3 ఇంచార్జ్ మేకల లోకేష్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులను ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలని తెలిపారు. స్కూలు నందు బిస్కెట్ మరియు స్వీట్ పిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం తో పాటు టీచర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీడీపల్లిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..



**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర మండలం టీడీపల్లి గ్రామంలోని మండల ప్రాథమికోన్నత పాఠశాల యందు సోమవారం రోజు77వ భారత గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని పురవీధుల గుండా జాతీయ నాయకుల చిత్రపటాలతో విద్యార్థిని విద్యార్థులు జాతీయ గీతాలను ఆలపిస్తూ పుర వీధులలో ర్యాలీ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే.భూతన్న, మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## 13 వ వార్డ్ లో సి సి రోడ్డుకు భూమి పూజ

హిందూపురం రూరల్ మేజర్ న్యూస్ :- హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు ఎస్ సడ్లపల్లి లో ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు సీసీ రోడ్డుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేందర్, శ్రీనివాసులు , వీరయ్య ,బాలాజీ మున్సిపల్ చైర్మన్ డి రమేష్ కుమార్, హాజరై భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ్ కౌన్సిలర్ సునీత వెంకటేశ్వర రెడ్డి. టిడిపి సీనియర్ నాయకులు నాగరాజు మాజీ కౌన్సిలర్ నారాయణప్ప మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వత్ రెడ్డి ,మండల కన్వీనర్ రాము ,బేవనహళ్లి ఆనంద కుమార్ ,ఏ ఈ.డి ఇ మరియు టీడీపీ నాయకులు లింగారెడ్డి ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ మణి ప్రియ వెంకటనారాయణప్ప బసప్ప ఉప్పు రామప్ప కిష్టప్ప మారుతి మనోహర్ గుడి కమిటీ పెద్దలు మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## లైన్ మ్యాన్‌లు చంద్రశేఖర్, హరీష్‌లకు
# ఉత్తమ సేవా అవార్డులు



అగళి మేజర్ న్యూస్: 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పుట్టపర్తిలో సోమవారం పెరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ శ్యాం ప్రసాద్ చేతుల మీదుగా విద్యుత్ శాఖలో విశిష్ట సేవలు అందించిన కోడిపల్లి లైన్ మ్యాన్ చంద్రశేఖర్ కు ఉత్తమ సేవా అవార్డును అందజేశారు. విద్యుత్ శాఖలో మెరుగైన సేవలు అందించి సమయపాలన పాటించే లైన్ మ్యా న్ లు చంద్రశేఖర్ జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ చేతులమీదుగా మరియు హళ్లికేర జూనియర్ లైన్ మ్యా న్ హరీష్ కు విద్యుత్ శాఖ సిజిఎం సంపత్ కుమార్ చేతులమీదుగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ లైన్ మాన్లుగా అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సహచర లైన్ మ్యాన్లు ఉమాపతి,నరసింహమూర్తి, రామనపల్లి అసిస్టెంట్ లైన్మెన్ తిప్పేస్వామి, నవీన్, కృష్ణ, మహేష్ లు మరియు స్నేహితులు, అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో లైన్ మాన్లు, ఉమాపతి,నరసింహమూర్తి, అశ్వత్ రెడ్డి,బిల్లింగ్ చంద్ర, మధు డి తిప్పేస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు టీ షర్టులు పంపిణీ

చిలమత్తూరు మేజర్ న్యూస్:- శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో చిలమత్తూరు సచివాలయం నందు పని చేయు చున్న పారిశుధ్య కార్మికులకు టీ షర్ట్లు పంచడం జరిగింది. ఈ సేవకు ఎల్ఐసి నరసింహారెడ్డి ఫ్యామిలీ వారు సహకారం అందించారు వారికి మరియు ఈ సేవ లో పాల్గొన్న సత్యనారాయణ, కేవిస్ మణి,హనుమయ్య.. ఎన్.నరసింహారెడ్డి, శ్రీ సత్య సాయి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.



## ధనాపురం హైస్కూల్లో ఘనంగా
# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

పరిగి మేజర్ న్యూస్; పరిగి మండలం ధనాపురం గ్రామం లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయిని జ్యోతిర్మయి అధ్యక్షత వహించగా జెండా వందన కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ శివలింగప్ప వైస్ చైర్మన్ భాగ్యమ్మ జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు వెంకట రామిరెడ్డి పాఠశాలస్థలదాత అంజినప్ప జగన్నాథ రెడ్డి ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు. గణతంత్రదినోత్సవం ప్రాముఖ్యతను గురించి, స్వాతంత్ర్య సమర యోధుల భారత ప్రజలకందించిన మహనీయులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తదితరుల గురించి భారత పౌరులుగా మన విధులు, బాధ్యతల గురించి ప్రధానోపాధ్యాయిని జ్యోతిర్మయి వక్తలుశీదరూ కొనియాడారు.ఇటీవలే కడపలో నిర్వహించిన జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని అవంతిని వారి తల్లి యశోదమ్మను శాలువా కప్పి మెమెంటో తో సత్కరించారు రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొన్న నలుగురు విద్యార్థులు వారి తల్లిదండ్రులను సన్మానించారు అదేవిధంగా పాఠశాలకు 20000 విలువ చేసే ప్రింటర్ను బహుకరించిన హోన్నంపల్లి గ్రామానికి చెందిన అశ్వత్థ నారాయణరెడ్డినీ కూడా శాలువాతో సన్మానించారు అదేవిధంగా పాఠశాలకు 10,000 విలువచేసే ఫర్నిచర్ ను సమకూర్చిన విశ్రాంతి తెలుగు ఉపాధ్యాయిని శ్రీమతి శారదమ్మ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు విద్యార్థులు ప్రదర్శించిన లెజిన్స్ నృత్య ప్రదర్శన కోలాట నృత్యం దేశభక్తి నృత్యాలు ఎంతగానో అలరించాయి.



## 32వ వార్డు కౌన్సిలర్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు

గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్ పట్టణంలోని 32 వ వార్డు కౌన్సిలర్ సుధాకర్ అధ్యక్షతన గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మన హక్కులకోసం గట్టిగా పోరాడుతూ, బాధ్యతల బరువు పక్కవాడి పై నెట్టేస్తామని, దేశం నాకేమిచ్చిందని దర్జాగా అడిగేస్తామని, దేశానికి నువ్వేమిచ్చావంటే మాత్రం తెల్లమొహం వేస్తామనీ అన్నారు. అమ్మకుని నీతి కోసం అరుస్తాం చెత్త రోడ్డున పడేసి స్వచ్ఛత గురించి క్లాస్ పీకుతాం హక్కు అడిగే గొంతుకి బాధ్యత బరువు తెలియాలి అని పేర్కొన్నారు. రాజ్యాంగం అంటే కేవలం రూల్స్ పుస్తకం కాదు, అది మన నడవడికని చెప్పే నిలువుటద్దం కావాలనీ అన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ రోజు, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణ ధ్యేయంగా నడుచుకోవాలని కోరుకుంటూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం మన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ రోజును గణతంత్ర దినోత్సవ జరుపుకుంటామని, క్రమశిక్షణ అంటే భయపడేదికాదు భయపెట్టి ఇచ్చే శిక్షణ కాదుఅది జీవన విధానము అని తెలియజేశారు. కార్యక్రమంలో సచివాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

చిలమత్తూరు మేజర్ న్యూస్:- గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని చిలమత్తూరు బస్టాండ్ ఆవరణంలో జనసేన నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా జెండా వందనం చేశారు. అనంతరం రాజ్యాంగ శిల్పి డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే దేశ ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలిచిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మండల కన్వీనర్ చిన్న ప్రవీణ్, జిల్లా కార్యదర్శి హెచ్ డి ఎస్ గవర్నమెంట్ హాస్పిటల్ మెంబెర్ రమణ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అగ్గి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు వెంకట శివ,బీజేపీ మండల అధ్యక్షులు శ్రీనివాసులు,లక్ష్మణమూర్తి, ఆంజనేయులు, మనోహర్, జగదీశ్, రంగనాథ్, ప్రసాద్, కృష్ణ మూర్తి, ఆర్ శివ, నారాయణ స్వామి,శంకరప్ప, లక్ష్మి నారాయణ, రవి, శశి, మహేష్, కళ్యాణ్, అంకిత్, కిరణ్, సోము,సూరి, జయరామప్ప, వినోద్ కుమార్,యం సోమశేఖర్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని దేశభక్తి నినాదాలతో వేడుకను ఉత్సాహంగా నిర్వహించారు.







## కూడేరు మండల వ్యాప్తంగా ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో సంబరాలు..



కూడేరు మేజర్ న్యూస్:- స్థానిక మండల కేంద్రం కూడేరు లో తహసిల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, గ్రామ సచివాలయాలలో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రభుత్వ శాఖ అధికారులు, మండల తాసిల్దార్ కార్యాలయం నందు డిప్యూటీ తాసిల్దార్ ఉదయ భాస్కర్, రీ సర్వే డిటి ప్రసాద్, మండల సర్వేరు, వీఆర్వోలు వీఆర్ఏలు పెద్ద ఎత్తున సిబ్బంది పాల్గొన్నారు. అలాగే కూడేరు పోలీస్ స్టేషన్ ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో కుల్లాయి స్వామి, ఏపీవో పోలేరయ్య, గ్రామ సర్పంచు లలితమ్మ, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, గ్రామ సచివాలయ పంచాయతీ సెక్రెటరీ రమాదేవి తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులు ఆయా శాఖ ప్రభుత్వ కార్యాలయంలో త్రివర్ణ పథకాన్నిఆవిష్కరించిన అనంతరం వారుమాట్లాడుతూ గణతంత్రం అంటే కేవలం హక్కులు మాత్రమే కాదని..బాధ్యతలు కూడా అని ప్రతి భారతీయుడు తెలుసుకోవాలని!దేశాభివృద్ధిలో మన వంతు పాత్ర పోషించినప్పుడే రాజ్యాంగ ఆశయాలు నెరవేరుతాయిని తెలియజేస్తూ,అవినీతి రహిత సమాజం కోసం ప్రతి భారతీయుడు కృషి చేయాలని,ముఖ్యంగా దేశ సరిహద్దుల్లో కాపలా కాసే సైనికులు,దేశానికి వెన్నెముకైన రైతులు,దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న శాస్త్రవేత్తల కృషి,సేవలు భారతదేశ ప్రజలందరికీ ఆదర్శనీకమని కొనియాడుతూ,77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో ఆటపాటలతో సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు, ప్రైవేటు పాఠశాలలో అంగరంగ వైభవంగా 77వ గణతంత్ర దినోత్సవాన్ని ప్రోత్సహించుకొని, శ్రీ సంగమేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూల్, శ్రీ వాణి స్కూల్, వివేకానంద స్కూల్, జాగృతి ప్రైవేటు పాఠశాల యందు రిపబ్లిక్ డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కూడేరు మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీ సచివాలయా నందు ప్రజాప్రతినిధులు సర్పంచులు, ఎంపిటీసీలు, తెలుగుదేశం,, బిజెపి,జనసేన,వైఎస్ఆర్సిపి రాజకీయ పార్టీ నాయకులు గణతంత్ర దినోత్సవ వేడుకలలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## వైకాపా కార్యాలయంలో
# ఘనంగా గణతంత్ర వేడుకలు
### జెండా ఆవిష్కరించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య

**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :** భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కళ్యాణదుర్గం పట్టణంలోని వై కా పా కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వై కా పా సమన్వయకర్త తలారి రంగయ్య ముఖ్యఅతిథిగా హాజరై, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తలారి రంగయ్య మాట్లాడుతూ.. దేశానికి రాజ్యాంగం అందించిన హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని పిలుపునిచ్చారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం కృషి చేసిందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయ సాధనలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మారుతమ్మ ఆంజనేయులు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడగట్టు నారాయణ వివిధ మండలాల కన్వీనర్లు ఎంపీపీలు జడ్పిటిసిలు స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు అనుబంధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## నలంద డిగ్రీ కళాశాలలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని నలంద డిగ్రీ కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలుత జాతీయ జెండా పతాకావిష్కరణ చేశారు. ముఖ్య అతిథిగా కళాశాల కరస్పాండెంట్ కే.బి. చౌదరి, ప్రిన్సిపాల్ కే రమణ కుమార్, కే. నరేంద్ర చౌదరి హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాలలో పాటల పోటీలు, వ్యాసరచన పోటీలు, క్రికెట్, వాలీబాల్, టెన్నికాయిట్, షటిల్ పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులందరికీ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ కేవలము పాఠాలను అభ్యసించడమే కాకుండా క్రీడలు రాణించడం ద్వారా మానసిక వికాసంతో పాటు వివిధ రంగాలలో పోటీపడి ఉద్యోగాలు సంపాదించుకోవడం చాలా సులభం అవుతుందని ప్రిన్సిపాల్ తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థినీ, విధ్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కక్కలపల్లి గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారికి ఉత్తమ సేవలకు ప్రశంస పత్రం

### –జిల్లా కలెక్టర్, డిపివోల నుంచి అందుకున్న యూ. హిదయతుల్లా



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** విధి నిర్వహణలో అందించిన సేవలను గాను అనంతపురము రూరల్ మండలం కక్కలపల్లి గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి యూ.హిదయతుల్లా సోమవారం జిల్లా కేంద్రంలోని పీటిసి మైదానంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ విష్ణుచరణ్, డిపివో నాగరాజు నాయుడుల నుంచి ఉత్తమ సేవా ప్రశంసపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో తాను సేవలను గురించి.. ఉత్తమ అధికారిగా ప్రశంస పత్రం అందుకోవడం సంతోషంగా ఉందని, ఈ అవార్డుతో తనపై మరింత బాధ్యత పెరిగిందని, ప్రజలకు, పంచాయతీ అభివృద్ధికి, పథకాల అమలుకు వేగవంతమైన సేవలు అందిస్తానని ఆయన తెలిపారు. అవార్డు రావడంపై హిదయతుల్లా పైస్థాయి అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రైవేట్ విద్య సంస్థల్లో రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టేందుకు
# కేంద్రం ఒత్తిడి తీసుకురావాలి

### – తెలుగు రాష్ట్రాల ఎంపీలకు ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం విజ్ఞప్తి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** మరో మూడు రోజుల్లో పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీలకు రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు కేంద్రంపై ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల ఎంపీలు ఒత్తిడి తీసుకురావాలని ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం విఎం రవిశంకర్ విజ్ఞప్తి చేశారు. సోమవారం నగరంలోని ఎన్జీవో కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రిజర్వేషన బిల్లు అంశంపై నాలుగు నెలల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగు రాష్ట్రాల లోక్‌సభ, రాజ్యసభ్యులను కలసి అసోసియేషన్ వినతిపత్రం



అందచేశామన్నారు. గత ఆగస్టు నెలలో విద్యారంగం పై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ రిపోర్టులో రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 ( 5) ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు అన్ని విద్యాసంస్థల తో పాటు ప్రైవేట్ విద్యా సంస్థలు కూడా రిజర్వేషన్ అమలు చేయడానికి సిఫారసు చేసిందని గుర్తు చేశారు. దేశంలో ప్రవేటు విద్యాసంస్థలను విపరీతంగా పెరుగుతున్నాయని, కాని ఎస్సీ, ఎస్టీ బీసీలు మాత్రం రిజర్వేషన్ లేకపోవడం ఆర్థిక స్తోమత లేక వాటిలో చేరలేకపోతున్నారన్నారు. 2008 వ సంవత్సరంలో సుప్రీంకోర్టు కూడా రిజర్వేషన్లకు అనుగుణంగా తీర్పు ఇచ్చిన, రాజ్యాంగ సవరణ జరిగి 11 సంవత్సరాలు గడిచిన ప్రభుత్వం ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడం విచారకరమని ఆయన తెలిపారు.

# కె శివరంలో వికసిత భారత్ - జీ రామ్ జీ గ్రామసభ

**అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 26:** మండల పరిధిలోని కె శివరం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శి నాగమణి మరియు ఉపాధి హామీ శ్రామికుల నేతృత్వంలో వికసిత భారత్ – జీ రామ్ జీ గ్రామసభ అవగాహన సదస్సు ను నిర్వహించారు. వారు మాట్లాడుతూ 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చే లక్ష్యంలో భాగంగా గ్రామీణ ఉపాధిని ఆధునీకరించే కార్యక్రమం ఇది ఎంజీఎన్ఆర్ఇజీఏ స్థానంలో వచ్చిన చట్టం, ఇక్కడ పని దినాలను 100 నుండి 125 రోజులకు పెంచడం జరిగిందని తెలియజేశారు. ఈ సభల ద్వారా కూలీలకు వేతన భద్రత, నిరుద్యోగ భృతి మరియు డిజిటల్ పర్యవేక్షణపై అవగాహన కల్పిస్తారు. వికసిత భారత్ – జీ రామ్ జీ గ్రామసభ ముఖ్య ఉద్దేశ్యమని అలానే ఉపాధి పెంపు గ్రామీణ కుటుంబానికి 125 రోజుల చట్టబద్ధమైన వేతన ఉపాధి హామీ కల్పించడం జరిగిందన్నారు. పని-ఆధారిత భద్రత పని లేని పక్షంలో నిరుద్యోగ భృతి మరియు వేతనాల జాప్యానికి పరిహారం చెల్లించే విధానాన్ని వివరించారు. డిజిటల్ అమలు విదానం ఐఇసి విబి – జి రామ్ జి యాప్



ద్వారా గ్రామసభ వివరాలను పారదర్శకంగా నమోదు చేయడం జరుగుతుందని, ఇందులో ప్రజా భాగస్వామ్యం గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు 2047 లక్ష్యాలపై ప్రజలకు అవగాహన కల్పించడం. ఈ చట్టం గ్రామీణ జీవనోపాధిని పెంపొందించడం ద్వారా దేశాభివృద్ధికి దోహదపడుతుందని పంచాయితీ కార్యదర్శి నాగమణి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి ఈరన్న, డీలర్లు, చెరువు ఆయకట్ట సంఘం అధ్యక్షులు మరియు కూటమి నాయకులు, ఉపాధి హామీ కార్మికులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ లు గిరీష్, మంజునాథ్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.






# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

అగళి మేజర్ న్యూస్ : 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అగళి మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు, తహ సిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సుబ్బారావు పతకావిష్కరణ చేశారు. బీసీ హాస్టల్ లో సికిందర్ భాష పథకావిష్కరణ చేయగా,స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ శోభారాణి పతాస్కరణ చేశారు. జడ్పిటిసి ఉమేష్ మండల పరిషత్ కార్యాలయం, రెవిన్యూ కార్యాలయం అగళి, మధూడి, ఇనగలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవం వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జడ్పిటిసి ఉమేష్ బహుమతులు ప్రధానం చేశారు. ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని పోటీలో గెలుపొందిన నలుగురు బాలికలకు జెడ్పిటిసి ఉమేష్ బ్యాగులను అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ చంద్రశేఖర్, ఏఎస్ఐ శ్రీరాములు, వీఆర్వోలు,ప్రకాష్, దొడ్డేగౌడ్, నరసింహమూర్తి, మాజీ ఎంపీపీ నరసింహప్ప, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బూతరాజు నాయకులు,డాబా రంగ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాధాస్వామి స్కూల్లో
# ఘనంగా గణతంత్ర వేడుకలు

**కుందుర్పి (మేజర్ న్యూస్)** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం మండల కేంద్రంలోని శ్రీరాధాస్వామి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ





సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కరస్పాండెంట్ రాజు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం వందలాది మంది విద్యార్థులతో జాతీయ జెండాలను పట్టుకుని దేశ నాయకులు నినాదాలతో ప్రధానవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన స్కౌట్ యూనిట్ విద్యార్థులు ర్యాలీ లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం జరిగిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశీలరాజు పలువురు ఉపాధ్యాయులు గణతంత్ర దినోత్సవప్రత్యేకతను విద్యార్థులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యా యులు రంగనాయకులు, హనుమంతరాయుడు, దిలీప్ కుమార్ ,ఉమాదేవి,హరిత, ప్రతిభ, వీరాదేవి,మౌనిక, మీనాక్షి,కేరళ ఉపాధ్యాయులు ప్రణీతదయల్,షైనీదయల్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



## సరస్వతి విద్య మందిరం లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

హిందూపురం మేజర్ న్యూస్: - స్థానిక పట్టణంలోని శ్రీ సరస్వతీ విద్యా మందిరం లో సోమవారం గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంత ప్రిన్సిపల్ ప్రసాద్ హాజరై జాతీయ జెండాని ఆవిష్కరించారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగము చాలా విశిష్టమైన దని పేర్కొన్నారు. అంతే కాక 7 గురు సభ్యులు గల కమిటీ కి డాక్టర్ అంబేద్కర చైర్మన్ గా పనిచేశారని ఈ రాజ్యాంగం రచించే దానికి 2 సంవత్సరాల 11 నెలలా 18 రోజులు పట్టిందని ,ఇందులో 12 షెడ్యూలు, 448 ఆర్టికల్స్, 22 భాగాలుగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి విద్యా మందిరం అధ్యక్షులు జయప్రకాష్, కార్యదర్శి రత్నయ్య ,కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ గుప్త ,సత్యనారాయణ గుప్త, కరే రమేష్ ,దేవాంగం శంకరప్ప , ఎల్ఐసి నాగరాజ్, నాగేంద్ర ప్రధానోపాధ్యాయుడు ఆనంద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తచెరువు లో సెల్ టవర్ ఎక్కి నిరసన



కొత్తచెరువు మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండల పరిధిలోని కదిరేపల్లి గ్రామ నివాసి లక్ష్మీనారాయణ తన కూతురు శ్రావణి కి 2024 వ సంవత్సరంలో పెళ్లి చేశాడు పెళ్లి జరిగిన కొద్ది రోజులు మాత్రమే తన అల్లుడు కూతుర్ని బాగా చూసుకున్నాడని తర్వాత వాళ్ళిద్దరి మధ్య సమస్యలు గొడవలు ఎక్కువ అవడంతో తన కూతురు శ్రావణి పుట్టింటికి వచ్చేసింది తర్వాత అల్లుడికి వరకట్నం రూపంలో ఇచ్చిన బంగారం మరియు నగదు తనకు ఇప్పించాలంటూ కొత్తచెరువు పోలీస్ స్టేషన్ లో పలమార్లు ఫిర్యాదు చేసిన కొత్తచెరువు సిఐ మారుతి శంకర్ మాకు న్యాయం చేయలేదని బాధిత మహిళ శ్రావణి అన్నారు పోలీస్ స్టేషన్లో మాకు న్యాయం జరగలేదని మనస్థాపానికి గురైన బాధిత మహిళ శ్రావణి తండ్రి అయినటువంటి లక్ష్మీనారాయణ సోమవారం ఉదయం 9 గంటల సమయంలో కొత్తచెరువు మండలం బుక్కపట్నం మార్గంలో ఉన్న బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ఎక్కి తన నిరసను తెలియజేశాడు విషయం తెలుసుకున్న సీఐ మారుతి శంకర్ సంఘటన స్థలానికి చేరుకుని లక్ష్మీనారాయణ కు నచ్చజెప్పి కిందికి దింపే ప్రయత్నం చేశారు

## ఉత్తమ సేవ అవార్డు అందుకున్న ఈవో...



లేపాక్షి మేజర్ న్యూస్ :- ఉత్తమ సేవా అవార్డు కు హిందూపురం నియోజకవర్గం లోని దేవాదాయ శాఖ అధికారి నరసింహమూర్తి ఎంపికయ్యారు, 77 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది. ఈ విషయమై కుటుంబ సభ్యులు, దేవాదాయ సిబ్బంది, పురోహితులు హర్షం వ్యక్తం చేశారు.

## ఉత్తమ అవార్డు అందుకొన్న ఎస్సై మునీర్ అహ్మద్



చిలమత్తూరు మేజర్ న్యూస్ :- శ్రీ సత్య సాయి జిల్లా చిలమత్తూరు మండల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఎస్సై మునీర్ అహ్మద్ కు 77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పుట్టపర్తి లోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు.

### గాంధీజీ సందేశాత్మక యాత్ర కోసం

## రెండు పాటలు విడుదల..

### గాంధీజీ ఔన్నత్యాన్ని చాటే "ఓ మహాత్మా - ఓ మహర్షి" అన్న పాటలు విడుదల..

మడకశిర, మేజర్ న్యూస్: త్యాగమూర్తి స్ఫూర్తి ప్రదాత మహాత్మా గాంధీ యొక్క సందేశాత్మక పాదయాత్రను సిడబ్ల్యుసి సభ్యుడు రఘువీరారెడ్డి చేపట్టనున్న నేపథ్యంలో సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీ మహాత్ముని చరిత్రను తెలియజేసే రెండు పాటలను మాజీ ఎమ్మెల్యే సుధాకర్, స్టేట్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి రామకృష్ణ. ఏఐసీసీ మెంబర్ కేటి,శ్రీధర్ లు కలిసి ఈ పాటలను విడుదల చేశారు. గాంధీజీ ఔనత్యాన్ని చాటి చెప్పే విధంగా రచయిత భారవి రచించిన పాటలను వందేమాతరం శ్రీనివాస్ పాడగా,. ఈ పాటలను వారు విడుదల చేశారు. ఈనెల జనవరి 28వ తేదీన సి డబ్ల్యూ సి మెంబర్ రఘువీరారెడ్డి నీలకంతాపురం నుండి హిందూపురం వరకు పాదయాత్ర చేపట్టనున్న సందర్భంగా ఈ పాటల ద్వారా గాంధీ యొక్క ఔనత్యాన్ని చాటిచెప్పుతూ



పాటలతోను ప్రసంగాలతోనూ ప్రజల్లోకి తీసుకెళ్లడానికి స్వతంత్ర కుటుంబీక సభ్యుడు రఘువీరారెడ్డి పాదయాత్రను చేపట్టనున్నారుఅని వక్తలు తెలిపారు. తొలుత "ఓ మహాత్మా ఓ మహర్షి ఓ మనిషి ఓ మార్గదర్శి" అన్న సందేశాత్మక గీతం తో పాటు "సత్యానికి నీవు ఎదురొస్తే గాంధీజీ " అన్న రెండవ విప్లవ భావోద్వేగ పాటలను విడుదల చేశారు. అదేవిధంగా పాదయాత్ర కార్యక్రమాన్ని ఏ విధంగా ప్రజల మమేకంతో నిర్వహించాలి అన్న అంశంపై కూడా వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి. మండల కన్వీనర్ మంజునాథ్. డాక్టర్ రవి. ఆవుల శీన. తదితరులు పాల్గొన్నారు.





## శివరాత్రికి సీఎంకు,లోకేష్‌కు ఆహ్వానం




అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : విజయవాడ లోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబుని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను వారి నివాసం లో APIIC మెంబెర్ చల్లా లక్ష్మి ప్రసాద్ కలిసి శివరాత్రి రోజున అనంతపురం లో తలపెట్టిన శివ మహోత్సవం కార్యక్రమం కు ఆహ్వానించారు,వారు చాలా మంచి,పెద్ద కార్యక్రమం ను తలపెట్టినందుకు సంతోషం మా కుటుంబం లో ఎవరో ఒకరు హాజరవుతాము అని హామీ ఇచ్చారని అయన తెలిపారు

### ఏబీసీడబ్ల్యూవో రాము నాయక్‌కు

## ఉత్తమ సేవా పురస్కారం



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అనంతపురము డివిజన్ సహాయ సంచాలకులు (ఏబీసీడబ్ల్యూవో) రాము నాయక్ సోమవారం జిల్లా కేంద్రంలోని పిటిసి మైదానంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ విష్ణుచరణ్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి కుష్బు కొఠారి నుండి ఉత్తమ సేవా ప్రశంసపత్రంను అందుకున్నారు. ఈ సందర్భంగా రాము నాయక్ మాట్లాడుతూ విధి నిర్వహణలో మెరుగైన పనితీరును గుర్తించి.. ఉత్తమ అధికారిగా ప్రశంస పత్రం అందుకోవడం సంతోషంగా ఉందని,ఈ ప్రొత్సాహంతో విధి నిర్వహణలో మరింత ఉత్సాహంగా..మెరుగ్గా పనిచేస్తానని ఆయన తెలిపారు.





## ప్రభుత్వ కార్యాలయాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

లేపాక్షి మేజర్ న్యూస్ :- మండల పరిధిలో గల అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ కార్యాలయాల్లో 77వ గణతంత్ర దినోత్స వేడుకలు ఘనంగా జరిగాయి, మండల కేంద్రమైన లేపాక్షి లోని తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ సౌజన్య లక్ష్మి ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు, అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో శ్రీనివాస్ జెండా ఎగరవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు, అనంతరం వారు మాట్లాడుతూ, ఎందరో మహానుభావులు త్యాగం వల్లే మనకు ఈ స్వేచ్ఛ ఉందని వారు తెలిపారు , రాజ్యాంగం వల్ల మనకు ఎన్నో లాభాలు ఉన్నాయని అన్నారు , ఈ కార్యక్రమంలో తహసిల్దార్ , ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### రాజ్యాంగం నిర్మించుకున్న రోజే మనకు

## నిజమైన స్వాతంత్ర్యం

**ఘనంగా ఎస్ ఎస్ వై వి ఎన్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు**



చిలమత్తూరు మేజర్ న్యూస్:- "రాజ్యాంగం నిర్మించుకున్న 1950 జనవరి 26 నే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చింది" అని ఎస్ ఎస్ వై వి ఎన్ పాఠశాల కరెస్పాండెంట్ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎం ఈ ఓ లు హనుమంత రెడ్డి, సల్మాన్ రాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.జండా వందనం, జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు అర్పించిన తర్వాత వారు ప్రసంగించారు. 1947 ఆగస్టు 15 న బ్రిటిష్ పాలన నుంచి స్వాతంత్ర్యం పొందినా, 1950 జనవరి 26న రాజ్యాంగం ఏర్పడి భారత్ గణతంత్ర రాజ్యంగా అవతరించిందని తెలిపారు. అంబేద్కర్ నేతృత్వంలో రూపొందిన ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం స్వేచ్ఛ, సమానత్వం, న్యాయానికి సాక్ష్యమని, గణతంత్రం హక్కులతో పాటు బాధ్యతలను కూడా అర్థం చేస్తుందని చెప్పారు. యువత శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముందుండి, అవినీతి రహిత సమాజం కోసం కృషి చేయాలని సూచించారు.ఎన్ సీ సీ, స్పోర్ట్స్ విద్యార్థుల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



## ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ జన్మదిన వేడుకలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్, మాజీమంత్రి జవహర్ బాబు జన్మదిన వేడుకలను సోమవారం నగరంలోని జిల్లా పరిషత్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. తొలుత దళిత సంఘాల నాయకులు కేక్ కట్ చేసి.. హ్యాపీ బర్త్డే జవహర్ బాబు అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ షెడ్యూల్ కులాల హక్కుల కోసం... వివక్ష లేని.. కుల రహిత సమాజమే లక్ష్యంగా జవహర్ బాబు ఆధ్వర్యంలో ఎస్సీ కమిషన్ పనిచేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయాలకు అనుకూలంగా పనిచేస్తుందని కొనియాడారు. రాజకీయాలకు అతీతంగా నిరుపేద దళితులకు న్యాయం చేస్తూ వ్యవస్థ మార్పు కోసం ఎస్సీ కమిషన్ శ్రమిస్తూ దళితులను రాజకీయంగా... జవహర్ బాబు మరింత ఉన్నత ఎత్తుకు ఎదగాలని వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కేపీ నారాయణస్వామి, చిన్న పెద్దన్న , చెన్నంపల్లి ఓబులేసు, మద్దుల చెరువు మల్లి, టీచర్ల రామచంద్ర, సి సి ఓబులేష్, చెర్లోపల్లి రామంజి, రేకులకుంట, నల్లప్ప ,సి సంజీవులు మురళీకృష్ణ, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశం

**లేపాక్షి మేజర్ న్యూస్ :-** శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 14 నుండి 18 వరకు జరుగు కార్యక్రమం ఏర్పాట్లు గురించి గ్రామస్తులతో చర్చించడానికి నేడు సమావేశం ఏర్పాటు చేసినట్లు ఈవో నరసింహమూర్తి పేర్కొన్నారు , ఉదయం 11 గంటల నుండి సమావేశం ప్రారంభమవుతుందని ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు హాజరుకావాలని ఆయన కోరారు.

## ఉత్తమ సేవా వార్డుకు ముగ్గురు ఎంపిక...

**లేపాక్షి మేజర్ న్యూస్:-** ఉత్తమ సేవా వార్డుకు లేపాక్షి మండలం నుంచి వివిధ శాఖల నుంచి ముగ్గురు ఎంపిక అయ్యారు తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఆర్ఐ ప్రమీల, కోడిపల్లి, పులమతి పంచాయతీలకు



చెందిన సిరికల్చర్ టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసులు, విద్యుత్ శాఖ నుంచి లైన్ ఇన్స్పెక్టర్ పని చేస్తున్న వై చంద్రశేఖర్ రెడ్డి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఉన్నతాధికారులు వారికి అభినందనలు తెలిపారు .

## గ్రామ గ్రామాలలో గణతంత్ర వేడుకలు

**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** రాయదుర్గం మండలంలో అన్ని గ్రామ గణతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు గ్రామ పరిధిలో గల సచివాలయాలు పాఠశాలలో మరియు ప్రాథమికోన్నత పాఠశాలలో గణతంత్ర వేడుకలను జరుపుకునే దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన నాయకులను మరియు రాజ్యాంగం రచయిత దాదాసాహెబ్ అంబేద్కర్ గారిని స్మరిస్తూ జెండా ఆవిష్కరించి దేశభక్తిని చాటుకున్నారు




### ఘనంగా 77 వ ఘనతంత్ర

# దినోత్సవ వేడుకలు

**మడకశిర,, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం వద్ద సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సింగిల్ విండో డైరెక్టర్ చంద్రశేఖర్, నరసింహప్ప ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా జాతీయ జెండాను వారు ఎగరవేసి వందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తొలుతగా దేశ ప్రజలకు, పౌరులకు వారు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ నాయకులు పోరాడి మనకు స్వాతంత్రం అందించారన్నారు. సుభాష్ చంద్రబోస్,ఝాన్సీలక్ష్మీబాయి,రా ణా ప్రతాప్ సింగ్,భగత్ సింగ్,అల్లూరి సీతారామరాజు ఎందరో వీరుల త్యాగఫలం వలన మనకు స్వతంత్రం లభించిందన్నారు. బ్రిటీష్ పాలనలో బ్రిటిష్ విధానాలు అమలులో ఉన్నందున ఆ విధానాలు నచ్చక సమర యోధులు ఆలోచించి మన రాజ్యాంగ పరిషత్ కమిటీని ఏర్పాటు చేశారన్నారు. ఆ కమిటీకు డాక్టర్ రాజేంద్రప్రసాద్ ను, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన వహించి, ఎన్నో దేశాలు తిరిగి ఆ దేశాలలోని మంచి విధానాలను ఎంచుకుని రాష్ట్రాల నుంచి



వచ్చిన ప్రతిపాదనలు సుదీర్ఘంగా చర్చించి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు 1950 జనవరి 26న 72 అధికరణలు ఇరవై రెండు భాగాలు 9 షెడ్యూల్ అమలు చేసారన్నారు. ఉత్తరప్రదేశ్లోని సారనాథ్ లో అశోక చక్రవర్తి స్థాపించిన స్థూపం నుండి అశోక చక్రం మువ్వన్నెల జెండా లోని నాలుగు సింహాల గుర్తును జాతీయ పతాకంలో పొందుపరిచి జెండాను ఎగురవేశారన్నారు. దేశం పట్ల సమాజం పట్ల కుటుంబం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా దేశ పౌరులను వారు కోరారు. ఈ కార్యక్రమం లో సొసైటీ సీఈవో సురేష్, సిబ్బంది హరినాయక్. హరి. సవిత. మూర్తి. తదితరులు పాల్గొన్నారు.



### ఘనంగా77వ గణతంత్ర

# దినోత్సవ వేడుకలు

**గుమ్మగట్ట,మేజర్ న్యూస్:** సోమవారం గుమ్మగట్ట మండలం పరిషత్ కార్యాలయం నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎంపీడీవో జాతీయ పతాకాన్ని ఎగరవేశారు ఈ సందర్భంగా ఎంపీడీవో జయరాములు మాట్లాడుతూ, జనవరి 26 భారతదేశ రాజ్యాంగం అమలులోకి వచ్చిన గొప్ప దినమని, ఈరోజు మన దేశాన్ని మనమే పరిపాలించుకునే హక్కును రాజ్యాంగం కల్పించిందని పేర్కొన్నారు. రాజ్యాంగంలో హక్కులతో పాటు బాధ్యతలు కూడా పొందుపరిచారని, ప్రతి పౌరుడు హక్కుల గురించి మాట్లాడుతున్నప్పటికీ తమ బాధ్యతలను మర్చిపోతున్నారని గుర్తు చేశారు. ప్రతి భారత పౌరుడు ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ, సమాజంలో ఉన్న ఆర్థిక అసమానతలను తొలగించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో హనుమంతప్ప, రాజసింహ, ఎంపీపీ భవాని కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### గణతంత్ర దినోత్సవం సందర్భంగా

# విద్యార్థులకు కిట్ల పంపిణీ

--గొల్ల మారనపల్లి రామచంద్రప్ప

**అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 26:** మండల పరిధిలోని గొల్ల మారనపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలుగుదేశం పార్టీ నాయకుడు గొల్ల మారన్న పల్లి రామచంద్రప్ప 30 మంది విద్యార్థినీ విద్యార్థులకు విద్యార్థుల కిట్ల ను పంపిణీ చేశారు. ఉపాధ్యాయ సిబ్బంది మరియు రామచంద్రప్ప విద్యార్థులతో కలిసి త్రివర్ణ పతకాన్ని ఎగరవేసి గౌరవ వందనం సమర్పించారు. విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టి అనంతరం జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పరాయి పాలన నుంచి ఎంతోమంది త్యాగధనుల పోరాటాల ఫలితంగా భారతదేశ స్వాతంత్రం సాధించిందని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. బోలో భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ శాంతి ఈరన్న, డీలర్ తిరుమలేష్, చిక్కన్న, టెంపర్ రంగనాథ్, అంగన్వాడి కార్యకర్త గిరిజమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ గౌడ రంగప్ప మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బజరంగి టోర్నీలో ఎస్ రాయపురం జట్టు ఛాంపియన్స్




**అగళి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హుళ్లికేరా గ్రామసమీపంలోని క్రీడామైదానంలో మూడు రోజులపాటు నిర్వహించిన బజరంగి క్రికెట్ పోటీలలో ఎస్. రాయపురం జట్టు విన్నర్ గా నిలిచింది, ఫైనల్ మ్యాచ్లో ముక్కడంపల్లి జట్టు,ఎస్. రాయపురం జెట్టు తలపడగా మొదటి బ్యాటింగ్ చేసి న ఎస్. రాయపురం జట్టు ఆరు ఓవర్లకు 56 పరుగులు చేశారు, తర్వాత




బ్యాటింగ్ చేసిన ముక్కడంపల్లి జట్టు ఆరు ఓవర్లకు గాను 37 పరుగులు చేశారు, దీంతో ఎస్. రాయపురం జట్టు విజయం సాధించింది, జట్టు నాయకుడు రాజు ప్రిన్స్ ట్రోఫీని అందుకున్నారు. మొదటి బహుమతి కింద 40,000 రూపాయల నగదుతోపాటు ట్రోఫీని అందించారు, రన్నర్ జట్టు ముక్కడంపల్లి జట్టుకు 20 వేల రూపాయల నగదుతోపాటు ట్రోఫీని అందించారు, మూడవ బహుమానంగా జట్టుకు పదివేల రూపాయల నగదు ట్రోఫీని ప్రధానం చేశారు, ఈ సందర్భంగా జట్టుకు సహకరించిన ఆటగాళ్లకు ప్రజలకు ఆర్గనైజర్ లు బజరంగి ఫ్రెండ్స్ జట్టు సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## వైసిపి జిల్లా కార్యాలయంలో 77వ గణతంత్ర వేడుకలు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో 77వ గణతంత్ర వేడుకలు పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్? బీఆర్? అంబేద్కర్? చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జాతీయ జెండాను వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాజ్యాంగం సమాన హక్కులు, సమాన అవకాశాలను అందరికీ కల్పించిందని చెప్పారు. ఈ రోజు దేశమంతా డాక్టర్? బీఆర్? అంబేద్కర్? రచించిన రాజ్యాంగం అమలు అవుతుంటే ఆంధ్రప్రదేశ్?లో మాత్రం రెడ్?బుక్? రాజ్యాంగం అమలు చేస్తున్నారన్నారు. రాజ్యాంగ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వ నిరంకుశ వైఖరిపై గాంధీజీ చూపిన మార్గంలో వైఎస్? జగన్? నాయకత్వంలో తమ పార్టీ ముందుకు వెళ్తోందని చెప్పారు. వైఎస్? జగన్? సీఎంగా ఉన్న సమయంలో డాక్టర్? బీఆర్? అంబేద్కర్?ను గౌరవిస్తూ దేశానికే తలమానికంగా 206 అడుగుల ఎత్తుతో విజయవాడలో మహనీయుడైన అంబేద్కర్? విగ్రహాన్ని ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. బీఆర్? అంబేద్కర్? సిద్ధాంతాలు, ఆశయాలు, ఆలోచనలకు అనుగుణంగా వైఎస్?ఆర్? కాంగ్రెస్? పార్టీ ముందుకెళ్తుందని స్పష్టం చేశారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రాప్తాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ , రాజకీయ పార్టీల , సచివాలయాల కార్యాలయాల్లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా జరుపుకున్నారు . స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ పంపుకొండ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి తెదేపా నాయకులు స్వాతంత్ర సమరయోధులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగఫలమే భారతదేశ స్వాతంత్రం అని స్వాతంత్ర సమరయోధులను వారి జీవితాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని సమాజానికి సేవలు అందించాలని అన్నారు . అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించి స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను వివరించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గంగలకుంట కిష్ట, సర్పంచ్ తిరుపాల్ , తెదేపా నాయకులు సాకే జయరాముడు, సాకే నారాయణస్వామి, బాలకృష్ణ, గంగాధర , నాగభూషణ ,ఆంజనేయులు, వెంకట్ రాముడు తదితరులు అధికారులు పాల్గొన్నారు .

## శ్రీ చైతన్య లో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం కమ్మ భవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 77వ రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు శ్రీ చైతన్య విద్యాసంస్థల అనంతపురం జోన్ ఏజీఎం సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి జెండా ఎగురవేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విశ్వనాథ్, కోఆర్డినేటర్లు రాధాకృష్ణ, తిరుమలేష్, ఇర్షాద్ అహ్మద్, నాగభూషణం, డీన్ మరియు ఇన్చార్జ్ భవిత మరియు చెన్న కృష్ణ రెడ్డి, క్యాంపస్ ఏవో రామకృష్ణ,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



### వైసిపిని వీడి
# తెదేపాలో చేరికలు

**మడకశిర, మేజర్ న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని అమరాపురం మండల కేంద్రానికి చెందిన వైఎస్ఆర్‌సిపి ముస్లిం మైనార్టీ నాయకులు సాదత్తు, సాహిద్, అబ్దుల్, ఖాసిం, సిద్దిక్ మహమ్మద్ , జిలాన్ ,సుభాని ,దాదు, నూర్ ఇర్ఫాన్ ,వీరితోపాటు 20 కుటుంబాలు వైసిపిని వీడి తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు. స్థానిక పట్టణంలోని బాలాజీ నగర్ లో ఉన్న తెదేపా కార్యాలయంలో సోమవారం పార్టీలోకి చేరిన నాయకులకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అమరాపురం లో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసే విధంగా నాయకులందరూ సమన్వయం చేసుకొని పనిచేయాలని ఆయన నాయకులకు సూచించారు. అనంతరం ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక అభివృద్ధి



కార్యక్రమాలు చేపడుతున్నారని, ముస్లిం మైనార్టీల కోసం ప్రత్యేకంగా షాది మహల్ ఏర్పాటు హిమాములు , మౌజులకు, గౌరవ వేతనం వంటి అనేక కార్యక్రమాలు కూటమి ప్రభుత్వంలో ప్రవేశ పెట్టారన్నారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, తాలూకా బీసీ సెల్ అధ్యక్షు ప్రసాద్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, మైనార్టీ నాయకులు సింగల్ విండర్ డైరెక్టర్ దాదు, మాజీ తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జై కుమార్, నాయకులు పాల్గొన్నారు.

### ఘనంగా అమ్మాజీ ఏలు
# మందమ్మ దేవత జల్ది పూజ

**అగళి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని హుల్లెకెర గ్రామంలో వెలసిన శ్రీ అమ్మాజీ ఏలు మందమ్మ దేవతకు సోమవారం అక్కల కట్టె దగ్గర జల్ది పూజ కార్యక్రమాన్ని దేవస్థానం ఆలయ కమిటీ వారు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి అక్కల కట్టే దగ్గర అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసే ఉయ్యాల పల్లకి సేవ కార్యక్రమన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉల్లేకెర దేవరహళ్లి గ్రామం ఆడబిడ్డలకు ప్రసాద వినియోగం, అమ్మవారికి తల్లి, బిడ్డలు సహా తలనీలాలు సమర్పించారు. ఈ దేవస్థానానికి ముఖ్యంగా కొగ్గేనరు గుడికట్టు కు చెందినవారు



అధిక సంఖ్యలో జాతరకు హాజరై అమ్మవారికి హారతులు సమర్పించి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరుగాంచిన



అమ్మాజీ ఏలు మందమ్మ దేవతకు ఆలయ పూజారులు, చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవరహళ్లి పౌలి దగ్గర అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామం పురవీధుల గుండా అమ్మవారిని ఊరేగించా రు. జలధి ఉత్సవం సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పల్లె ప్రజలను పశు సంపదను పంట పొలాలను కాపాడేది అమ్మాజీ ఏలు మందమ్మ దేవత నేనని ఇక్కడిప్రజలు గట్టి నమ్మకం. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, ఆలయ కమిటీ మెంబర్లు ఆలయ పెద్దలు కొగ్గేనరు గుడి కట్టు భక్తులు, ఉల్లేకెర దేవరహళ్లి గ్రామస్తులు అధిక సంఖ్యలో బక్తాదులు పాల్గొన్నారు.

### శ్రీ సాయి విద్యా కేతన్‌లో
# ఘనంగా గణతంత్ర దినోత్సవం



**అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 26:** మండల కేంద్రంలోని స్థానిక శ్రీ సాయి విద్యానికేతన్ ప్రైవేట్ పాఠశాల నందు గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుంచిటీ ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ మరియు సింగల్ విండో ప్రెసిడెంట్ గణేష్, పాఠశాల యాజమాన్యం కమిటీ సభ్యులు నాగవనపల్లి మంజునాథ్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారని, ప్రతి సంవత్సరం జనవరి 26ను భారత గణతంత్ర దినోత్సవంగా



జరుపుకుంటున్నామన్నారు. 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి (1935) బదులు భారత రాజ్యాంగం దేశపరిపాలనకు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారని తెలియజేశారు. భారత రాజ్యాంగ సభలో 1949 నవంబరు 26న రాజ్యాంగం ఆమోదం పొందగా భారతదేశం స్వతంత్ర గణతంత్రంగా ఆవిర్భవించేందుకు 1950 జనవరి 26లో దీనిని ఒక ప్రజాతంత్ర పరిపాలన పద్ధతితో పాటుగా అమలులోకి తీసుకురావాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో ముందుగా జాతీయ నాయకుల చిత్ర పాటలకు పూజలు నిర్వహించి అనంతరం జాతీయ జండా ఎగురవేసి అనంతరం జరిగిన కార్యక్రమంలో అలా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రఘూ, డీలర్ సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి, నరసిగౌడ్, బాలాజీ, రాజు, పార్ధసారథి, గురు సిద్దప్ప, వీరపసముద్రం మంజన్న, చెన్నప్ప, పవన్ ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు.

## గణతంత్రదినోత్సవ సందర్భంగా జాగృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛ కూడేరు

**కూడేరు మేజర్ న్యూస్:-** కూడేరు మండలం స్థానిక జాగృతి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్నిపురస్కరించుకొని కలగళ్ల రోడ్డు లో ఉన్న సంగమేశ్వర స్వామి ఆర్చ్ నుండి సుంకులమ్మ గుడి వరకు దాదాపుగా 90 మొక్కలను రోడ్డుకి ఇరువైపులా నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో కుల్లాయి స్వామి, ఏపీవో పోలేరయ్య, పంచాయతీ సెక్రెటరీ రమాదేవి, గ్రామపంచాయతీ సర్పంచ్ అనితమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు, మాట వెంకటేష్, జయప్రకాష్ గౌడ్, చిన్న ఈశ్వరయ్య,జాగృతి ఫౌండేషన్ వారు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించడానికి కంచెను ఏర్పాటు చేసి వారానికి రెండు రోజులు నీళ్లు కూడా ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చారు. అలాగే గ్రామంలో పచ్చదనం మరియు పరిశుభ్రత మెరుగుపరిచే కార్యక్రమాలను నిరంతరంగా చేస్తామని జాగృతి సంస్థ వారు



ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజాప్రతినిధులు తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ,ఇలాంటి మంచి కార్యక్రమాలకి పూర్తిగా మా వంతు సహకారం అందిస్తామని చెప్పడం జాగృతి ఫౌండేషన్ ట్రస్ట్ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి ఫౌండేషన్ ట్రస్ట్ సభ్యులు పురుషోత్తం, జాగృతి పచ్చతోరణ సమన్వయకర్త ఆంజనేయులు జాగృతి పాఠశాల విద్యార్థులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## జమ్మానిపల్లి పాఠశాలలో ఘనంగా77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..

### – ఆకట్టుకున్న సుభాష్ చంద్ర బోస్ వేష దారణ



**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర మండలం గౌడనహల్లి పంచాయితీ లోని జమ్మానిపల్లి ఎంపీపీ పాఠశాల లో 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేసి స్వాతంత్ర్య సమర యోధుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం దేశ భక్తిని పెంపొందించే విషయాలు గణతంత్ర దినోత్సవ విషయాల గురించి ఉపాధ్యాయులు వివరించారు గణతంత్ర దినోత్సవం సందర్భంగా సుభాష్ చంద్రబోస్ వేషధారణ ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు సురేష్ శశాంక్ విద్యాకమిటీ చైర్మన్ లు వైస్ చైర్మన్ లు కమిటీ సభ్యులు యానిమేటర్ గ్రామస్తులు పూర్వ విద్యార్థులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## కోటిపి జెడ్ పీ హెచ్ ఎస్‌లో 77వ గణతంత్ర దినోత్సవం

**హిందూపురం మేజర్ న్యూస్:** హిందూపురం మండలం కోటిపి గ్రామం జెడ్ పీ హెచ్? ఎస్?లో ఏహెచ్ఓ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఫౌండేషన్ సభ్యులు రైటింగ్ ప్యాడ్?లు, పెన్?లు, పెన్సిల్?లు, జామెట్రీ బాక్సులు అందజేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ హిందూపురం అధ్యక్షుడు బాలకృష్ణ తోటి సభ్యులు మాట్లాడుతూ, భారత రాజ్యాంగంలోని హక్కులు, బాధ్యతల గురించి ప్రతి వ్యక్తి తెలుసుకొని దేశ అభివృద్ధికి కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, ఫౌండేషన్ సభ్యులు బాల, రోహిత్, శేఖర్, కుమార్, బాబాసుహైల్, నవీన్, దినేష్, ప్రదీప్, మూర్తి, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా భారత ఘనంగా భారత 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీ శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు సోమవారం భారత 77వ గణ తంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రధానంగా రెండు జాతీయ పండుగలు ఉన్నాయి. అందులో ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం రెండు జనవరి 26 గణతంత్ర దినోత్సవం. గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రతి భారతీయుడు ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల అధినేత మోమిన్ సలీం భాష జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పోలీస్ అధికారులకు అవార్డులు అందజేత..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** - గణతంత్ర దినోత్సవ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ తో పాటు ఎస్పీ సతీష్ కుమార్ లు పలువురు పోలీసు అధికారులకు అవార్డులు అందజేశారు. పెనుకొండ డిఎస్పి నర్సింగప్ప, నంబుల పూల కుంట ఎస్సై నరసింహుడు, కియా ఎస్సై రాజేశ్ తో పాటు పలువురు పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. అదేవిధంగా పుట్టపర్తి పట్టణానికి చెందిన ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు రాజీవ్ జూ4 మార్గదర్శిగా బంగారు కుటుంబాల కృషికి తన వంతు సహకారం అందించగా కలెక్టర్ ప్రశంసా పత్రం అందజేశారు.






## 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



**అమడగూరు, మేజర్ న్యూస్ :** 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ రామనాథరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవవందనం చేశారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు. అలాగే ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యా సంస్థలపై అధికారులు జాతీయ జెండాను ఎగురవేసి జాతీయజెండాకు సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా నే గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమాలలో అన్నిశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## వైస్సార్సీపీ రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామికి ఘన సన్మానం



**మడకశిర, మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శిగా సీనియర్ నాయకులు నీలకంఠాపురం తిప్పేస్వామిని పార్టీ అధిష్టానం నియమించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సోమవారం వైయస్సార్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి ని దళిత నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు దళిత నాయకులు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ రవి, డీలర్ మంజునాథ రమేష్, సుల్తాను, చాంద్బాషా నరసింహమూర్తి, దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలుత జాతీయ జెండాను ఎంపీడీవో పి దివాకర్ ఎగరవేశారు. అనంతరం మహాత్మా గాంధీ, బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు ఎంపీపీ గుజ్జుల వరలక్ష్మి, జడ్పిటిసి జూటూరు చంద్రకుమార్, వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డిలు ఘటించారు. ఈ సందర్భంగా వారు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు , పిఆర్ జేఈ వెంకట శేషయ్య , ఎంఈఓ వెంకట స్వామి, ఏపీవో నాంచారమ్మ, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## సోములదొడ్డి పంచాయతీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం సోముల దొడ్డి గ్రామపంచాయతీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలుత జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్, ఎంపీటీసీ లక్ష్మి , రాచానపల్లి సింగిల్ విండో ప్రెసిడెంట్ పాములాయి రఘు, స్థానిక టిడిపి నాయకులు నాయకులు రాము, విజయ్ కుమార్, నాగిలింగ రెడ్డీ, దాసరి వేణుగోపాల్,చల్లా నాయుడు వార్డ్ సభ్యులు వెంకటరామి రెడ్డి, సచివాలయం ఉద్యోగులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### దేశ ఐక్యత, సమగ్రతకు

## అందరూ కృషి చేయాలి

### – తాసిల్దార్ లక్ష్మీనరసింహం, ఎస్సై వలీ భాష



**అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 26:** మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం మరియు పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను తాసిల్దార్ లక్ష్మీనరసింహ మరియు తోటి రెవెన్యూ సిబ్బందితో కలిసి అలానే స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ వలి భాష మరియు వారి సిబ్బంది, విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ప్రజలకు గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పరాయి పాలన నుంచి ఎంతో మంది త్యాగధనుల పోరాటాల ఫలితంగా భారతదేశం స్వాతంత్ర్యం సాధించిందని అన్నారు.



పటిష్టమైన రాజ్యాంగ రూపకల్పన ద్వారా ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం కల్పించిన రోజు 1950 జనవరి 26న గణతంత్ర దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమని తెలిపారు. ప్రతి పౌరుడు “నా దేశం -- నా బాధ్యత” అనే భావనతో దేశాన్ని రక్షించుకోవాలని, దేశం పట్ల గౌరవాన్ని పెంపొందించుకుని సమానత్వాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ పాల్, వేసే రామాంజనేయులు, డీలర్స్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, మండల్ సర్వేర్ పుట్టరాజు, సత్యరత, రవికుమార్, రవి రెవిన్యూ సిబ్బంది మరియు పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## వైఎస్ఆర్సిపి పార్టీ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత

**మడకశిర, రూరల్ న్యూస్:** మండల పరిధిలోని ఆమిదాలగొంది గ్రామానికి చెందిన సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకుడు నరసింహప్ప అనారోగ్యంతో బాధపడుతూ గత కొద్ది రోజుల క్రితం మృతి చెందాడు. మృతుని కుటుంబానికి అండగా ఉండాలనే సంకల్పంతో నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి పార్టీ ఆధ్వర్యంలో సర్పంచ్ గీత అంజన మూర్తి చేతుల మీదుగా మృతుని భార్య బసమ్మకు సోమవారం నాయకులు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం గా అందజేశారు..పార్టీ కోసం నరసింహప్ప అహర్నిశలు ఎనలేని కృషిచేశారని, ఆయన పార్టీ కోసం చేసిన సేవలను ఎప్పటికి మరువలేనివని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మని పల్లి నరసింహమూర్తి, ప్రధాన కార్యదర్శి టి.డిపల్లి రంగనాథ్, తాలూకా బూత్ కమిటీ మేనేజర్ మల్లికార్జున, నాయకులు శ్రీరామప్ప, మంజు,కిషోర్, రామప్ప,శ్రీ కుమారు, ప్రభు,గిరి తదితరులు పాల్గొన్నారు.

## అమరాపురం వైసిపి నాయకులు టిడిపిలో చేరిక

### అమరాపురంవైసిపి కంచుకోట లో బీటలు...

**మడకశిర పట్టణం:** మడకశిర పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు అమరాపురం గ్రామానికి చెందిన వైసిపి ముస్లిం మైనార్టీ నాయకులు సాదత్తు, సాహిద్, అబ్దుల్, ఖాసిం, సిద్ధిక్ మహమ్మద్ , జిలాన్ ,సుభాని ,దాదు, నూర్ ఇర్ఫాన్ ,వీరితోపాటు 20 కుటుంబాలు వైసిపి పార్టీకి రాజీనామా చేసి లిటిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి గారి ఆధ్వర్యంలోలి పసుపు కండువా కప్పుకోవడం జరిగింది. పార్టీలో చేరిన వారికి గుండుమల తిప్పేస్వామి గారు అమరాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసే విధంగా నాయకులందరూ సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వైసిపి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేశారని ముస్లిం మైనార్టీల కోసం ప్రత్యేకంగా షాది మహల్ ఏర్పాటు హిమామిలు , మౌజులకు, గౌరవ వేతనం వంటి అనేక కార్యక్రమాలు కూటమి ప్రభుత్వంలో ప్రవేశ పెట్టారని మడకశిర నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, తాలూకా బీసీ సెల్ అధ్యక్షు ప్రసాద్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, మైనార్టీ నాయకులు సింగల్ విండర్ డైరెక్టర్ దాదు, మాజీ తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జై కుమార్, నాయకులు పాల్గొన్నారు.

## రెపరెప లాడిన జాతీయ జెండా

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలు యందు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. మండల ప్రజా పరిషత్ కార్యా యంలో ఎంపీపీ రమ ణారెడ్డి, ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డిల జాతీయ జెండాను ఆవిష్కరించి జనగణమన ఆలపించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ రవినాయక్, వ్యవసాయ సహకార పరపతి సంఘంలో సింగల్ విండో ప్రెసిడెంట్ కమ్మల వెంకటరమణ, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై మక్బుల్ బాషా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ తిరుపాల్ నాయక్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలు అలేఖ్య, కేజీబీవీ పాఠశాలయందు ఎస్ ఓ శిరీష, సచివాలయం-1లో సర్పంచ్ పంచరత్నమ్మ, కార్యదర్శి నరేష్, పోస్ట్ ఆఫీస్ యందు తపాలాసిబ్బంది, గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పం చులు, జాతీయజెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవం యొక్క విశిష్టతను నెమరు వేసుకొని జాతీయ గీతాన్ని ఆలపించారు.



# ఉత్తమ సేవలకు గుర్తింపు

### ఉత్తమ వైద్యాధికారిణిగా డాక్టర్ రీనా కుమారి అభినందించిన తోటి వైద్యులు సిబ్బంది



**అనంతపురం, మేజర్ న్యూస్, జనవరి 26:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రీనా కుమారి కి ఉత్తమ వైద్యాధికారిని అవార్డును అందించారు. అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి చేతుల మీదుగా ఆమెకు ప్రశంసాపత్రాన్ని అందించారు. ఆసుపత్రి పరిధిలో అంకితభావంతో పనిచేయడమే కాకుండా అత్యుత్తమ వైద్య సేవలను అందించడంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సాధించుకున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం ఓ కు ప్రత్యేకంగా అవార్డును అందించడం ఆమె చేసిన సేవలను గుర్తింపుకు ఇది గొప్ప సత్కారమని కొనియాడారు. ఈ సందర్భంగా ఆమెను వైద్యులు ఇతర సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. తనకు లభించిన అవార్డు అందరి సహకారం ప్రోత్సాహంతోనే సాధ్యమైందని ఆమె స్పష్టం చేశారు. వైద్య వృత్తిలో ఇతరులకు సేవ చేసే గొప్ప అవకాశాన్ని కల్పించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. సమాజంలో వైద్య వృత్తి ఎంతో ఉన్నతమైనదని ప్రజలకు సేవ చేయడం ద్వారానే వైద్యుల పట్ల ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని ఆమె తెలిపారు.

## చంద్రగిరి వెంకటనారాయణకు రాష్ట్ర స్థాయి ఉత్తమ హెడ్ కానిస్టేబుల్ అవార్డు

### గుత్తి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలో హెడ్ కానిస్టేబుల్ కు అరుదైన అవార్డు

### అవార్డుతో బాధ్యత మరింతగా పెరిగిందని స్పష్టీకరణ



**అనంతపురం, మేజర్ న్యూస్, జనవరి 26:** గుత్తి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న చంద్రగిరి వెంకటనారాయణకు రాష్ట్రస్థాయి ఉత్తమ కానిస్టేబుల్ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడ కేంద్రంగా నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విధులలో అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచిన అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం లోని గుత్తి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ హెడ్ కానిస్టేబుల్ అయినటువంటి చంద్రగిరి వెంకటనారాయణకు రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ శ్రీధర్ చామకూరి, రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ రాష్ట్ర డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ చేతుల మీదుగా ప్రత్యేకంగా అవార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ అవార్డు తనకు తన బాధ్యతను మరింతగా పెంచిందని స్పష్టం చేశారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలో అత్యుత్తమ విధులలో భాగంగా తనను గుర్తించి తన సేవలకు ప్రత్యేక గుర్తింపును అందించిన తన ఉన్నతాధికారులకు జిల్లా అధికారులకు రాష్ట్ర అధికారులకు తన తరుపున ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. ఉత్తమ విధులు నిర్వహించే ఉద్యోగులకు ఇలాంటి అవార్డులు ఎంతో స్ఫూర్తిని అందిస్తాయని ఆయన స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్లుగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలో అంకిత భావంతో విధులు నిర్వహిస్తున్న నేపథ్యంలో తన సేవలను గుర్తింపుగా రాష్ట్రస్థాయిలో అవార్డు దక్కడం ఎంతో ఔన్నత్యాన్ని అందించిందని, తనలాంటి ఉద్యోగులకు ఉద్యోగంలో అంకితభావం సేవా గుణం ద్వారా ఏ స్థాయికి అయినా చేరుకోవచ్చని స్పష్టంగా అర్థమైందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఆయన అభిమానులు తోటి ఉద్యోగులు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.



భాష్యం పాఠశాలలో..



సరస్వతీ విద్యా మందిరంలో...



వేణు విద్యా విహార్ లో చిన్నారుల నృత్యాలు

## హిందూపురం పాఠశాలల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



లోటస్ పబ్లిక్ స్కూల్ లో...



డీ వి డీ బీ ఎస్ చిన్మయ విద్యాలయం లో..

హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్: హిందూపురం పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. డీ వీ డీ బీ ఎస్ చిన్మయ విద్యాలయం, భాష్యం ఇంగ్లీష్ మీడియం స్కూల్, లోటస్ పబ్లిక్ స్కూల్, సరస్వతి విద్యా మందిరం, వేణు విద్యా విహార్ లలో ఉపాధ్యాయులు,విద్యార్థులు జాతీయ జెండాను ఆవిష్కరించి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## ఎల్ ఆర్ జి కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవం

### ముఖ్య అతిథిగా ఏ సి బి - సి ఐ హమీద్ ఖాన్



**అనంతపురం మేజర్ న్యూస్:** ఎల్ ఆర్ జి నాయుడు జూనియర్ కళాశాలలో వైభవంగా జరుపుకొన్నారు. ముఖ్య అతిథిగా ఏసీబీ సి ఐ హమీద్ ఖాన్ హాజరై, గణతంత్ర దినోత్సవం, కరప్షన్ గురించి వివరించారు. పిల్లలు బాధ్యత వహించి కరప్షన్?పై పోరాడాలని, నరకాసురుడిని శ్రీకృష్ణుడు, సత్యభామలు ఎలా సంహరించారో అలా పోరాడాలని ఉపదేశించారు.కళాశాల ప్రధానోపాధ్యాయుడు బ్రహ్మచారి గణతంత్ర దినోత్సవ విశిష్టతలను వివరించారు. చివరిగా ముఖ్య అతిథి, ఎల్ఆర్జి విద్యాసంస్థల సెక్రటరీ బాలసుందరం, ప్రసాద్, పిల్లలకు సర్టిఫికెట్లు, మెడల్స్ ప్రదానం చేశారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం కమలానగర్ ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ విష్ణు ప్రియ పాల్గొని పతాక ఆవిష్కరణ గావించారు. కార్యక్రమానికి ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ వైస్ చైర్మన్ పి దీప్ కిరణ్ రెడ్డి అధ్యక్షత వహించగా.. ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి నాగ శివ సభ్యులు శిరీష చాందిని వాసంతి నవని కురవ దివ్యతేజ మహేంద్ర ధోని మంజుల తదితరులు పాల్గొన్నారు.



### 13వ వార్డ్ లో

# సి సి రోడ్డుకు భూమి పూజ

**హిందూపురం రూరల్ మేజర్ న్యూస్ :** హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 13 వ వార్డు ఎస్ సడ్లపల్లి లో ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు సీసీ రోడ్డుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శిలు డాక్టర్ సురేందర్, శ్రీనివాసులు , వీరయ్య ,బాలాజీ మున్సిపల్ చైర్మన్ డి రమేష్ కుమార్, హాజరై భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ్ కౌన్సిలర్ సునీత వెంకటేశ్వర రెడ్డి. టిడిపి సీనియర్ నాయకులు నాగరాజు మాజీ కౌన్సిలర్ నారాయణప్ప మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వత్ రెడ్డి ,మండల కన్వీనర్ రాము ,బేవనహల్లి ఆనంద కుమార్ ,ఏ ఈ,డి ఇ మరియు టీడీపీ నాయకులు లింగారెడ్డి ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ మణి ప్రియ వెంకటనారాయణప్ప బసప్ప ఉప్పు రామప్ప కిష్టప్ప మారుతి మనోహర్ గుడి కమిటీ పెద్దలు మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





### శింగనమలలో ఘనంగా 77వ

# గణతంత్ర దినోత్సవ వేడుకలు



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ చేసిన డిప్యూటీ తహశీల్దార్ సూర్య ప్రతాప్ యాదవ్ ,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ విజయ్ కుమార్ జాతీయ పతాకావిష్కరణ చేయడం జరిగింది. ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ యోగేశ్వరి, ఎంపీడీఓ భాస్కర్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఎంఆర్సీ కార్యాలయం వద్ద 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఎంఈఓ నరసింహరాజు జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరించారు. రాజ్యాంగం దేశ ప్రజలకు సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం మరియు సౌభ్రాతృత్వాన్ని కల్పించే మహత్తర గ్రంథమని పేర్కొన్నారు. రాజ్యాంగం సూచించిన మార్గంలో నడుచుకుంటూ దేశ అభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శివప్రసాద్ ,డిప్యూటీ ఎంపీడీఓలు విజయ్ కుమార్,అక్బర్, ఏఎస్ఐ చితంబరయ్య,వీఆర్వో నిరంజన్ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ నాగభూషణం,జూనియర్ అసిస్టెంట్ ప్రశాంత్ ,టిడిపి మండల కన్వీనర్ మారుతీ నాయుడు, సర్పంచులు నాగ మునెమ్మ,రాజు, నాయకులు సీ.వెంకటేష్, కాయల సురేష్ యాదవ్,అట్టె రామాంజనేయులు,జూలాకాలువ నాగరాజు,బండి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



